RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి




ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :119 గురువారం , ఆగష్టు 14, 2025, పేజీలు -20 వెల :5/-

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు



మరోమారు పాక్ ప్రధాని ప్రేలాపనలు

-మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతాం

ఇస్లామాబాద్,ఆగస్ట్13:

సింధు జలాల ఒప్పందం నిలిపివేతతో అల్లాడిపోతున్న పాక్ నేతలు ఏం చేయాలో పాలుపోక నోటికి పని చెబుతున్నారు. యుద్ధోన్మాదంతో ఊగిపోతూ పిచ్చి ప్రేలాపనలకు దిగుతున్నారు. తాజాగా పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ భారత్‌పై నోరు పారేసుకున్నారు. భారత్‌కు ఎన్నడూ మర్చిపోలేని

మిగతా2లో...

## మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

-ఏఐ రంగంలో రోల్ మోడల్ గా తెలంగాణ

-సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు

-మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్:

రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం దక్కింది. అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ తాజాగా ప్రకటించిన 'ఇండియాస్ 100 మోస్ట్ ఇన్ఫ్లూయెన్షియల్ పీపుల్ ఇన్ ఏఐ – 2025' జాబితాలో ఆయనకు చోటు లభించింది. తమ సమర్థవంతమైన నాయకత్వం, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహమిస్తూ భారత్‌ను ఏఐ రంగంలో అగ్రగామిగా తీర్చి దిద్దేందుకు కృషి చేస్తున్న వ్యక్తులకు ఇందులో చోటు కల్పించారు. విధాన రూపకర్తల విభాగంలో మంత్రి శ్రీధర్ బాబుతో పాటు కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, పీయూష్ గోయల్, కేంద్ర మాజీ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్, ఇండియా ఏఐ మిషన్ సలహాదారు అకృత్ వైష్, ఇండియా ఏఐ మిషన్ సీఈవో, ఎన్ఐసీ డైరెక్టర్ జనరల్ అభిషేక్ సింగ్, ఎన్ పీసీఐ సీఈవో దిలీప్ అస్బే, నీతి ఆయోగ్ మాజీ సీఈవో అమితాబ్ కాంత్, నాస్కామ్ మాజీ అధ్యక్షులు దేబజాని ఘోష్ తదితర ప్రముఖులను ఎంపిక చేసినట్లు నిర్వాహకులు ప్రకటించారు.

**ఏఐ రంగంలో రోల్ మోడల్ గా తెలంగాణ**

మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంలో ఏఐ రంగంలో తెలంగాణ ఇతర రాష్ట్రాలకు రోల్ మోడల్ మారిందని, అందుకే ఆయనను ఈ జాబితాలో చేర్చినట్లు అనలిటిక్స్ ఇండియా మ్యాగజైన్ నిర్వాహకులు ప్రకటించారు. 'బాధ్యతాయుతమైన ఏఐ అమలు కోసం సమగ్ర ఏఐ ఆధారిత తెలంగాణ స్ట్రాటజీ అండ్ రోడ్ మ్యాప్ ను రూపొందించడంలో కీలకంగా వ్యవహరించారు. గుడ్ గవర్నెన్స్, నూతన ఆవిష్కరణలు, సురక్షితమైన డేటా షేరింగ్‌ను ప్రోత్సహించేలా దేశంలోనే తొలిసారిగా ఏఐ ఆధారిత తెలంగాణ డేటా ఎక్స్ఛేంజ్ ను ప్రారంభించేందుకు చొరవ చూపారు' అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబును కొనియాడారు. 'గ్లోబల్ ఏఐ సమ్మిట్ నిర్వహణలోనూ మంత్రి శ్రీధర్ బాబు కీలకంగా వ్యవహరించారు. తెలంగాణలో ఏఐ ఎకో సిస్టమ్ ను మరింత బలోపేతం చేసేలా 2025- 26లో 100 గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లను ప్రారంభించాలనే లక్ష్యంతో ముందుకెళ్తున్నారు. ఆర్ అండ్ డీ, నూతన ఆవిష్కరణలు,

మిగతా2లో...



## తెలంగాణ పట్ల కేంద్రం వివక్ష

-అధునాతన ప్యాకేజీ కంపెనీకి దక్కని అనుమతి-

-కేంద్రం తీరుపై మంత్రి శ్రీధర్ బాబు అసహనం-

హైదరాబాద్,ఆగస్ట్13: తెలంగాణకు వచ్చే కంపెనీలకు అనుమతి ఇచ్చే విషయంలో కేంద్రం వివక్ష చూపుతోందని మంత్రి శ్రీధర్ బాబు విమర్శించారు. బుధవారం మంత్రి మాట్లాడుతూ.. ఏపీకి కొత్త ప్రాజెక్టులు కేటాయించి, తెలంగాణను మాత్రం పక్కన పెడుతోందన్నారు. ప్రపంచస్థాయి అధునాతన ప్యాకేజింగ్ కంపెనీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని, ఇందుకోసం మహేశ్వరంలో 10 ఎకరాల విలువైన భూమిని కేటాయించడంతో పాటు–, రాయితీలు ఇచ్చేందుకు ఆమోదిస్తూ అన్ని అనుమతులను రికార్డు స్థాయిలో పూర్తి చేశామన్నారు. అయినా కానీ, కేంద్ర క్యాబినెట్ పరిశ్రమ ఏర్పాటుకు అనుమతి ఇవ్వడం లేదన్నారు. ఏపీలో మాత్రం ఇలాంటి ప్రాజెక్టుకే కేంద్రం ఆమోదం తెలిపిందన్నారు. అయితే అక్కడ ఇప్పటివరకు ఎలాంటి భూకేటాయింపులు జరగలేదని, ప్రతిపాదనలు కాగితాలకే పరిమితమైనా వారికి అనుమతులు ఎలా ఇచ్చారంటూ ప్రశ్నించారు. కేంద్రం ఇలాంటి చర్యల వల్ల అంతర్జాతీయ పెట్టు–బడిదారులకు ఏం సందేశం ఇవ్వాలనుకుంటుందని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇలాంటి రాజకీయ నిర్ణయాలు తెలంగాణ అభివృద్ధికి తీవ్ర ఆటంకం కలిగిస్తున్నాయని, కేంద్ర వ్యవహారశైలిని రాష్ట్ర ప్రభుత్వం తూర్పారబడుతుందన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన

కంచగచ్చిబౌలి భూముల్లో పర్యావరణం పునరుద్ధరణ

న్యూఢిల్లీ,ఆగస్ట్13:



కంచ గచ్చిబౌలి భూముల వ్యవహారంపై బుధవారం సుప్రీంకోర్టులో మరోమారు విచారణ జరిగింది. కంచ గచ్చిబౌలి భూముల్లో పర్యావరణ పునరుద్ధరణ చర్యలు చేపడుతున్నామని కోర్టుకు తెలంగాణ ప్రభుత్వం తెలిపింది. సమగ్ర ప్రణాళికను సమర్పించేందుకు ఆరు వారాలు గడువు కోరింది ప్రభుత్వం. తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది సీజేఐ జస్టిస్ బీ.ఆర్ గవాయి ధర్మాసనం. అభివృద్ధికి తాము అడ్డుకాదని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. సుస్థిర అభివృద్ధి ముఖ్యమని సీజేఐ ధర్మాసనం పేర్కొంది. అభివృద్ధి చేసేటప్పుడు పర్యావరణ పరిరక్షణను కూడా మిగతా2లో...




## సుప్రీంకోర్టు సంచలన తీర్పు

-గవర్నర్ కోటా ఎమ్మెల్సీల నియామకం రద్దు

-కోదండరాం, అలీఖాన్ నియామకం చెల్లదు

-గవర్నర్ నియామకంపై దాసోజ్ శ్రవణ్ పిటిషన్

-తదుపరి విచారణ సెప్టెంబర్ 17కు వాయిదా

-గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు.

న్యూఢిల్లీ,ఆగస్ట్13:

సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. తెలంగాణలో గవర్నర్ కోటా ఎమ్మెల్సీ నియామకాలపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. గవర్నర్ కోటాలో నియమితులైన ఎమ్మెల్సీ కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ.. సుప్రీం ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. బీఆర్ఎస్ నేతలు దాసోజు శ్రవణ్, సత్యనారాయణ పిటిషన్‌లపై విచారణ చేపట్టిన న్యాయస్థానం కోదండరాం, అలీఖాన్ నియామకం రద్దు చేస్తూ ఆదేశాలు జారీ చేసింది. రెండు ఎమ్మెల్సీ స్థానాలలో తాజా నామినేషను తమ తుది తీర్పుకి లోబడే ఉంటాయని సుప్రీంకోర్టు చెప్పుకొచ్చింది.

మిగతా2లో...

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ




ఎక్కడికైనా వెళ్లి ప్రజలను అడుగుదామా

డిప్యూటీ సిఎం భట్టికి కెటిఆర్ సవాల్

మిగతా2లో...

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

-మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు

-అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు

-సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ వెల్లడి



హైదరాబాద్,ఆగస్ట్13:

రాఖీ పౌర్ణమి సందర్భంగా తెలంగాణ ఆర్టీసీ బస్సులను మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకున్నారని.. ఆరు రోజుల్లో మొత్తం 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించగా.. అందులో 2.51 కోట్ల ఉచిత ప్రయాణాలు ఉన్నాయని సంస్థ ఎండీ వీసీ సజ్జనార్ తెలిపారు. ఈ నెల 9న రాఖీ పండుగ రోజున 45.62 లక్షల మంది మహిళలు ప్రయాణించగా.. ఈ నెల 11న అత్యధికంగా 45.94 లక్షల మంది రాకపోకలు సాగించారని పేర్కొన్నారు. ఒక్కరోజులో ఇంతమంది మహిళలు ప్రయాణించడం ఇదే తొలిసారి అని పేర్కొన్నారు. గత ఏడాది రాఖీకి 2.75 కోట్ల ప్రయాణికులను గమ్యస్థానాలకు చేసిందని, ఈ ఏడాది 3.68 కోట్ల మంది రాకపోకలు సాగించారన్నారు. గతేడాదితో పోలిస్తే 92.95 లక్షల మంది ఎక్కువగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని..ఈ ఏడాది 2.28 కోట్ల కిలోమీటర్లు ఆర్టీసీ బస్సులు తిరిగాయన్నారు. గత ఏడాదితో పోల్చితే 53 లక్షల కిలో మీటర్లను అదనంగా సంస్థ బస్సులను తిపిందని చెప్పుకొచ్చారు. రాఖీ పౌర్ణమికి మహాలక్ష్మి పథకాన్ని మహిళలు పెద్ద ఎత్తున వినియోగించుకుని ఉచితంగా రాకపోకలు సాగించడంపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సైతం హర్షం వ్యక్తం చేశారు. 2లో...

## కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు



-యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాతలు

-యూరియాను బీహార్‌కు తరలిస్తున్నారు

-ఇద్దరు కేంద్రమంత్రులు ఉన్నా యూరియా రాదు

-యూరియా కోసం క్యూలో ఉన్న రైతులతో హరీష్ రావు .2లో

## కాళేశ్వరం జలాశయాలు నింపండి

-వెంటనే మోటర్లు ఆన్ చేసి పంపింగ్ చేయాలి

-మంత్రి ఉత్తమ్‌కు హరీష్ రావు లేఖ

సిద్దిపేట,ఆగస్ట్13:



నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డికి హరీశ్‌రావు లేఖ రాశారు. కాళేశ్వరం ప్రాజెక్టు కింద ఉన్న జలాశయాలు నింపాలని అందులో విజ్ఞప్తి చేశారు. మధ్య మానేరు, అన్నపూర్ణ, రంగనాయక్‌సాగర్, మల్లన్నసాగర్, కొండపోచమ్మ, బస్వాపూర్ జలాశయాలను నింపాలని కోరారు. రైతుల కోసం ఆరో ప్యాకేజీ వద్ద ఉన్న మోటార్లు ఆన్ చేయాలన్నారు. జలాశయాల్లో నీరు నింపకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారని పేర్కొన్నారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. వెంటనే కాళేశ్వరం మోటార్లు ఆన్ చేసి రిజర్వాయర్లు నింపాలని లేఖలో పేర్కొన్నారు. రిజర్వాయర్‌లలో నీటిని సకాలంలో నింపకపోవడం వల్ల రైతులు ఆందోళనలో ఉన్నారని చెప్పుకొచ్చారు. ప్రాజెక్టు పరిధిలోని రిజర్వాయర్లను వెంటనే నింపాలని సూచించారు. .2లో

## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్

-26గేట్లు ఎత్తి నీటిని విడుదల చేసిన అధికారులు

-పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు..

-కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది

-వివరాలు2లో




## తెలంగాణ అభివృద్ధి సింహస్వప్నం ఐటీ సారథి శ్రీధర్ బాబు



మంత్రి శ్రీధర్ బాబుతో సంగీతం శ్రీనివాస్

తెలంగాణ పత్రిక ప్రతినిధి

తెలంగాణ రాష్ట్రంలో ఐటీ రంగాన్ని కొత్త ఎత్తులకు తీసుకెళ్తూ, ప్రతి యువకుడి కలలను నిజం చేస్తోన్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబుపై తెలంగాణ ప్రజలు ప్రశంసల జల్లు కురిపిస్తున్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఐటీ పరిశ్రమలో పెట్టుబడులు పరుగులు పెడుతున్నాయి ఉద్యోగావకాశాలు గణనీయంగా పెరిగాయి. గ్రామీణ యువతకు కూడా ఐటీ శిక్షణ ఉపాధి కల్పించడంలో ప్రత్యేక దృష్టి పెట్టిన మంత్రి ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీలన్నీ నెరవేరుస్తున్నారు.ఐటీ అంటే కేవలం నగరాలకే కాదు ప్రతి గ్రామానికీ చేరేలా చేస్తాం అని హామీ ఇచ్చి, ఆ దిశగా అడుగులు వేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు నాయకత్వంపై ప్రజలు గర్వంగా అభినందనలు తెలుపుతున్నారు.

## సింధు జలాల ఒప్పందం ఆపితే తీవ్రచర్యలు

-మొదటిపేజీ తరువాయి

గుణపాఠం చెబుతామంటూ హెచ్చరించారు. నీటిని అడ్డుకుంటామంటూ బెదిరింపులకు దిగుతున్న ఈ శత్రువుకు నేను ఒకటే చెబుతున్నా.. మా నీటిలో మీరు ఒక్క చుక్కను కూడా తీసుకోలేరు. నీటిని అడ్డుకుంటున్నామంటూ మీరు బెదిరింపులకు దిగుతున్నారు. కానీ ఇలాంటి పని చేస్తే పాక్ మీకు ఎన్నటికీ మర్చిపోలేని విధంగా గుణపాఠం చెబుతుందని వార్నింగ్ ఇచ్చారు. అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని ఇస్లామాబాద్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న ప్రధాని ఈ కామెంట్స్ చేశారు. సింధు నదీ జలాల పంపిణీ ఒప్పందం పాక్‌కు జీవనాడి అని పాక్ ప్రధాని అన్నారు. ఈ విషయంలో రాజీ పడే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఇటీవల పాక్ విదేశాంగ శాఖ.. ఒప్పందం అమలును కోరుతూ భారత్‌కు లేఖ రాసింది. 'సింధు నదీ జలాల ఒప్పందాన్ని ఎప్పటిలాగే అమలు చేయాలని భారత్‌ను కోరుతున్నాము. ఒప్పందానికి కట్టు-బడి బాధ్యతలు నిర్వర్తించాలని కోరుతున్నామని పాక్ విదేశాంగ శాఖ ఎక్స్ వేదికగా కూడా పోస్టు పెట్టింది. ఈ నేపథ్యంలో పాక్ ప్రధాని మళ్లీ రెచ్చిపోయారు. ఇటీవల పాక్ ఆర్మీ చీఫ్ మునీర్, మరో నేత బిలావల్ భుట్టో కూడా భారత్‌పై యుద్ధోన్మాదంతో రెచ్చిపోతూ నోటికొచ్చినట్టు- మాట్లాడారు. భారత్‌ను ఉద్దేశిస్తూ మునీర్ అణుయుద్ధ హెచ్చరికలు చేశారు. పాక్ ఉనికికి ముప్పు వస్తే తమతో పాటు- సగం ప్రపంచం అంతమవు తుందని వార్నింగ్ ఇచ్చారు. ఇక భారత్‌కు వ్యతిరేకంగా పాక్ ప్రజలు ఏకం కావాలని బిలావల్ భుట్టో పిలుపు నిచ్చారు.

## తెలంగాణ ప్రభుత్వం చర్యలకు సుప్రీం అభినందన

-మొదటిపేజీ తరువాయి

పరిగణనలోకి తీసుకోవాలని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ సూచించారు. కంచ గచ్చిబౌలి భూముల్లో ప్రభుత్వ పర్యావరణ పరిరక్షణ చర్యలు మంచి ఫలితాలు ఇస్తే తప్పకుండా మెచ్చుకుంటామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అభిప్రాయం వ్యక్తం చేశారు. గతంలో చేసిన వ్యాఖ్యలను కూడా ఉపసంహరించుకొని మరింతగా ప్రశంసిస్తామని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ పేర్కొన్నారు.

## రెండేళ్లయినా ఆరు గ్యారెంటీలేవీ

హైదరాబాద్,ఆగస్ట్13:

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బుధవారం తన ఎక్స్ ఖాతా వేదికగా విమర్శలు గుప్పించారు. అందులోభాగంగా డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కకు ఆరుగ గ్యారెంటీల వాగ్దానం గుర్తుందా ? అని ప్రశ్నించారు. 100 రోజులు కాదు.. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి దాదాపు 2 సంవత్సరాలు అయినా ఎన్నికల వేళ ఇచ్చిన హామీలను ఇంకా నెరవేర్చలేదంటూ మండిపడ్డారు. ఇచ్చిన హామీలు అమలు చేశామని తెలంగాణలోని ఏ గ్రామానికైనా వెళ్లి చెప్పగలరా? అంటూ డిప్యూటీ- సీఎం భట్టి విక్రమార్కను కేటీఆర్ తన ఎక్స్ ఖాతా వేదికగా సూటిగా ప్రశ్నించారు. ఇప్పటికే అబద్దాలు చెప్పిన మీ నాయకులను ప్రజలు వెంబడిస్తున్నరని ఆగ్రహం వ్యక్తం చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో పాటు- క్యాబినెట్ మంత్రులంతా తెలంగాణలో ఎక్కడికైనా వెళ్లి.. తమ ప్రభుత్వం ఆరు హామీలు నెరవేర్చామని చెప్పాలని ఆయన సూచించారు. మీ అబద్ధాలు, తప్పుడు ప్రచారాలపై ప్రజలు మిమ్మల్ని తరిమికొట్టక పోతే.. నేను రాజకీయాలను విడిచి పెడతానంటూ డిప్యూటీ- సీఎం మల్లు భట్టి విక్రమార్కకు బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీ-ఆర్ సవాల్ విసిరారు.

## రాఖీ పౌర్ణమి సందర్భంగా ఆర్టీసీలో రద్దీ

-మొదటిపేజీ తరువాయి

అన్నాచెల్లెల్ల బంధం ఎంత గొప్పదో ఈ రాఖీ గణాంకాలు తెలియజేస్తున్నాయన్నారు. సంస్థ సామర్థ్యాన్ని అంతా ఉపయోగిం చుకుని రాఖీ పండుగకు రికార్డుస్థాయిలో ప్రయాణికులను గమ్యస్థానాలకు చేరవేసిన ఆర్టీసీ అధికారులు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. రాఖీ పండుగను త్యాగం చేసి, భారీ వర్షాల్లోనూ నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణతో పనిచేశారంటూ ప్రశంసించారు. రద్దీలోనూ మహాలక్ష్మి-మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్య పథకాన్ని విజయవంతంగా అమలు చేశారన్నారు. ముందస్తు ప్రణాళికతో పాటు- సిబ్బంది నిబద్ధతతో పనిచేయడం వల్లే రాఖీ పండుగకు లక్షలాది మంది ప్రయాణికులను క్షేమంగా సిబ్బంది గమ్యస్థానాలకు చేర్చారని టీ-జీఎస్ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఈ రాఖీ పండుగ ఆపరేషన్స్ సంస్థలో సరికొత్త రికార్డులను నమోదు చేసిందని, ఈ నెల 11న ఒక్క రోజులో అత్యధికంగా 68.45 లక్షల మంది ప్రయాణించారని చెప్పారు. ప్రజారవాణా వ్యవస్థపై ప్రజల ఆదరాభిమానాలు ఎంతలా ఉన్నాయో చెప్పేందుకు ఈ రికార్డులే నిదర్శనమని చెప్పారు. ఆర్టీసీకి సహకరిస్తూ.. ప్రజా రవాణా వ్యవస్తను ఆదరిస్తోన్న, ప్రోత్సహిస్తోన్న ప్రయాణికులందరికీ సజ్జనార్ కృతజ్ఞతలు తెలిపారు.

## కాళేశ్వరం జలాశయాలు నింపండి



-మొదటిపేజీ తరువాయి

కాళేశ్వరం ప్రాజెక్ట్ ప్యాకేజ్-6 వద్ద మోటార్లను ఆన్ చేసి నీటి పంపింగ్ చేయాలని కోరారు. కేసీఆర్ హయాంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని గుర్తు చేశారు. ఉదయం నుంచి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేరని అగ్రికల్చర్ అధికారులపై సీరియస్ అయ్యారు. పదేళ్లలో లేని కొరత.. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించారు. ఎరువుల కొరత మూమ్మాటికీ ఈ బీజేపీ , కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యమేనని విమర్శించారు. పదేళ్లలో కేసీఆర్ హయాంలో ఎరువుల ఇబ్బంది లేదని చెప్పుకొచ్చారు. ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనమని ఆక్షేపించారు హరీష్‌రావు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీజేపీలకు తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

# మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

-మొదటిపేజీ తరువాయి

అత్యంత నైపుణ్యమున్న మానవ వనరులను తయారు చేయాలనే సంకల్పంతో ఏర్పాటు కానున్న ఏఐ యూనివర్సిటీ విషయంలోనూ కీలకంగా వ్యవహరిస్తున్నారు' అని ప్రశంసించారు. ఏఐ రంగంలో తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా మంత్రి శ్రీధర్ బాబుకు దక్కిన ఈ గుర్తింపు దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

**సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సహంతోనే ఈ గుర్తింపు: మంత్రి శ్రీధర్ బాబు**

ఇది నా ఒక్కడికి లభించిన గుర్తింపు కాదు. యావత్తు తెలంగాణ ప్రజలకు దక్కిన గౌరవం. సమ్మిళిత వృద్ధి, మెరుగైన జీవితాలను అందించేందుకు ఏఐని వినియోగించాలన్న మా ప్రభుత్వ సుదూర దృష్టికి ఈ గుర్తింపు నిదర్శనం. సీఎం రేవంత్ రెడ్డి ప్రోత్సాహంతోనే నాకు ఈ జాబితాలో చోటు దక్కింది. ఆయన నాయకత్వంలో తెలంగాణను ఏఐ కేపిటల్ ఆఫ్ ది గ్లోబ్ గా తీర్చిదిద్దేలా పకడ్బందీ కార్యాచరణతో ముందుకెళ్తున్నాం. నూతన ఆవిష్కరణలకు సమానత్వాన్ని జోడించి, సాంకేతిక పురోగతి ఫలితాలు రాష్ట్రంలోని ప్రతి పౌరుడికి అందేలా కృషి చేస్తున్నాం.

# సుప్రీంకోర్టు సంచలన తీర్పు

కోదండరాం, అలీఖాన్‌లు తెలంగాణ గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా నియామకం అయిన విషయం తెలిసిందే. అయితే వీరి నియామకం అక్రమంగా జరిగిందని.. దాసోజు శ్రవణ్, సత్యనారాయణలు గవర్నర్‌కు తెలిపారు. గవర్నర్ వీరి వాదనను తిరస్కరించడంతో.. సుప్రీంకోర్టును ఆశ్రయించారు. వారి నియామకాలపై విచారణ జరిపి నియామకాన్ని రద్దు చేయాలని బీఆర్ఎస్ నేతలు సుప్రీంను కోరారు. ఈ మేరకు బుధవారం విచారణ జరిపిన అత్యున్నత న్యాయస్థానం.. ఆగస్టు 14, 2024 తీర్పులో మార్పులు చేస్తూ.. వారి నియామకం చెల్లదని తీర్పును వెలువరించింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 17వ తేదీకి వాయిదా వేసింది.

తెలంగాణ జనసమితి అధ్యక్షుడు కోదండరామ్, అమీర్ అలీఖాన్ నియామకాలపై సర్వోన్నత న్యాయస్థానం స్టే విధించింది. వారి నియామకాలను నిలిపివేస్తూ తీర్పు ఇచ్చింది. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని పేర్కొంటూ గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పు అని సుప్రీంకోర్టు పేర్కొంది. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చాక గవర్నర్ కోటాలో కోదండరామ్, ఆమీర్ అలీఖాన్ నియామకమైన విషయం తెలిసిందే. ఇద్దరిని రేవంత్‌రెడ్డి ప్రభుత్వం గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. అయితే, దీన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ అప్పటి ఎమ్మెల్సీ అభ్యర్థులు దాసోజు శ్రావణ్, సత్యనారాయణ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు ఆయా పిటిషన్లపై విచారించిన సుప్రీంకోర్టు.. ఎమ్మెల్సీలుగా కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణ స్వీకారాన్ని తప్పుపట్టింది. గతంలో ఇద్దరు ఎమ్మెల్సీల ఎన్నికపై సుప్రీంకోర్టు స్టే విధించిన విషయం తెలిసిందే. తదుపరి ఉత్తర్వులకు అనుగుణంగా ఎంపిక ఉండాలని మధ్యంతర ఉత్తర్వులు వెలువరించింది. గతంలో ఇచ్చిన మధ్యంతర ఉత్తర్వులను ధర్మాసనం సవరించింది. మధ్యంతర ఉత్తర్వుల తర్వాత ప్రమాణస్వీకారం చేయడం తప్పని సుప్రీంకోర్టు పేర్కొంది. ఉత్తర్వులు జారీ చేస్తామని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహత ధర్మాసనం స్పష్టం చేసింది. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికలకు ముందు కేసీఆర్ ప్రభుత్వం ఎమ్మెల్సీలుగా దాసోజు శ్రావణ్, సత్యనారాయణను ఎమ్మెల్సీలుగా నామినేట్ చేసింది. వీరిద్దరిని అభ్యర్థిత్వాలను అప్పటి గవర్నర్ తమిళసై తిరస్కరించారు. గవర్నర్ అభ్యర్థిత్వాలను తిరస్కరించడంతో శ్రావణ్, సత్యనారాయణ ఇద్దరూ సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఎన్నికల అనంతరం 2024 జనవరి 13న ప్రొఫెసర్ కోదండ రామ్, అలీఖాన్ పేర్లను రేవంత్‌రెడ్డి సర్కారు ప్రతిపాదించింది. గవర్నర్ వీరిద్దరి అభ్యర్థిత్వాలను ఆమోదించారు. గవర్నర్ నిర్ణయంపై హైకోర్టును ఆశ్రయించారు. కోదండ రామ్, అలీఖాన్ నియామకాలను హైకోర్టు రద్దు చేసింది. ఆ తర్వాత మరోసారి రేవంత్ సర్కారు మళ్లీ అవే పేర్లను గవర్నర్‌కు సిఫారసు చేసింది. గవర్నర్ ఆమోదంతో ఇద్దరు ఎమ్మెల్సీలుగా నియామకమయ్యారు. గవర్నర్ నిర్ణయంపై ఆగస్టు 4న దాసోజు శ్రవణ్, సత్యనారాయణ ఇద్దరు సుప్రీంకోర్టును ఆశ్రయించారు. గవర్నర్ కార్యాలయం సైతం సుప్రీంకోర్టులో పిటిషన్ వేసింది. విచారణ జరిపిన సర్వోన్నత న్యాయస్థానం కోదండ రామ్, ఆలీఖాన్ ప్రమాణస్వీకారాన్ని తప్పుపట్టింది. అయితే ఈ విషయంపై తాజాగా ఎమ్మెల్సీ ఆమీర్ అలీఖాన్ స్పందించారు. సుప్రీం కోర్టు ఈ విధమైన తీర్పు ఇస్తుందని అనుకోలేదని అసహనం వ్యక్తం చేశారు. కోర్టు ఆర్డర్ చదివిన తర్వాత అన్ని మాట్లాడుతానని పేర్కొన్నారు. లాయర్ కాల్ చేసి సుప్రీం కోర్టులో జరిగిన విషయాలు చెప్పారని వివరించారు. తాను మొన్నటి వరకు జర్నలిస్టును అని ఎలాంటి రాజకీయం బ్యాక్ గ్రౌండ్ లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తనతో ఇంకా ప్రభుత్వ పెద్దలు మాట్లాడలేదని అలీఖాన్ స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలో మళ్లీ పాత పద్ధతి అమలు

సిద్దిపేట,ఆగస్ట్13:

యూరియా కోసం అన్నదాతలు నడిరోడ్డెక్కి ధర్నాలు చేసే దుస్థితిని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కల్పించాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు తీవ్రస్థాయిలో మండిపడ్డారు. రైతులకు యూరియా ఇవ్వలేని చేతగాని, దద్దమ్మ ప్రభుత్వాలు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అన్నదాతలను అరిగోస పెడుతున్న కాంగ్రెస్, బీజేపీలకు రైతుల ఉసురు తగులుతుందని హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. సిద్దిపేట రూరల్ మండలం రాఘవాపూర్ గ్రామం వద్ద ఎరువుల కోసం క్యూలో బారులు తిరిన రైతులను చూసి మాజీ మంత్రి హరీష్ రావు ఆగారు. ఈ సందర్భంగా వారిని పలుకరించగా.. ఉదయం 5 గంటల నుండి ఇక్కడే ఉంటున్నాం.. ఒక ఆధార్ కార్డుకి ఒకటే బస్తా ఇస్తామంటున్నారు. ఆధార్ కార్డు, ఓటీపీ అంటూ కాలయాపన చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని హరీశ్‌రావుతో రైతులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. కేసీఆర్ ఉన్నప్పుడు ఈ గోస లేదని.. కాంగ్రెస్ వచ్చాక నీళ్ళు లేవు, యూరియా లేదు అంటూ రైతులు ఆవేదన వెలిబుచ్చారు. యూరియా ఎప్పుడు వేసుకోవాలి.. ఎప్పుడు పంట పండాలి అంటూ ఆందోళన వ్యక్తం చేశారు.కేసీఆర్ హయంలో హమాలీ ఖర్చులు ఇచ్చి ఇంటికి యూరియా పంపించామని హరీశ్‌రావు గుర్తు చేశారు. ఉదయం నుండి రైతులు వచ్చి ఇబ్బందులు పడుతుంటే పట్టించుకొనే అధికారి లేడు అని అగ్రికల్చర్ అధికారులపై హరీశ్‌రావు సీరియస్ అయ్యారు. 8 మంది బీజేపీ ఎంపీలు గెలిచి రాష్ట్రానికి ఎరువుల కొరత తీర్చడంలో విఫలం అయ్యారని హరీశ్‌రావు మండిపడ్డారు. ఇద్దరు కేంద్ర మంత్రులు ఉండి ఎరువుల కొరతపై నోరు మెదపడం లేదు.. రైతుల ఉసరు ఉట్టిగా పోదు.. 4 రోజుల నుండి వ్యసాయ పనులు వృధా చేసుకొని యూరియా కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బిజేపీలకు తగిన గుణపాఠం చెపుతారని హరీశ్‌రావు పేర్కొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి 51 సార్లు ఢిల్లీకి పోయాడు.. కానీ ఎరువుల కొరత తీర్చలేదు. మీ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి అన్నాడు. రేవంత్ రెడ్డి తిట్లు- ఎక్కువ పని తక్కువ అని. ప్రజలకు కావాల్సింది తిట్లు కాదు, పని కావాలి. రేవంత్ రెడ్డికి తిట్ల మీద ఉన్న ధ్యాస.. పని మీద లేదు. రైతులు సూటిగా అడుగుతున్నారు కేసీఆర్ ఉన్నపుడు ఎరువులు ఎట్లా వచ్చాయి.. ఇప్పుడు ఎట్లా రావు అని. వెంటనే ఓటీ-పీ, ఒక్క బస్తా విధానాన్ని తొలగించాలని డిమాండ్ చేస్తున్నట్లు- హరీశ్‌రావు పేర్కొన్నారు. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎరువుల ఇబ్బంది లేదు. ప్రతి మండలానికి గోదాంలు ఏర్పాటు- చేసుకొని, వేసవి కాలంలోనే ఎరువులు స్టాక్ పెట్టినం. గ్రామం నుండి రైతు కాలు బయట పెట్టకుండా.. హమాలీ, ట్రాన్స్‌పోర్ట్ ఖర్చు లేకుండా రైతు సమయం వృధా కాకుండ గ్రామంలోనే ఎరువులు అందిచాం. నాలుగు రోజుల నుండి ఇక్కడికి వచ్చి ఉంటే ఒక్క బస్తా ఇస్తామని చెప్పడం బాధాకరం. దేవుడు దర్శనం దొరుకుతుంది కానీ ఎరువుల బస్తా దొరకడం లేదని మహిళా రైతు భాగ్యమ్మ చెప్పడం ఈ ప్రభుత్వం రైతుల పట్ల చిన్న చూపునకు నిదర్శనం. వెంటనే ఓటీ-పీ విధానం, ఒక బస్తా విధానంను తీసేయాలని డిమాండ్ చేశారు. రైతుల అవసరాలకు అనుగుణంగా ఎరువుల బస్తాలు ఇవ్వాలని డిమాండ్ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. మళ్ళీ పాత రోజులు వచ్చాయి.. ఇదేనా కాంగ్రెస్ మార్పు అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. బీజేపీ రైతు వ్యతిరేక ప్రభుత్వం, నానో యూరియా వాడాలని చెప్పడం రైతులపై 500 రూ. అదనపు భారం వేయడమే. నానో యూరియ తో రైతులకు ఎకరానికి రూ. 500లు భారం పడుతుంది. ప్రభుత్వం సబ్సిడీ నుండి తప్పించుకోడానికి కృత్రిమ ఎరువులను సృష్టిస్తుంది. ఎన్నికలు ఉన్నాయని బీహార్‌కు ఎరువులను తరలిస్తున్నారని హరీశ్‌రావు పేర్కొన్నారు. ప్రభుత్వం సబ్సిడీ నుంచి తప్పించుకునేందుకు కృత్రిమ కొరతను సృష్టిస్తోందని విమర్శించారు. ఎన్నికలు ఉన్నాయని బిహార్‌కు ఎరువులు తరలిస్తున్నారని ఆరోపించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, భాజపాకు గుణపాఠం చెప్పాలన్నారు.

## భారీ వర్షాలతో నిండుకుండలా సాగర్



నాగార్జునసాగర్,ఆగస్ట్13:

నాగార్జునసాగర్ జలాశయం నిండుకుండలా మారింది. దీంతో ప్రాజెక్టులో 26 గేట్లు- ఎత్తి నీరు విడుదల చేస్తున్నారు. జలాశయం వద్ద ఇన్‌ఫ్లో 2,28,601 క్యూసెక్కులు, ఔట్‌ఎ÷-లో 2,47,986 క్యూసెక్కులుగా ఉంది. నాగార్జునసాగర్ పూర్తిస్థాయి నీటిమట్టం 590 అడుగులు.. కాగా ప్రస్తుత నీటిమట్టం 589.20 అడుగులుగా నమోదైంది. పూర్తి నీటినిల్వ సామర్థం 312.04 టీ-ఎంసీలు.. కాగా ప్రస్తుతం 309.65 టీఎంసీలకు చేరింది. తెలంగాణ వ్యాప్తంగా గత వారం రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. దీంతో పలు జిల్లాల్లో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. పలు చెరువులు, కుంటలు వరదలతో నిండిపోయాయి. దీంతో దుగువ ప్రాంతాలకు వరద ప్రవాహం ఉధృతంగా కొనసాగుతోంది. ఇక, భారీ వర్షాలతో నాగార్జునసాగర్ జలాశయంలోకి పెద్ద ఎత్తు వరద నీరు వచ్చే చేరుతుంది. దీంతో సాగార్ డ్యామ్ నిండుకుండలా మారింది. ఈక్రమంలో అధికారులు జలాశయం 26 గేట్లను ఎత్తి నీటిని కిందకు విడుదల చేస్తున్నారు. సాగర్ జలాశయం వద్ద జలకళ సంతరించుకోవడంతో అధిక సంఖ్యలో జనాలు వస్తున్నారు. సాగర్ అందాలను చూసేందుకు వచ్చే సందర్శకులతో డ్యామ్ వద్ద సందడి వాతావరణం నెలకొంది.

## తెలంగాణ అంతటా రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్

**-రాష్ట్రంలో ఐదు రోజుల పాటు ఈదురు గాలులు**

**-వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న**

హైదరాబాద్,ఆగస్ట్13:




తెలంగాణ అంతటికీ రెండ్రోజుల పాటు రెడ్ అలర్ట్ జారీ చేసినట్లు- వాతావరణ కేంద్రం డైరెక్టర్ నాగరత్న తెలిపారు. రాష్ట్రంలో ఐదు రోజుల పాటు- గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీస్తాయి. ఉత్తర తెలంగాణలో 17న వర్ష తీవ్రత అధికంగా ఉండే అవకాశం ఉంది. పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. దీని ప్రభావంతో రాష్ట్రంలో నాలుగు రోజుల పాటు- భారీ వర్షాలు కురుస్తాయని నాగరత్న తెలిపారు. సంగారెడ్డి, వికారాబాద్, మెదక్, మేడ్చల్-మల్కాజ్‌గిరి, యాదాద్రి భువనగిరి, ఖమ్మం, భద్రాద్రి, భూపాలపల్లి, ములుగు జిల్లాలకు రెడ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- తెలిపారు. హైదరాబాద్, హనుమకొండ, ఆదిలాబాద్, జనగామ, కామారెడ్డి, కుమురం భీం, ఆసిఫాబాద్, మహబూబాబాద్, మంచిర్యాల, నల్గొండ, రంగారెడ్డి, సిద్దిపేట, వరంగల్ జిల్లాలకు ఆరెంజ్ కలర్ వార్నింగ్ జారీ చేసినట్లు- చెప్పారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాష్ట్రమంతటా రేపు కూడా వర్షాలు కొనసాగే అవకాశం ఉందని నాగరత్న వివరించారు. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, పెద్దపల్లి, కరీంనగర్ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశాం. రేపు మెదక్, సంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉంది. ఉత్తర తెలంగాణ జిల్లాల్లో వర్ష తీవ్రత ఎక్కువగా ఉంటుంది. ఇవాళ జీహెచ్ఎంసీ పరిధిలో రెడ్ అలర్ట్.. రేపు ఆరెంజ్ అలర్ట్ జారీ చేశామని అన్నారు.

# రోడ్ల పై విచ్చల విడిగా పశువుల సంచారం

-యజమానుల పై చర్యలు తీసుకోకుండా చోద్యం చూస్తున్న పంచాయతీ అధికారులు

వాంకిడి, ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):-

మండల కేంద్రమైన వాంకిడి లోని సంఖ్య 363 జాతీయ రహదారి మరియు ఇరువైపుల సర్వీస్ రోడ్లమీద పశువులు తిష్ట వేయడంతో వాహనదారులు, పాదచారులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీటి వల్ల తరుచూ ప్రమాదాల బారిన పడుతున్నామని ఆందోళన చెందుతున్నారు. పశువుల సంచారం కారణంగా ట్రాఫిక్ కష్టాలు ఎదురవుతున్నాయి. ట్రాఫిక్‌ను నియంత్రించేందుకు పంచాయితీ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో ప్రయాణికులు మరిన్ని ఇబ్బందులు పడుతున్నారు. పశువుల వల్ల వాహనదారులు ఇబ్బందులు పడితే యజమానులపై చర్యలు తీసుకుంటామని అధికారులు చెబుతున్నప్పటికీ ఇప్పటివరకూ ఎవరిపైనా చర్యలు తీసుకున్న దాఖలాలు లేవు.



**ఫిర్యాదు చేసినా పట్టించుకోవడం లేదు**

పశువుల సంచారంపై స్థానికులు అనేక సార్లు పంచాయతీ, మండల స్థాయి అధికారులకు ఫిర్యాదు చేసినా ఎటువంటి ఫలితం కనిపించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు.బస్టాండ్ నుంచి ఇందిరా నగర్ వరకు కూరగాయలు పండ్లు విక్రయించే దగ్గర ఆవులు ,ఎద్దులు రహదారిపై తిరగడం, పరిగెత్తడం, పడుకోవడం వంటి పనులు చేయడం వల్ల ఎపుడు ఏ ప్రమాదం ముంచుకొస్తోందోనని ప్రయాణికులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఆవులు దాడి కారణంగా అనేకమంది వాహనదారులు, స్థానికులు గాయపడిన , సందర్భాలు చాలా ఉన్నాయి.

ఇంత జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరించడంపై బాధితులు ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా వారి నుంచి కూడా ఎటువంటి ప్రయోజనం కనిపించడం లేదంటు గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.

**ప్రమాదాల బారిన పడుతున్నాం చర్యలు తీసుకోండి**

రహదారిపై పశువుల సంచారం కారణంగా పాదచారులు, వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని, దీనిపై పలుమార్లు అధికారుల దృష్టికి ష్టికి తీసుకెళ్లి నప్పటికీ ఫలితం లేదని స్థానికులు అంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్లపై పశువుల సంచారాన్ని అరికట్టే చర్యలు తీసుకోవాలని సంబధిత అధికారులను స్థానికులు కోరుతున్నారు.

# మండల కేంద్రం లో నీటి నిల్వలను తక్షణమే అరికట్టాలి

-పోలీస్ స్టేషన్ ముందర సముద్రంల తలపిస్తున్న అడగామా బి గ్రామానికి వెళ్లే రోడ్డు

-ఇచ్చోడ గ్రామ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు పేరుమాండ్ల నారాయణ, ప్రధాన కార్యదర్శి రేణిగుంట సురేష్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 13 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల కేంద్రం లో గత కొన్ని సంవత్సరాల నుండి వర్షాకాలం వచ్చిందంటే వాతావరణ మార్పులతో తుఫానులు సంభవించినప్పుడు తీవ్ర వర్షాలు కురిసినప్పుడు మండలం లోని పలు వార్డులలో నాలి, డ్రైనేజీలు వ్యవస్థ సరిగా లేక రోడ్లపై అత్యధికముగా నీటి నిలువలు ఏర్పడి ప్రజలకు రోడ్డుపై నడవకుండా వెళ్లలేని పరిస్థితిలో ఇబ్బందులు ఎదురవుతున్నారు. పాఠశాల విద్యార్థులు కురువృద్ధులు కూలి పని చేసుకునే వారు అలాగే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు ఇట్టి విషయాన్ని అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన తూతూ మంత్రంగా స్పందిస్తున్నారు. తప్ప ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం లేదు. స్పందించడం లేదు కావున ఆయా కాలనీవాసుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వ అధికారులు తక్షణమే జెసిబిల సాయంతో రోడ్లపై నీటి నిలువలను విడుదల చేసి ఎక్కడైతే గుంతల మయంగా లోతట్టు ప్రాంతాలు ఉన్నాయో ముఖ్యంగా పోలీస్ స్టేషన్ ముందర అడిగామా బి గ్రామానికి వెళ్లే రహదారిలో అట్టి ప్రదేశాలలో మొరం వేసి ఇకనైనా ముందస్తు జాగ్రత్తలు తీసుకోగలరని వాతావరణ కేంద్రం చెప్పినటువంటి విషయాలను గమనించి అధికారులు నడవాలని తదు అనుగుణంగా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని అన్నారు ఇట్టి కార్యక్రమంలో గ్రామ అభివృద్ధి కమిటీ ఉపాధ్యక్షులు గుమ్మడి భీమిరెడ్డి



సలహా సభ్యులు కొల్లూరి చంద్రశేఖర్ సామాన్ పెల్లి సుదర్శన్ పిల్లి నరేష్ అబ్దుల్ గఫార్ పొన కంటి ఆశన్న ఈర్నాల పెంటన్న సామాజిక కార్యకర్త నిమ్మల సంతోష్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## కవ్వాల్ టైగర్ జోన్ పరిధిలోకి భారీ వాహనాల రాకపోకలను అటవీ శాఖ ఉన్నత అధికారులతో కలిసి

# పచ్చ జెండా ఊపి ప్రారంభించిన ఎమ్మెల్యే

జన్నారం భోజనపు సురేందర్ ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):

అన్ని మండలాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామని ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ అన్నారు. బుధవారం జన్నారం మండలంలోని తపాలాపూర్ చెక్ పోస్ట్ వద్ద భారీ వాహనాల రాకపోకలను అటవీ శాఖ ఉన్నత అధికారులతో కలిసి ప్రారంభించారు. భారీ వాహనాలను అనుమతించాలని జన్నారం మండల ప్రజలు చాలా కాలంగా కోరుతున్నారని,



దానికోసం తాను ప్రభుత్వంతో మాట్లాడి అనుమతులు ఇప్పించడం జరిగిందన్నారు. ప్రజల అభీష్టం మేరకే ప్రజాపాలన చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ డిఎఫ్ఓ ఆశిస్ సింగ్, ఎఫ్డిఓ రామ్మోహన్, ఎఫ్ఆర్ఓ సుష్మారావు, మార్కెట్ కమిటీ చైర్మన్ దుర్గం లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ముజాఫర్ అలీ ఖాన్, మేకల మాణిక్యం, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# చెర్లపాలెం గ్రామానికి మరో శుభవార్త

-గత కొద్ది రోజుల క్రితం కాలనీవాసుల కోరిక మేరకు ఎల్లమ్మ గుడికి విరాళం

-ప్రస్తుతం చర్లపాలెంలో ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణం

-అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

పాలకుర్తి,తొర్రూరు, (తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :

చర్లపాలెం గ్రామంలోని ముత్యాలమ్మ గుడి పునర్నిర్మాణానికి అనుమండ్ల మాధవరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ముందుకు వచ్చింది. గత కొన్నేళ్లుగా శిథిలావస్థలో ఉన్న ఆలయాన్ని కొత్తగా నిర్మించేందుకు అవసరమైన మొత్తాన్ని ట్రస్ట్ భరిస్తుందని తొర్రూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమండ్ల తిరుపతిరెడ్డి తెలిపారు. బోనాల పండుగ సందర్భంగా గ్రామాన్ని సందర్శించిన ఆయన, ముత్యాలమ్మ గుడి నిర్మాణం త్వరలో



ప్రారంబించి గ్రామస్తుల ఆశయాన్ని నెరవేర్చడమే మా లక్ష్యం అని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తిరుపతిరెడ్డి మాట్లాడుతూ…ముత్యాలమ్మ తల్లి ఆశీస్సులు, గ్రామ ప్రజల ఏకతతో ఈ పనులు వేగంగా పూర్తి చేసి వచ్చే ఏడాది బోనాల పండుగకు ముందే గుడి నిర్మాణం పూర్తి చేసి, కొత్త గుడికి భక్తులు దర్శనానికి సిద్ధం కావాలని మార్కెట్ కమిటీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతి రెడ్డి అన్నారు.ఈ వార్త తెలిసిన వెంటనే పెద్దలు, మహిళలు, యువతీ,యువకులు తిరుపతి రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. బోనాల సందర్భంగా తల్లిని దర్శించుకున్న భక్తులు మాట్లాడుతూ…మా బాల్యం నుండి ఉన్న కల ఇప్పుడు నెరవేరబోతోంది. మా



తరాలవారు కొత్త గుడిలో తల్లిని దర్శించుకునే రోజు దగ్గరలోనే ఉంది అని తెలిపారు.ముత్యాలమ్మ గుడి కేవలం ఆరాధన స్థలం మాత్రమే కాదు, గ్రామ ఏకతకు ప్రతీక,పునర్నిర్మాణం పూర్తయిన రోజు చెర్లపాలెం చరిత్రలో బంగారు అక్షరాల్లో నిలిచిపోనుంది అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భక్తులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సంగారెడ్డి భారీ వర్షాలకు అప్రమత్తంగా ఉండాలి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

సంగారెడ్డి ఆగస్టు 13 న్యూస్ ప్రతినిధి టీ. మాణిక్యం. (తెలంగాణ పత్రిక)

సంగారెడ్డి జిల్లాలో రాబోయే 72 గంటల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రవీణ్ అన్న బుధవారం తెలిపారు. అన్ని మండలాల్లో అధికారులు హెడ్ క్వార్టర్ దాటి బయటకు రావద్దని తెలిపారు. చెరువులు ,కుంటలు, వైపు ప్రజలు వెళ్లకుండా చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు సూచించారు. తప్పనిసరి అయితే మాత్రమే ప్రజలు బయటికి రావాలని లేనియెడల ఇబ్బందులు పడతారని ఆమె సూచించారు. బైక్ మీద వెళ్లాలంటే భయంగా ఉండడంతో ఎవరు కూడా బైకుల మీద వెళ్లరాదని సూచించారు అలాగే ప్రజలు ఎట్టి పరిస్థితుల్లో అత్యవసరం అనుకుంటేనే రావాలి కానీ లేదంటే బయటకు రావద్దని అతి భారీ వర్షాలు కృషి నేపథ్యంలో అందరికీ తెలియజేయడం జరుగుతుంది కాబట్టి తప్పనిసరి అయితేనే రావాలని తేల్చి చెప్పిన కలెక్టర్.



## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

గుండాల,తెలంగాణ పత్రిక:



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని తహశీల్దార్ ఎస్. హరికృష్ణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు రాకూడదని విద్యుత్ స్తంభాలు, తీగల వద్దకు వెళ్ళకూడదని పాత బంగ్లాలో, పూరి గుడిసెల్లో నివసించవద్దని వాగులు,వంతెన వర్షపు నీరుఉన్న సరిహద్దు ప్రాంతాల్లో సంచరించవద్దని వర్షాకాల సమయంలో వృద్ధులు, గర్భిణీలు చిన్నారులు బయటకు వెళ్లకూడదని మీ గ్రామాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితి నెలకొన్న సమయంలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖ సంబంధిత అధికారులను సంప్రదించాలని మండల ప్రజలకు సూచించారు.

## బోథ్ నియోజకవర్గ ప్రజలంతా

# అప్రమత్తంగా ఉండాలి

-సమస్య ఉంటే సంప్రదించండి 24 గంటలు అందుబాటులో ఉంటా

-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 13 :-



వాతావరణ శాఖ అధికారుల సూచన మేరకు జిల్లాలో రానున్న 2 3 రోజుల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున బోథ్ నియోజకవర్గ ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ గసూచించారు. అతి భారీ వర్ష సూచన ఉంది కాబట్టి లోతట్టు ప్రాంతాల ప్రజలు ఎత్తయిన ప్రాంతాలకు చేరుకోవాలని అవసరం అయితే తప్ప ఎవరూ బయటికి రావొద్దని ఇలాంటి సమయాల్లో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అందరూ ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఎక్కడ సమస్య ఉన్న ఇబ్బందులు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని ప్రజల కొరకు తాను 24 గంటలు అందుబాటులో ఉంటానని తెలిపారు.

## సంగారెడ్డి నేడు అన్ని పాఠశాలలకు సెలవు

## డిఇఓ వెంకటేశ్వర్లు

సంగారెడ్డి ఆగస్టు 13 న్యూస్ ప్రతినిధి. టి .మాణిక్యం. (తెలంగాణ పత్రిక)



సంగారెడ్డి జిల్లాలో అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున గురువారం జిల్లాలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు సెలవు ప్రకటించినట్లు జిల్లా విద్యాధికారి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సెలవు ప్రకటించినట్లు తెలిపారు. ఈ విషయాన్ని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు గమనించాలని ఆయన కోరారు. పిల్లలను మాత్రం పిల్లలు నుండి బయటికి రాని వద్దని ఎట్టి పరిస్థితుల్లోనూ పెద్దలు కూడా అవసరమనుకుంటేనే రావాలని ఆయన తెలిపారు.

## మంత్రి పొన్నం ప్రభాకర్ ని కలిసిన జిల్లా కలెక్టర్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు ,13



జగిత్యాల జిల్లాకు పలు కార్యక్రమాల నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని, జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా అభివృద్ధి రవాణా సదుపాయాల విస్తరణ, బీసీ సంక్షేమ పథకాల అమలు, ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించే చర్యలపై సవివరంగా చర్చించారు.

## మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ

వాంకిడి ఆగస్టు 13,తెలంగాణ పత్రిక:-



వాంకిడి మండలంలో గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాంకిడి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుర్నులే నారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ఎవరు బయటకు రాకూడదని విద్యుత్ స్తంభాలు, తీగల వద్దకు వెళ్ళకూడదని పాత బంగ్లాలో, పూరి గుడిసెల్లో నివసించవద్దని వాగులు,వంతెన వర్షపు నీరుఉన్న సరిహద్దు ప్రాంతాల్లో సంచరించవద్దని వర్షాకాల సమయంలో వృద్ధులు, గర్భిణీలు చిన్నారులు బయటకు వెళ్లకూడదని మీ గ్రామాల్లో ఏదైనా అత్యవసర పరిస్థితి నెలకొన్న సమయంలో రెవెన్యూ, పోలీస్, విద్యుత్ శాఖ సంబంధిత అధికారులను సంప్రదించాలని మండల ప్రజలకు సూచించారు.

## మాధక ద్రవ్యాల నిర్మూలన పైన అవగాహన

**-ఉద్యోగుల తో ప్రతిజ్ఞ చేపించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ.**



నర్సంపేట ఆగస్టు 13 తెలంగాణ పత్రిక

తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో ఉద్యోగులకు మాధక ద్రవ్యాల నిర్మూలన గురించి తెలియజేసి అందరితో వినియోగించకుండా ప్రతిజ్ఞ చేయించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ . అనంతరం రాఖీ పండుగ సందర్భంగా ఉద్యోగులు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డ్యూటీ చేసి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు మిఠాయి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరెండెంట్ రంజిత్ , సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి , ఆఫీస్ స్టాఫ్, గ్యారేజ్ స్టాఫ్, సూపర్ వైజర్ లు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 13



జగిత్యాల పట్టణం లోని గొల్లపల్లి బైపాస్ చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా మాజీ మంత్రి మాజీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ రాజేశం గౌడ్,మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ చంద్రశేఖర్ గౌడ్,గౌడ సంఘం నాయకులతో కలిసి పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన జిల్లా తొలి జడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్.ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ బహుజన ఆత్మగౌరవానికి,ధీరత్వానికి సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ ప్రతీకగా నిలిచారు.సబ్బండ వర్గాలకు రాజకీయ,సామాజిక సమానత్వం కోసం పాపన్న చేసిన కృషి చరిత్రలో సువర్ణాక్షరాలతో ఎప్పటికీ నిలిచి ఉంటుంది.కుల,మతాల వివక్ష లేకుండా అన్ని వర్గాలకు రాజ్యాధికారంలో భాగస్వామ్యం దక్కాలనే సమ సమాజ ప్రజాస్వామిక స్ఫూర్తితో ఆనాటి కాలంలోనే పాపన్నగౌడ్ పోరాడడం ఎంతో గొప్ప విషయం అని అన్నారు.17వ శతాబ్దంలోనే బహుజన రాజుగా చరిత్ర పుటల్లో నిలిచిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ మనందరికీ ఆదర్శం.375 సంవత్సరాల క్రితమే కుల మత జాతి విభేదాలు లేకుండా సమ సమాజ స్థాపన కోసం గొప్ప పోరాటం చేసిన గొప్ప పోరాట యోధుడు.విశ్వకీర్తిని పొందిన పాపన్న గొప్పతనాన్ని స్మరించుకునేందుకు ప్రతి ఏటా వారి జయంతి,వర్ధంతి కార్యక్రమాలను బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చల్ల నారాయణరెడ్డిని సన్మానించిన జిల్లా ఎస్పీ, డిఎఫ్ఓ - డిఆర్ డి ఏ

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, తెలంగాణ రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ గా ఎన్నికైన, చల్ల నారాయణరెడ్డి జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ ను, డీఎఫ్ఓ విశాల్ ను, పంచాయతీ రాజ్ రూరల్ డెవలప్మెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ ( పిడి ) ని మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకేను అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ అనసూయ సీతక్క ల ఆదేశాల మేరకు, నూతనంగా రాష్ట్ర రూరల్ డెవలప్మెంట్ డైరెక్టర్ తెలంగాణగా ఎన్నికైన సందర్భంగా, చల్ల నారాయణరెడ్డిని సన్మానించి, తేనీటి విందు ఇచ్చి, శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ సుధీర్ రామ్ నాథ్ కేకన్, డిఎఫ్ఓ విశాల్, పీడీ డిఆర్డిఏ లు. వీరి వెంట కొత్తగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్జ సారయ్య, నరేందర్, సయ్యద్ లు కూడా పాల్గొన్నారు.

## సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న మంత్రులు

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 13



జిల్లా కేంద్రంలో బైపాస్ రోడ్డు లోని గొల్లపల్లి చౌరస్తా లో సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొని పాపన్న గౌడ్ విగ్రహానికి పూలమాల వేసిన మంత్రి శ్రీధర్ బాబు,అడ్లూరి లక్ష్మణ్ కుమార్,గడ్డం వివేక్ ,మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్ జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం,మాజీ లైబ్రరీ ఛైర్మెన్ డా చంద్ర శేఖర్ గౌడ్,జిల్లా గౌడ సంఘం సభ్యులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.జిల్లా కేంద్రానికి విచ్చేసిన మంత్రులకు మొక్కను అందజేసి,శాలువా తో సత్కరించి స్వాగతం పలికిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్.

## పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్.**

నల్లబెల్లి ఆగస్టు 13 తెలంగాణ పత్రిక






పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ కాజీపేట పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, నల్లబెల్లి, ఖానాపూర్ ఎస్.ఐలు గోవర్ధన్, రఘుపతి పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలను పరామర్శించి ఆరోగ్య ఖర్చుల నిమత్తం 4000 రూపాయలు. 25 కేజీల బియ్యం ఆర్థిక సహాయం

వెంకటాపురం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 13



మానవత్వం చాటుకున్న జాతీయ బీసీ సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపాధ్యక్షులు మంచెర్ల నాగేశ్వరరావు వెంకటాపురం మండల జాతీయ బిసి సంక్షేమ సంగం కార్యదర్శి బట్ట నాగేందర్ అధ్వర్యంలో వీరభద్రవరం గ్రామం వెంకటాపురం మండలం ములుగు జిల్లా లో గత సంవత్సర కాలంగా ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతు. ఉండటానికి సరైన ఇల్లు కూడా లేక ఇబ్బంది పడుతున్న. ఎక్కిపోయిన వెంకటేశ్వర్లు. కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేయాలని విషయం తెలుసుకొన్నా గ్రామంలోనీ జాతీయ బిసి సంక్షేమ సంఘం ములుగు జిల్లా ఉపా అధ్యక్షులు మంచర్ల నాగేశ్వరరావు,బట్ట నాగేందర్ తమ వంతు సాయం కింద కుటుంబ సభ్యులకు 4000 రూపాయలు. 25 కేజీల రైస్ బ్యాగ్. అందజేసి.నీరుపేద కుటుంబాలకు ఆర్థికంగా అండగా నిలవాలని కోరుకున్నారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యూత్ సభ్యులు కాలం బుచ్చయ్య.సోలం సుధాకర్, కొక్కురి రాజు, మంచర్ల నాగరాజు,బట్ట వెంకటేశ్వర్లు, సోలం సతీష్, బంద రాములు, పొనగంటి కృష్ణారావు, కుంట రఘుబాబు, పొనగంటి ప్రసాద్, బట్ట మోహన్ రావు, అంకన నరేష్. మంచర్ల సాంబం, కుంట సంపత్,ఎక్కిపోయిన సాయికిరణ్, దద్రాజు కృష్ణమూర్తి, బట్ట పురుషోత్తం, కుంట రఘుబాబు. పోడెం సురేష్.బట్ట పురుషోత్తం. బట్ట రాంబాబు. కుంట నరసింహారావు.మంచర్ల మణికుమార్. బట్ట బాలు. బంధం శ్రీలత. పానెం సరస్వతి. ఎక్కిపోయిన చిన్నమ్మ. బట్ట లాలమ్మ. మడకం లక్ష్మిదేవి. మరియు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని అభినందించారు.

## సిపిఐ పార్టీ ములుగు జిల్లా సెక్రటరీగా మూడవసారి ఏకాగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా వాడ బలిజ సేవ సంఘం ఆధ్వర్యంలో ఘన సన్మానం

వెంకటాపురం తెలంగాణ పత్రిక ) ఆగస్టు 13



ములుగు జిల్లా వెంకటాపురం మండలం వి ఆర్ కె పురం గ్రామంలో వాడ బలిజ సేవా సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తోట మల్లికార్జున రావు గారి సగృహం నందు సాల్వతో సత్కరించి సీట్లు పంచుతూ శుభాకాంక్షలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర వి బి ఎస్ అధ్యక్షులు దర్ర దామోదర్ మాట్లాడుతూ 40 సంవత్సరాలుగా సిపిఐ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకుని పనిచేస్తూ పేద ప్రజల మన్ననలు పొందుతూ వార్డ్ మెంబర్ స్థాయి నుండి సొసైటీ ప్రెసిడెంట్ మరియు మండల సెక్రటరీగా మరియు ములుగు జిల్లా సెక్రటరీగా మూడుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికైన ఘనత మల్లికార్జున రావు కి దక్కుతుందని తెలియజేశారు ముఖ్యంగా ఆయన మన కులంలో పుట్టి మన కులంలో పెరిగి సిపిఐ పార్టీలో అంచలంచలుగా ఎదుగుతూ ఇంకోవైపు వాడ బలిజ సేవా సంఘాన్ని తనదైన శైలిలో తన వంతు సహాయంగా సూచనలు సలహాలు ఇస్తూ రాష్ట్ర సలహాదారుగా రాష్ట్ర అధికార ప్రతినిధిగా సంఘానికి ఎంతో కృషి చేస్తూ అండగా ఉంటూ సంఘాన్ని ముందుకు నడిపేందుకు తన వంతు కృషి చేయడంలో ఆయన పాత్ర ఎంతో ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు దర్ర దామోదర్ గారు, రాష్ట్ర సీనియర్ నాయకులు అల్లి సూరిబాబు గారు, అధికార ప్రతినిధి బొల్లె ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు తోట ప్రశాంత్ ,వెంకటాపురం మండల అధ్యక్షులు బొల్లె సునీల్, చర్ల మండల అధ్యక్షులు ఎర్రావుల ప్రేమ్, మండల ఉపాధ్యక్షులు కొప్పుల వెంకటేశ్వర్లు, మండల సహాయ కార్యదర్శి తోట సతీష్, దర్ర రవి, దర్ర గోపి, కొప్పుల మల్లయ్య, కారాపు వెంకటేశ్వర్లు, బానారి సమ్మయ్య, పానేం యశ్వంత్, టేకుల దామోదర్, వాదం నాగార్జున, సనుగొండ లక్ష్మీనారాయణ, పానెం శ్రీను, సనగుండ పోతురాజు, రాణి బోయిన నాగేంద్రబాబు, బొగట నరేష్, కొప్పుల నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలతో యువత బంగారు భవిత భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు







**- మాదక ద్రవ్యాల రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**- మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులకు అవగాహన సదస్సు**

**-జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్**

తెలంగాణ పత్రిక,నల్లగొండ ఆగస్టు 13:

నషా ముక్త్ భారత్ అభియాన్ లో బాగంగా మాదక ద్రవ్యాల దుర్వినియోగం వ్యతిరేకంగా మిషన్ పరివర్తన్ కార్యక్రమంలో భాగంగా యువత మాదక ద్రవ్యాలను తీసుకోవడం వల్ల జరిగే నష్టాలు,వాటి బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పట్టణ కేంద్రంలోని యన్.జి కళాశాల విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ, విద్యార్థి దశలో మాదక ద్రవ్యాల మాయలో పడి జీవితం వృథా చేసుకోకూడదని, ఒక్కసారి డ్రగ్స్ వాడితే అది మెల్లమెల్లగా వ్యసనంగా మారే ప్రమాదం ఉందని అన్నారు. డ్రగ్స్ వాడకం వలన యువత యొక్క శారీరక, మానసిక ఆరోగ్య విచ్ఛిన్నం కావడంతో పాటు, ఆర్థిక సమస్యలు,సమాజంలో గౌరవం లేకుండా పోతుందని అన్నారు.సంతోషం కొరకు సేవించడం అలవాటుగా పడి డ్రగ్స్ బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని అన్నారు.మత్తుపదార్థాల బారిన పడడం వల్ల యువత బంగారు భవిష్యత్తు నాశనం అవుతోందని అన్నారు.కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. డ్రగ్స్ మీద పోలీసులు చేస్తున్న పోరాటంలో యువత పాలుపంచుకోవాలని,డ్రగ్స్ వినియోగానికి దూరంగా ఉండడంతో పాటు,తమ దృష్టికి నిషేధిత డ్రగ్స్ సరఫరా వినియోగానికి సంబంధించిన సమాచారాన్ని తక్షణమే తెలియజేయాలని సూచించారు.యువత ఒక్కసారి డ్రగ్స్ సేవించి పట్టుబడి కేసు నమోదు అయితే భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగాలకు, ఏ ఇతర దేశాలకు కూడా వెళ్ళే అవకాశం దొరకక జీవితం అంధకారంలోకి వెళ్తుందని తెలియజేశారు.ఎవరైనా గంజాయి డ్రగ్స్ సేవిస్తే ఎన్డిపిఎస్ చట్టం-1985 తో పాటు ఇతర చట్టాల ప్రకారం కఠిన కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. జిల్లాలో గంజాయి, డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలను క్రయవిక్రయాలు,సరఫరా చేస్తున్నట్లు సమాచారం తెలిస్తే, టోల్ ఫ్రీ నెంబర్ 8712670266 కు సమాచారం తెలపాలని కోరారు. అనంతరం మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశీలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, టూ టౌన్ సిఐ రాఘవరావు, టూ టౌన్ ఎస్సై సైదులు, కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, అధ్యాపకులు, విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు రామంచ విద్యార్థులు

**-జిల్లా స్థాయిలో చూపిన ప్రతిభతో రాష్ట్ర స్థాయికి ఆరుగురి ఎంపిక**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా చిన్నకోదూరు మండలం రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఆరుగురు విద్యార్థులు బేస్ బాల్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. సిద్ధిపేట జిల్లా బేస్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వర్గల్ మండలం నెంటూర్ లో ఈ మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి బేస్ బాల్ పోటీలలో రామంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అన్వేష్, అవినాశ్, చరణ్ , బ్లెస్సి, శృతి, ప్రీతి ఉత్తమ ప్రదర్శన కనబరిచారు. దీంతో వీరు రాష్ట్ర స్థాయి బేస్ బాల్ పోటీలకు ఎంపిక అయ్యారని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రాముని భాస్కర్ తెలిపారు. ఈ సందర్భంగా వీరికి క్రీడల్లో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయురాలు సంతోషిని పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయుడు రామిని భాస్కర్ తో పాటు ఉపాధ్యాయులు కత్తి మల్లయ్య, గంగా భవాని, నిర్మల, నరేందర్ , ఎల్.వి.శ్రీనివాస్, జమున, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఛైర్మన్ రాచకొండ శ్రీదేవి, గ్రామస్తులు అభినందించారు. రాష్ట్ర స్థాయికి ఎంపిక అయిన విద్యార్థులకు ఆశీస్సులు అందజేశారు.

## మాదకద్రవ్యాల నిర్వహణ విద్యార్థులచే ప్రతిజ్ఞ

చిట్యాల, తెలంగాణ పత్రిక :



బుధవారం రోజున చిట్యాల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీరామ్ రఘుపతి సమక్షంలో ఏఎస్ఐ మధుసూదన్ ఆధ్వర్యంలో పాఠశాలలోని విద్యార్థులు అందరి చేత మాదకద్రవ్యాల నిర్మూలన ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం ఏఎస్ఐ మధుసూదన్ మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు మానవ మనుగడకు పెనుముప్పు అని మాట్లాడడం జరిగింది. మండల విద్యాధికారి కోడెపాక రఘుపతి మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లో ఉందని శారీరకంగా మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే అభివృద్ధి చెందిన దేశంఅని, మాదకద్రవ్యాలను అందరం కలిసికట్టుగా నిర్మూలించుదామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బొమ్మ రాజమౌళి, రామ్ నారాయణ, శ్రీనివాస్, ఉస్మాన్ అలీ, శంకర్, బుర్ర సదయ్య, సరళ దేవి, నీలిమారెడ్డి, విజయలక్ష్మి, మౌనిక, స్వామి పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ సూదం సాంబమూర్తి పూర్వ విద్యార్థి గుర్రపుచందర్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ వార్డ్ నెంబర్ పై కార్యదర్శి దురుసు మాటలు

**-పంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలని సబ్ కలెక్టర్ కు వినతి**

**-తాజా మాజీ వార్డ్ నెంబర్ పుట్టల సందీప్**



తెలంగాణ పత్రిక, వేములపల్లి ఆగస్టు 13:




కాలుజారినా వెనక్కు తీసుకోవచ్చు కానీ నోరు జారితే వెనక్కు తీసుకోలేమని అంటారు.తాజా మాజీ వార్డ్ నెంబర్ పై గ్రామపంచాయతీ కార్యదర్శి దురుసు మాటలు తక్షణమే చర్యలు తీసుకోవాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కు వినతి.వివరాల ప్రకారం నల్లగొండ జిల్లా వేములపల్లి మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న జి.శ్రవణ్ కు ఆగస్టు 9వ తారీకు సాయంత్రం ఏడు గంటల సమయంలో తాజా మాజీ వార్డ్ నెంబర్ పుట్టల సందీప్ ఫోన్ చేసి బోనాల పండుగ గురించి వివరణ అడుగగా,ప్రజా సమస్యల పై మాట్లాడినందుకు సందీప్ ను ఇష్టం వచ్చినట్లు వివిధ రకాల పదజాలంతో దురుసుగా మాట్లాడిన కార్యదర్శి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని బుధవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ కు కార్యదర్శి చరవాణిలో మాట్లాడిన రికార్డ్ లను వినిపించి వినతి పత్రం అందజేశారు.

## మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల పై ప్రతిజ్ఞ

వాంకిడి ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):-




కొమరం భీం జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఆదేశాల మేరకు వాంకిడి మండల కేంద్రంలోని శివాజీ చౌక్ వద్ద పోలీసులు బుధవారం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో స్థానిక ప్రజలకు మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన కల్పిస్తూ ఎస్సై తులసీ రాం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై తులసీ రాం మాట్లాడుతూ..వాంకిడి మండలాన్ని మాదక ద్రవ్యాల రహిత మార్చడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. ఉజ్వల భవిష్యత్తును నాశనం చేసే మాదక ద్రవ్యాల జోలికి వెళ్లద్దని యువతకు విజ్ఞప్తి చేశారు. మాదక ద్రవ్యాలకు బానిసలు కాకుంటే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చు అని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం తీవ్రమైన సామజిక, మానసిక, శారీరక సమస్యలకు దారి తీస్తాయన్నారు. తల్లిదండ్రులు వారి పిల్లలు, స్నేహితులపై నిఘా ఉంచి వారి కదలికలను గమనిస్తూ ఉండాలన్నారు. విద్యార్థిని విద్యార్థులు చెడు స్నేహాలకు దూరంగా ఉండి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ప్రస్తుతం ఆల్కహాల్ వినియోగం ఒక ఫ్యాషన్ గా మారి పోయిందని ఇది ఎంత మాత్రం మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. ఈ అవగాహన కార్యక్రమంలో ఏ.ఎస్ఐ పోశెట్టి, పోలీస్ సిబ్బంది మండలానికి చెందిన గ్రామ పెద్దలు మరియు యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేసిన ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు

తెలంగాణ పత్రిక ఆగస్టు 13 దండేపల్లి



దండేపల్లి మండలం రెబ్బనపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ కార్యకర్త మన్నే సూర్యారావు ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా అతని కుమారుడు మన్నే దేవయ్య కు మరియు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు 5000 వేల రూపాయల ఆర్థిక సహాయం అందచేసినరు.ఈ నగదును ఆర్ జి పి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం త్రిమూర్తి అంధచేసినరు.ఈ కార్యక్రమంలో నాయకులు బొప్పాటి మురళికృష్ణ ,కందుల అశోక్,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సిరికొండ నవీన్,గ్రామ కమిటీ అధ్యక్షులు కొట్టే శ్రీనివాస్, ఒడ్డె ప్రభాకర్,ఎంబాడి తిరుపతి,మన్నే అబ్రహమ్,మండల నాయకులు బత్తుల రమేష్,యూత్ నాయకులు బొనగిరి అరుణ్ తదితరులు పాల్గొన్నారు,,

## జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేయాలని డిమాండ్

**-డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి.**

తెలంగాణ పేపర్..13.. హుస్నాబాద్




రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీ చేపట్టాలని అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు 4000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లించాలని డ్రగ్స్ గంజాయి పై రాష్ట్ర ప్రభుత్వం అవగాహన సదస్సు కల్పించాలని డివైఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక కొత్తపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో యూత్ సర్వే స్థానిక సమస్యలపై డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు జి లక్పతి నాయక్ ఆధ్వర్యంలో సర్వే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి జి తిరుపతి మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం జాబ్ క్యాలెండర్ ఆధారంగా ఉద్యోగాలు భర్తీ చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు గంజాయి డ్రగ్స్ వలన యువత వారి ఆరోగ్యాలతోపాటు కుటుంబాలు వీధిన పడి ఆర్థికంగా నష్టపోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అధికారికంగా గ్రామ పట్టణ జిల్లా స్థాయిలలో గంజాయి డ్రగ్స్ వలన కలిగే నష్టాలపై అవగాహన సదస్సులు కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు రాష్ట్ర ప్రభుత్వము 4000 చొప్పున నిరుద్యోగ భృతి చెల్లిస్తామని ప్రకటించి నిరుద్యోగ భృతి ఇవ్వడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కొత్తపల్లి నుండి గంగాధరవకు వెళ్లే జాతీయ రహదారిలో గుంతలు ఏర్పడడం వల్ల ప్రమాదాలకు గురివై ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. స్థానికంగా డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందని ఆయన తెలిపారు తక్షణమే కలెక్టర్ గారు స్పందించి రోడ్లు డ్రైనేజ్ వ్యవస్థను మెరుగుపరచాలని ఆయన కోరారు. అర్హులైన ప్రతి నిరుద్యోగ యువతకు ఖాళీగా ఉన్న డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రానైట్ క్వారీ లాంటి పరిశ్రమలలో స్థానిక యువతకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. స్థానికంగా పరిశ్రమలు ఏర్పాటు చేసి స్థానిక యువతకే ఉద్యోగాలు భర్తీ చేస్తా మన ప్రభుత్వము నేడు రుక్మాపూర్ లో లెదర్ పార్కును నేటి వరకు ప్రారంభించకుండా ఉపాధి అవకాశాలు కల్పించకుండా ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజేష్ ప్రదీప్ శ్రియన్ తదితరులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలి

**-పీహెచ్ ను సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సాధన**

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 13 :-



ఇచ్చోడ మండలంలోని స్థానిక ప్రభుత్వ ఆస్పత్రి ని బుధవారం రోజు డిప్యూటీ డిఎంహెచ్ఓ డా. సాధన ఆస్పత్రి సందర్శించారు. ఈ సందర్భంగా డా,వైపీ శ్రీనివాస్ రికార్డులను, మరియు, ల్యాబోరెటరీ, ఫార్మసీ, ప్రస్తుతి వార్డులను పరిశీలించి రెండు రోజులుగా కురుస్తున్నవర్షాకాల నేపథ్యంలోగర్భిణీ స్త్రీలకు అందుతున్న సేవలు మరియు వ్యాక్సినేషన్ (టీకాలు) గురించి మరియు సీజనల్ వ్యాధుల నియంత్రణ కోసం జాగ్రత్త వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డా,కిరణ్ కుమార్ ఏంఒ, డా మాధురిమా ఏంఒ , అనపూర్ణ(హెచ్ఎస్) రాథోడ్ కైలాష్,సుభాష్ (హెచ్ఎ )సుధారాణి,పద్మ( ఎఎన్ ఎం )మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## దాతలుగా మారిన ఉపాధ్యాయులు

**-అభినందించిన ఎంఈవో యాదవరెడ్డి**

**-50 మంది విద్యార్థులకు క్రీడా దుస్తులు, బూట్లు అందించిన ఉపాధ్యాయులు**

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):



విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా ఉపాధ్యాయులే దాతలుగా మారి విద్యార్థుల అవసరాలను తీర్చడం అభినందనీయమని చిన్నకోదూరు మండల విద్యాశాఖ అధికారి సత్తు యాదవ రెడ్డి అన్నారు. బుధవారం సిద్దిపేట జిల్లా చిన్నకోదూరు మండలం రామంచ మదిర దాసరి వాడ ప్రాథమిక పాఠశాలలోని 50 మంది విద్యార్థులకు పాఠశాల ఉపాధ్యాయుల ఆర్థిక సాయంతో స్పోర్ట్స్ డ్రెస్ లు, బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఈవో యాదవరెడ్డి మాట్లాడుతూ దాసరి వాడ విద్యార్థులకు ప్రధానోపాధ్యాయుడు వేణు ఉపాధ్యాయులు మాధవి, బాలస్వామి తమ సొంత డబ్బులతో విద్యార్థులకు క్రీడా దుస్తులు, బూట్లు అందించి ఆదర్శంగా నిలిచారన్నారు. ఉపాధ్యాయులు అందిస్తున్న చేయూతను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. నోడల్ అధికారి తిరుపతి మాట్లాడుతూ విద్య ఒక్కటే మనిషిని ఉన్నత స్థానానికి చేరుస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చదువుకుని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. పేద విద్యార్థులకు వసతులను కల్పించిన ఉపాధ్యాయులను అభినందించారు. ఈ కార్యక్రమంలో అమ్మ కమిటీ చైర్మన్ రాజవ్వ, ఉపాధ్యాయులు పద్మారెడ్డి, దేవదాసు, బాలస్వామి, పంచాయతీ కార్యదర్శి శేఖరానందచారి, తల్లిదండ్రులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలపై ప్రభుత్వ కళాశాల లో అవగాహన సదస్సు

**-కోటగిరి ఎస్సై సునీల్.**

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 13.



కోటగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తు పదార్థాలపై సిపి ఆదేశాల మేరకు కోటగిరి ఎస్సై సునీల్ కుమార్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఎస్సై సునీల్ మాట్లాడుతూ.... మత్తు పదార్థాలపై కళాశాల అధ్యాపక బృందం విద్యార్థులు ప్రతిజ్ఞ చేశారు. కళాశాలలోని విద్యార్థిని విద్యార్థులకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. మత్తు పదార్థాలను తీసుకోవడం వలన గ్రామీణ ప్రాంతంలో పట్టణ ప్రాంతంలో యువత జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. గంజాయి మాదకద్రవ్యాలకు బానిసలై యువత జీవితాలు నాశనం అవుతున్నాయన్నారు. మత్తు పదార్థాలు వాడకంపై సమాచారం ఉంటే 1908 నంబర్ కు ఫిర్యాదు చేయాలని విద్యార్థిని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కైసర్ పాషా అధ్యాపకులు ప్రమోద్ అధ్యాపక బృందం పోలీస్ సిబ్బంది విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## వాగు పరివాహక గ్రామాల్లో ముందస్తు చర్యలు

**-గ్రామాల్లో పర్యటించిన తహసీల్దార్, ఎంపీడీవో**

నంగునూరు, ఆగస్టు 13( తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల పరిధిలోని మోయ తుమ్మెద వాగు పరివాహక గ్రామాలైన ఖాత, ఘనపురం, అక్కెనపల్లి గ్రామాల్లో బుధవారం తహసీల్దార్ జి.సరిత, ఎంపిడిఓ లక్ష్మప్ప పర్యటించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న మోయ తుమ్మెద వాగును పరిశీలించారు. వాగు పరివాహక ప్రాంతాల్లో ఉండే రైతులతో మాట్లాడి లోతట్టు ప్రాంతాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. మూడు రోజుల పాటు భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో వాగు మరింత ఉధృతంగా ప్రవహించే అవకాశం ఉందని చెప్పారు. ప్రయాణీకులు, స్థానికులు, రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సరదా కోసమో, సెల్ఫీల కోసమో వాగులోకి దిగరాదని హెచ్చరించారు. వర్షాల వల్ల పంట నష్టం, ఆస్తి నష్టం వాటిల్లితే సమాచారం ఇవ్వాలని తహశీల్దార్ సరిత కోరారు. అనంతరం అక్కెనపల్లి వద్ద చెరువును పరిశీలించి, లోతట్టు ప్రాంతాల్లో నివసిస్తున్న పలు కుటుంబాలను వెంటనే ఖాళీ చేసి అందుబాటులో ఉన్న రైతు వేదికలో ఉండాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గిర్దావర్ లింగం, జూనియర్ అసిస్టెంట్ మహేందర్ తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS

# హర్ ఘర్ తిరంగా - హర్ ఘర్ స్వచ్ఛతా కార్యక్రమంపై అవగాహన

ఊరుకొండ ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):



నాగర్ కర్నూలు జిల్లా ఊరుకొండ మండలంలో బుధవారం రోజు ఇందిరా క్రాంతి పథం వారి ఆధ్వర్యంలో హర్ ఘర్ తిరంగా - హర్ ఘర్ స్వచ్ఛతా కార్యక్రమం నిర్వహించడం జరిగింది, ఉల్లాస్ యాప్ లో నిరక్ష్యరాస్యులను గుర్తించి నమోదు చేయుట కార్యక్రమాలను విజయవంతం చేయుటకు తీసుకోవలసిన ఆవశ్యకతపై మహిళా సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, బుక్ కీపర్స్, సిసి లకు అవగాహన సమావేశం నిర్వహించడం జరిగింది. అనంతరం ఊరుకొండ గ్రామంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ కృష్ణయ్యతో పాటు జంగయ్య, ఏపీయం, శ్యామల, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు,లక్ష్మణ్, ఎంపీఓ, సునీల్ రెడ్డి, ప్రభాకర్, సీసీ లు, పాల్గొనడం జరిగింది.

# భారత ప్రధానమంత్రి గౌ.శ్రీ. నరేంద్ర మోదీ గారి పిలుపు మేరకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని

తెలంగాణ పేపర్..13. హుస్నాబాద్




పురస్కరించుకుని "హర్ ఘర్ తిరంగా అభియాన్" కార్యక్రమంలో భాగంగా తేదీ: 13-08-2025, సమయం:- మధ్యాహ్నం 2 గంటలకు హుస్నాబాద్ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు "తిరంగా ర్యాలీ" నిర్వహించడం జరుగుతుంది. కావున జాతీయ వాదులు, దేశభక్తులు, నాయకులు, పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ పాల్గోని, దేశ భక్తిని చాటుకోవాలని మనవి..బత్తుల శంకర్ బాబు, అధ్యక్షుడు బీజేపీ హుస్నాబాద్ పట్టణ శాఖ.

# హర్ గర్ తిరంగా ర్యాలీతో దేశభక్తి జ్వాలలు



కుత్బుల్లాపూర్, తెలంగాణ పత్రిక:

ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు 'హర్ గర్ తిరంగా' కార్యక్రమం లో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో దేశభక్తి ఉత్సాహం ఉప్పొంగింది. కొంపల్లి మండల అధ్యక్షులు సతీష్ సాగర్ జాయింట్ కన్వీనర్, శివాజీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ భారీ ర్యాలీకి మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఈటల రాజేందర్ మాట్లాడుతూ, "రాబోయే రోజుల్లో యువత కన్విక్షన్‌తో ముందుకు వచ్చి దేశ నిర్మాణంలో భాగస్వాములు కావాలన్నారు. ప్రతి భారతీయుడు జాతీయ పతాకం గౌరవం కాపాడాలి" అని పిలుపునిచ్చారు. హర్ గర్ తిరంగా వంటి కార్యక్రమాలు దేశ ఏకత్వం, జాతీయతను మరింత బలోపేతం చేస్తాయని అన్నారు. ప్రధాని మోడీ పిలుపుతో ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని నిర్వాహకులు కోరారు. ర్యాలీ అంతటా దేశభక్తి నినాదాలు, జాతీయ జెండాలు ఊపుతూ వాతావరణాన్ని దేశభక్తి రంగులతో నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షులు మల్లారెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దివాకర్, మేడ్చల్ రూరల్ జిల్లా మాజీ అధ్యక్షులు విక్రం రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి గిరి వర్ధన్ రెడ్డి, కార్పొరేటర్ శేషగిరి, జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ రెడ్డి, జెకె శేఖర్ యాదవ్, సరిత, బిజెపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళ సాధికారతపై డిగ్రీ కళాశాలలో అవగాహన



కామారెడ్డి ఆగస్టు 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది కామారెడ్డి గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో భాగంగా విద్యార్థులకు వివిధ అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది ముఖ్యంగా జెండర్ ఈక్వాలిటీ మరియు ఫైనాన్సియల్ లిట్రసి అనే అంశము పై అవగాహన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మహిళలకు సంబంధించిన వివిధ అంశాలతో కూడిన పోస్టర్ని ఆవిష్కరించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిని ఏ ప్రమీల , సూపరిండెంట్ అరుణ్ భాస్కర్ రావు గారు కళాశాల ప్రిన్సిపాల్ మరియు విద్యార్థులు జిల్లా మహిళా సాధికారత కేంద్ర సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని కవ్వాల టైగర్ రిజర్వ్‌లో భారీ వాహనాల రాకపోకలకు

మంచిర్యాల జిల్లా, ఆర్సీ తుడుం జితేందర్, (తెలంగాణ పత్రిక) ఆగస్ట్ 13:

ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్, మంచిర్యాల డీఎఫ్ఓ శివ్ఆశిష్ సింగ్ బుధవారం పచ్చజెండా ఊపి శ్రీకారం చుట్టారు. ఎమ్మెల్యేను ఈ సందర్భంగా నాయకులు, తదితరులు, సన్మానించారు. జన్నారం అటవీ డివిజన్ పరిధిలోని తపాల్‌పూర్ ఫారెస్ట్ చెక్‌పోస్ట్ వద్ద నిర్వహించిన కార్యక్రమంలో, ఎమ్మెల్యే బొజ్జు పటేల్ 16 టైర్ల లారీకి పచ్చజెండా ఊపి, రూ.150 రుసుము చెల్లించి రసీదు తీసుకున్నారు. అనంతరం అదే లారీలో కూర్చుని జన్నారం వరకు



ప్రయాణించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, అనుమతులు లభించిన నేపథ్యంలో భారీ వాహనాలను మోటారు వాహన చట్టం ప్రకారం నడపాలని సూచించారు. ప్రతిరోజు ఉదయం 6 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు మాత్రమే భారీ లారీలు నడపాలని, అలాగే వైల్డ్‌లైఫ్ యాక్ట్ ప్రకారం తక్కువ వేగంతో ప్రయాణించి వన్యప్రాణులకు హాని కలిగించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఇన్‌చార్జి ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ వి. సుష్మారావు, తాళ్లపేట డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ చెట్ల సాగరిక, ఫారెస్ట్ సెక్షన్, బీట్ ఆఫీసర్లు నహీదా పర్వీన్, రైమొద్దీన్, కృష్ణమూర్తి, పద్మజరాణి, స్థానిక ఎస్సై గొల్లపల్లి అనూష, తదితరులు, పాల్గొన్నారు.

# సేవాభావంతో లయన్స్ క్లబ్ పనిచేస్తుంది

-దిల్ సే అనే నినాదంతో ఈ ఏడు కార్యక్రమాలు
-లయన్స్ వల్లే అంతర్జాతీయ స్థాయిలో అవకాశం
- డిస్ట్రిక్ట్ గవర్నర్ లయన్ అమర్ నాథ్ రావు

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13(తెలంగాణ పత్రిక):

ఒక సాధారణ ఉపాధ్యాయుని నుండి అంతర్జాతీయ స్థాయి వేదికలో పాల్గొనే అవకాశం సిద్దిపేట లయన్స్ క్లబ్ కల్పించిందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ అమరనాథ రావు అన్నారు. సిద్దిపేట లయన్స్ క్లబ్ 53 వ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం మంగళవారం రాత్రి జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ సేవా భావనతో లయన్స్ క్లబ్ పని చేస్తోందన్నారు. ఈ సంవత్సరం వినూత్న కార్యక్రమాలతో సేవలను విస్తరించాలని నిర్ణయించినట్లు తెలిపారు. సభ్యులు సంపూర్ణ సహాయ సహకారాలు అందించాలని కోరారు. లయన్స్ క్లబ్ 210 దేశాలలోని 750 జిల్లాలలో సభ్యత్వం ఆరవ స్థానంలో, తెలంగాణలోని అన్ని విభాగాల్లో ప్రథమ స్థానంలో ఉండడం శు



భసూచకమని అన్నారు. తొమ్మిది రోజుల్లోనే తొమ్మిది నూతన క్లబ్ లను ఏర్పాటు చేశామన్నారు. దిల్ సే అనే నినాదంతో లయన్స్ క్లబ్ 320డీ ప్రస్తుత సంవత్సరం ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ సంవత్సరం రైతు దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించి రైతులను సన్మానిస్తామని చెప్పారు. నూతన సభ్యులు మరికొందరిని క్లబ్ లో చేర్పించాలని విజ్ఞప్తి చేశారు. లయన్ సూర్యా రాజ్ మాట్లాడుతూ లయన్స్ సేవలను విస్తరించి సమాజాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. నిస్వార్థ సేవతో లయన్స్ ముందుకు సాగాలన్నారు. నూతన కమిటీ అధ్యక్షునిగా వినోద్ మోదాని, ప్రధాన



కార్యదర్శిగా సత్యనారాయణ, ఆర్థిక కార్యదర్శిగా చందు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ చే ప్రమాణ స్వీకారం చేయించారు. అలాగే క్లబ్ లో నూతనంగా చేరిన పదిమంది సభ్యులను అభినందించి వారిచే ప్రమాణం చేయించారు. ఈ కార్యక్రమంలో పూర్వ డిస్ట్రిక్ట్ గవర్నర్లు గంప రమేశ్, శ్రీనివాస్, లయన్ ప్రతినిధులు ప్రవీణ్, శ్రీనివాస్ రెడ్డి, సంజయ్, శ్రీధర్, కొమురవెల్లి శేఖర్, రమేశ్, వైకుంఠం, జె జె నాథ్, జ్యోతి, జోజి, సురేష్ కుమార్, భగవాన్, రాజ బహదూర్ రెడ్డి, కాశీనాథ్, శ్రీనివాస్ రెడ్డి, నరసింహారెడ్డి, భాస్కర్ రెడ్డి, కిషోర్, వెంకటేశ్వర్ రెడ్డి, రాముని భాస్కర్, శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# పాలగోరి గ్రామాన్ని ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు పోలీస్ అధికారులపై సుమోటో కేసు నమోదు చేయాలి



-పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్

మంచిర్యాల జిల్లా, ఆర్సీ తుడుం జితేందర్, (తెలంగాణ పత్రిక) ఆగస్టు 13

కవ్వాల్ అభయారణ్యంలోని పాలగోరి గూడెం లో ఉన్న అమాయక ఆదివాసి ప్రజలకు సర్వే నెంబరు112 హక్కు పత్రం ఉన్నప్పటికీ ఆత్రం మాహాదు పట్టా భూమి కొడుకు అక్రమ్ రాజు వారసులు నివాసం ఉంటూ సాగు చేసుకుంటే... ఆ గూడెం ప్రజలపై దాడులు చేసి ఆ గూడాన్ని ఖాళీ చేయించిన ఫారెస్ట్ అధికారులు మరియు పోలీసులపై సుమోటో కేస్ నమోదు చేయాలి అని పి డి ఎస్ యు



జిల్లా కార్యదర్శి ప్రభంజనం డిమాండ్ చేశారు. మంగళవారం ఆ గ్రామాన్ని సందర్శించిన వారు మాట్లాడుతూ... ఆగస్టు 9న అమాయక ఆదివాసి ప్రజలపై విరుచుకుపడి వారి గుడిసెలను బుల్డోజర్లతో ధ్వంసం చేసి వారి వద్దనున్న 6లక్షల 50వేల రూపాయలని తస్కరించి, మరియు 70 వేల విలువచేసే సోలార్ లైట్లను ఎత్తుకొని వెళ్లారు అలాగే వారి వద్దనున్న కోళ్లను మేకలను పశువులను కోసుకొని తిన్నారు ఇది ఫారెస్ట్ అధికారులు మరియు పోలీస్ అధికారులు కలిసి చేసిన పన్నాగం ఒకవైపు



ప్రభుత్వాలు ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినం అని ప్రకటించుకుని మరోవైపున అదే ఆదివాసీలను నీడ లేకుండా చేయడం సరైన పద్ధతి కాదు అక్షరాస్యత లేనీ లోకజ్ఞానం తెలియని అమాయక ఆదివాసి ప్రజలను రోడ్డున పడి వేయడం సరైన పద్ధతి కాదు కాబట్టి వారి వద్ద నుండి తీసుకున్నటువంటి డబ్బులను, సెల్ఫోన్ లను వారికి తిరిగి ఇప్పించి వారి ఇళ్ళను ధ్వంసం చేసిన ఫారెస్ట్ అధికారులు మరియు పోలీసులపై కోర్టు సుమోటో నమోదు చేసి వారిని విధులను తొలగించాలని డిమాండ్ చేశారు.

# సనా కళాశాలలో నిషా ముక్త్ భారత్ అభియాన్ అవగాహన సదస్సు

-యువత మత్తుకు దూరంగా ఉండాలి
-మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలంటూ విద్యార్థులచే ప్రతిజ్ఞ
-మత్తు పదార్థాలు వినియోగిస్తే బంగారు భవిష్యత్తు అంధకారం
-కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి

కోదాడ : ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక)

మత్తు పదార్థాల వినియోగం వల్ల భవిష్యత్ అంధకారం అవుతుందని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. బుధవారం కోదాడ పట్టణంలోని సనా ఇంజనీరింగ్ కళాశాలలో మాదకద్రవ్యాల నిర్మూలన పట్ల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు.



మత్తుపదార్థాలు ఉపయోగించినా, రవాణా చేసిన చట్ట రిత్యా నేరమన్నారు. మత్తు పదార్థాల కేసుల్లో విద్యార్థులు ఇరుక్కుంటే మంచి భవిష్యత్తు కోల్పోయి జీవితం అంధకారం అవుతుందని తెలిపారు. కష్టపడి చదువుకొని జీవితంలో ఉన్నత



స్థానానికి చేరుకొని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలన్నారు. డ్రగ్స్ రహిత భారత దేశంగా తీర్చిదిద్దుతామంటూ మత్తుకు దూరంగా ఉండాలని డీఎస్పీ విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, అనంతగిరి ఎస్సై నవీన్ కుమార్, కళాశాల డైరెక్టర్ నవమన్, కృష్ణారావు నాగ ప్రసాద్ గోపిరెడ్డి అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓట్లుకే గుర్తుంటాము. అభివృద్ధి మాటేమిటి ?

-చినుకు పడితే చిత్తడే!
-నివాసానికి పోవాలంటే బురద పూసుకోవాల్సిందేనా!
-అధికారులను ప్రశ్నిస్తే! నిధులు లేవంటూ చేతులెత్తేస్తున్న వైనం?
-అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామ సమీపంలో వింత పరిస్థితి!

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 13 తెలంగాణ పత్రిక

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గం అన్నపురెడ్డిపల్లి మండలంలోని పెంట్లం గ్రామ సమీపంలో ఉన్న చిన్నం గోపాల్ (కరెంట్ ఎంకన్న) బజార్ నందు చినుకు పడితే చిత్తడే అన్నట్లుగా పరిస్థితులు గోచరిస్తున్నాయి. నాయకులకు మాత్రం ఓట్లకే గుర్తుంటామే తప్ప అభివృద్ధికి మాత్రం ఆమడ దూరంగా పెడుతున్నారని నివాసానికి పోవాలంటే బురదను సైతం పూసుకోవాల్సిందేనా! అన్నట్లుగా పరిస్థితులు కనిపిస్తున్నాయని అధికారులను ప్రశ్నిస్తే నిధులు లేవు అంటూ చేతులెత్తేస్తున్న పరిస్థితి పంచాయితీలోనే పుష్కలంగా ఉంటున్నాయని విమర్శలు లేకపోలేదు. చిన్నం గోపాల (కరెంట్ ఎంకన్న) బజార్ నందు సుమారు 20 మంది ఓటర్లు కలిగి ఉన్న పది కుటుంబాలు ఉన్నప్పటికీ ఏ ఒక్క అధికారి కూడా సందర్శించిన దాఖలాలు లేవని ఇందరమ్మ రాజ్యంలో అభివృద్ధి ముందుగా తీసుకుంటామని మాటలకే తప్ప



చేతలకు పనికిరావు అంటూ గ్రామస్తులు నాయకులను సైతం విమర్శిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమై నెలలు గడుస్తున్న ఇంత దుర్భర పరిస్థితి దాపరిస్తూ కాలం గడిపేస్తున్నామే తప్ప ఏ ఒక్క అధికారి సైతం సందర్శించిన దాఖలాలు లేవంటూ విమర్శిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే గ్రావుల మరమ్మత్తులతో పాటు వరద నీరు బయటకు తరలించే విధంగా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుకుంటున్నారు

# అదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ కావాలి

**-ఎన్హెచ్ఆర్సి జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ డిమాండ్**

**తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 13 :-**

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలంలో బుధవారం రోజునా అదిలాబాద్ జిల్లాకు యూనివర్సిటీ ఏర్పాటు చేయాలని గళమెత్తుతూ ఎన్హెచ్ఆర్సి జిల్లా వైస్ చైర్మన్ రాథోడ్ సందీప్ ఆధ్వర్యంలో విశేష సమావేశం జరిగింది. అనంతరం నేరడిగొండ మండల ఎమ్మార్వో సయ్యద్ అబ్దుల్ కలీం కి వినతిపత్రం అందజేసి, యూనివర్సిటీ ఏర్పాటు అత్యవసరమని కోరారు. ఈ సందర్భంగా రాథోడ్ సందీప్ గారు మాట్లాడుతూ – "మా అదిలాబాద్ జిల్లాలో



యూనివర్సిటీ లేకపోవడం వలన విద్యార్థులు ఉన్నత విద్య కోసం దూర ప్రాంతాలకు వెళ్లి ఆర్థిక, భద్రతా, వసతి సమస్యలను ఎదుర్కొంటున్నారు. పలువురు విద్యార్థులు చదువును మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. జిల్లాలో యూనివర్సిటీ ఏర్పాటు జరిగితే నాణ్యమైన విద్య అందించబడటమే కాకుండా, స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయి, జిల్లా అభివృద్ధి వేగవంతమవుతుంది. కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమంలో నేరడిగొండ మండల చైర్మన్ నర్సింగ్ దాస్, వైస్ చైర్మన్ సతీష్, కోఆర్డినేటర్ కృష్ణ పాల్గొన్నారు. అలాగే పెద్ద ఎత్తున హాజరైన యువతలో సాబ్లే సంతోష్ సింగ్ , వినీష్, ప్రశాంత్, జె. రాజు, కృష్ణ, సతీష్, మహేందర్, మైపాల్, ఆర్. రాజు, పవన్, పోశెట్టి తదితరులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి ఐక్యంగా పోరాడుదాం

**-డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా అందరం భాగస్వామ్యం అవుదాం**

**-డ్రగ్ మహమ్మరిని నిర్మూలిదం భావితరాలకు మంచి భవిష్యత్తుని అందిద్దాం**

**-వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్**

**తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:**

నాషా ముక్త్ భారత్ అభియాన్-2025లో భాగంగా మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ కార్యక్రమం వనపర్తి జిల్లా పోలీసుకార్యాలయంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ హాజరై అధికారులు, సిబ్బందితో కలిసి మాదకద్రవ్యాల దుర్వినియోగానికి వ్యతిరేకంగా సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గంజాయి నిర్మూలన, డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా తీసుకుంటున్న చర్యలలో భాగంగా మాదకద్రవ్య దుర్వినియోగం యొక్క దుష్ప్రభావాల గురించి విస్తృత అవగాహన కల్పించే లక్ష్యంతో దేశవ్యాప్తంగా నాషా ముక్త్ భారత్ అభియాన్



(ఎన్ఎంబిఎ)ను అమలు చేస్తోందని అన్నారు. ఈ అవగాహన ప్రచారం యొక్క 5వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని వనపర్తి జిల్లా పరిధిలో మాదకద్రవ్య దుర్వినియోగానికి వ్యతిరేకంగా పోలీస్ అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, యువత, మహిళలు, ఉద్యోగులు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని చేయాలనే ముఖ్య ఉద్దేశ్యంతో సామూహిక ప్రతిజ్ఞను నిర్వహించడం జరుగుతుంది అన్నారు. వనపర్తి జిల్లా పరిధిలో గంజాయి అక్రమ రవాణా సరఫరా సాగుచేసిన చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని కేసులు నమోదు చేసి, షీట్స్ ఓపెన్ చేసి పీడియాట్ అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం ద్వారా మాదకద్రవ్య దుర్వినియోగం లేని సమాజాన్ని నిర్మించడానికి మన ఐక్య నిబద్ధతకు శక్తివంతమైన చిహ్నంగా ఉపయోగపడుతుంది అన్నారు. ఎస్పీ పోలీసు అధికారులు సిబ్బందితో కలిసి మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నేను మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని, నేను డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని, నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అదనపు ఎస్పీ, వీరారెడ్డి, జిల్లా పోలీస్ కార్యాలయం ఏవో, సునందన, రిజర్వ్ ఇన్స్పెక్టర్లు, అప్పలనాయుడు, శ్రీనివాస్, డిసిఆర్బి ఎస్సై, తిరుపతిరెడ్డి, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై, రామేశ్వర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి
# పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్







**-ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్.**

**-గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి.**

**-బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు .**

**-అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు.**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి బాబు రావు ఆగస్టు 13**

సంగారెడ్డి జిల్లా భారీ వర్షాలు వరద ప్రవాహాల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలి: పి ప్రావిణ్య జిల్లా కలెక్టర్ ఎస్పీ పరితోష్ పంకజ్ తో కలిసి వరద ప్రభావ ప్రాంతాల పరిశీలన చేసిన కలెక్టర్.గర్భిణీ స్త్రీలను ముందుగానే సమీప ఆసుపత్రులకు తరలించాలి. బ్రిడ్జిలు వాగులు వంకల వద్దకు ప్రజలు వెళ్ళరాదు . అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలు బయటకు రావద్దు.కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 276155 జిల్లాలో గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల వాగులు వంకలు పొంగి పొర్లు తున్నాయని ఈ వరదల పట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. జిల్లా ఎస్పీ పరి తోష్ పంకజ్ తో కలిసి కలెక్టర్ బుధవారం జహీరాబాద్ నుండి బూచినెల్లి గ్రామం వెళ్లే మార్గంలో ఉన్న బ్రిడ్జిని కలెక్టర్ పరిశీలించారు. నారింజ వాగు నుండి వచ్చే వరదను ఎస్పీతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నీటిపారుదల శాఖ అధికారులు, నారింజవాగు పరివాహక ప్రాంతం వివరాలను తెలిపే మ్యాపు ద్వారా కలెక్టర్కు వరద ఉధృతిని వివరించారు. భారీ వర్షాల కారణంగా జహీరాబాద్ న్యాల్కల్ తదితర ప్రాంతాల్లో నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో ఆయా ప్రాంతాలలో స్థానిక పరిస్థితులను కలెక్టర్ ఎస్పీలు సమీక్షించారు భారీ వర్షాలు ఈదురుగాలును వరద ప్రవాహాల సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ తెలిపారు. ముఖ్యంగా నదులు ,వాగులు ,చెరువులు, కల్వర్టులు, బ్రిడ్జ్ ల వద్దకు ప్రజలు వెళ్లకూడదని హెచ్చరించారు. అత్యవసర పరిస్థితులలో తప్ప , ప్రయాణాలు చేయకూడదని సూచించారు . అన్ని శాఖల అధికారులు సిబ్బంది, తమ కార్యస్థానాలలో అందుబాటులో ఉండి ప్రజలకు తక్షణ సహాయక చర్యలు అందించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు , గాలులు ఎక్కువగా ఉన్న సమయంలో విద్యుత్ స్తంభాలు వైర్లు ట్రాన్స్ఫార్మర్లు తాకరాదని కరెంటు ప్రమాదాల నుండి రక్షణ కోసం అందరూ సరైన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారుఈ సందర్భంగా కలెక్టర్ ఎస్పీలు న్యాల్కల్ మండలం నారింజ వాగుకు వర్షానికి వచ్చే వరదను కలెక్టర్ ఎస్పీలు పరిశీలించారు. నారింజ ప్రాజెక్టు నీటి సామర్థ్యం ఎంత ఉంది అని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు వాగు దగ్గరికి ఎవరు రాకుండా చర్యలు తీసుకోవాలని నేటిపారుదల శాఖ అధికారులకు ఆదేశించారు.వాగు కు వరద ఏ ప్రాంతాల నుండి వస్తుంది వరద ఉధృతి ఎంత ఉండొచ్చు అనే విషయాలను నీటిపారుదల శాఖ అధికారులు నరింజ వాగు ప్రవహించే ఏరియా ను మ్యాపు ద్వారా వివరించారుఈ సందర్భంగా మండలంలోని రాయిపల్లి గ్రామ శివారులోని జాతీయ రహదారి బ్రిడ్జిలు జిల్లా కలెక్టర్ ఎస్పీలు నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి పరిశీలించారు వర్షాల కారణంగా ఎక్కడైనా అడ్డంకులు రహదారిలో దెబ్బతినే ప్రమాదం ఉంటే వెంటనే సమాచారం అందించాలని సూచించారు.భారీ వర్షాలు దృష్ట్యా కలెక్టరేట్ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇలాంటి అత్యవసర పరిస్థితులు తలెత్తిన వర్షాల వల్ల ఇబ్బందులు కలిగిన వరద పరిస్థితిలో ఉంటే వెంటనే కలెక్టరేట్లోని కంట్రోల్ రూమ్ నెంబర్ 08455 - 276155 కు ఫోన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలకు సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య , బూచి నెల్లి అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించారు. గ్రామంలో గర్భిణీ స్త్రీలను గుర్తించి వర్షాల కారణంగా అనుకోని అత్యవసర పరిస్థితులు తలెత్తకుండా ముందుగానే వారిని సమీప ఆసుపత్రులకు తరలించాల్సిందిగా ఆరోగ్య సిబ్బందికి సూచించారు. ఈ సందర్భముగా జహీరాబాద్ ఆర్డీఓ రాం రెడ్డి , తహసీల్దార్ దశరథ్ ,నీటి పారుదల శాఖ అధికారులు ,రెవెన్యూ అధికారులు ,పంచాయతీరాజ్ అధికారులు వెంట ఉన్నారు.

# ఘనంగా మాదకద్రవ్యాల నిర్మూలన దినోత్సవం

**-ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్**

**దేవరుప్పుల, ఆగష్టు 13 (తెలంగాణ పత్రిక):**



మాదకద్రవ్యాల విషయంలో విద్యార్థులు జాగ్రత్తగా ఉండాలని దేవరుప్పుల ప్రభుత్వ కళాశాల ప్రిన్సిపాల్ కొలిపాక భాస్కర్ అన్నారు. మండల కేంద్రంలోని స్థానిక ప్రభుత్వ కళాశాలలో బుధవారం జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై విద్యార్థులచే ఆయన ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ చుట్టూ ప్రక్కల వారు ఎవరైనా మాదక ద్రవ్యాలు వాడుతున్నట్లు తెలిసినచో పోలీసులకు సమాచారం ఇచ్చి వారి భవిష్యత్తును కాపాడాలన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జినుగ అరుణాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండి ఆరోగ్యవంతమైన సమాజాన్ని నిర్మించాలన్నారు. కార్యక్రమంలో అధ్యాపకులు పి.రాధిక, చైతన్య, హరిత కుమారి, రెహమున్నీసా, సాలెహభాను, నరేష్, సైదులు, అనురాధ, వెంకటేశ్వర్లు, రవీందర్, శ్రీకాంత్, ఉదయ్ కుమార్, రాపోలు శ్రీనివాస్, భవాని తదితరులు పాల్గొన్నారు.

# కొడకండ్లలో కలెక్టర్ విస్తృత పర్యటన

**-వర్షాల నేపథ్యంలో అలర్ట్**

**- కలెక్టర్ రిజ్వాన్ బాషా**

**పాలకుర్తి,కొడకండ్ల (తెలంగాణ పత్రిక)ప్రతినిధి పున్నం సారయ్య :**



జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ బుధవారం కొడకండ్ల మండలంలో విస్తృత పర్యటన నిర్వహించారు. వర్షాల కారణంగా ముందస్తు చర్యలు, ఎరువుల సరఫరా, వైద్య సదుపాయాలు, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు తదితర అంశాలను స్వయంగా పరిశీలించారు.మొదట రామారం చెరువును సందర్శించిన కలెక్టర్, భారీ వర్షాలు కురిసి చెరువు నిండినపుడు చేపట్టాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలకు సూచనలు ఇచ్చారు. అనంతరం మండలంలోని పలు ఫర్టిలైజర్ షాపులు, పిఎసిఎస్ లను తనిఖీ చేసి, అమ్మకాల రిజిస్టర్లు, స్టాక్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతుల భూస్వామ్యానికి అనుగుణంగా మాత్రమే యూరియా అమ్మాలని, అవసరానికి మించి విక్రయించి కొరత సృష్టించవద్దని అధికారులను హెచ్చరించారు. జిల్లాలో సాగుకు సరిపడా యూరియా ఉంది. ప్రతి అమ్మకం వివరాలు పక్కాగా రికార్డు చేయాలి అని కలెక్టర్ ఆదేశించారు.తరువాత పీహెచ్సీని సందర్శించి అటెండెన్స్ రిజిస్టర్, మందుల నిల్వలను పరిశీలించారు. వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నివారణలో అలర్ట్గా పనిచేయాలని వైద్యాధికారులకు సూచించారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ ప్రదేశాలను పరిశీలించిన కలెక్టర్, లబ్ధిదారులతో మాట్లాడి ఇసుక, మోరం, కంకర తదితర నిర్మాణ సామగ్రి సమస్యలు ఉన్నాయా అని తెలుసుకున్నారు. దరల సమస్యలు ఎదురైతే వెంటనే అధికారులకు తెలియజేయండి అని సూచించారు.చివరగా లింగాలఘనపూర్ మండలంలోని కుందారం వంతెన పనులను పరిశీలించిన కలెక్టర్, భారీ వాహనాల రాకపోకలకు అనుకూలంగా పనులు పూర్తి చేయాలని సూచించారు.ఈ పర్యటనలో రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్, వ్యవసాయ, వైద్య తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# తొర్రూరులో టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నప్రసాదం

**-బోనాల పండుగ ఉత్సాహం**

**-భక్తులతో కళకళలాడిన ముత్యాలమ్మ గుడి**



**తొర్రూరు,(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :**

బోనాల పండుగ సందర్భంగా భక్తులకు అన్నప్రసాదం వితరణ ఘనంగా నిర్వహించారు. టీచర్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం అన్నారం రోడ్డులోని ముత్యాలమ్మ గుడి వద్ద కార్యక్రమం జరిగింది నిర్వహించారు.క్లబ్ అధ్యక్షుడు ఎద్దు వెంకన్న మాట్లాడుతూ...బోనాల పండుగ సందర్భంగా అన్నప్రసాదం వితరణ చేయడం గత ఐదు ఏళ్లుగా మా క్లబ్ ఆనవాయితీగా కొనసాగిస్తోంది. సేవే మార్గం .. సేవే లక్ష్యంగా మా టీచర్స్ క్లబ్ పని చేస్తుంది అని తెలిపారు.పూర్వ అధ్యక్షుడు చింతల సురేష్ మాట్లాడుతూ..ఆషాఢ, శ్రావణ మాసాలలో బోనాల పండుగ జరపడం వల్ల అమ్మవారు ప్రజలను అంటువ్యాధుల నుండి కాపాడుతారని భక్తుల నమ్మకం. ఈ సాంప్రదాయం తరతరాలుగా కొనసాగుతోంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇల్లందుల శ్రీనివాస్, కోశాధికారి తోట రమేష్, క్లబ్ డైరెక్టర్ చింత రామయ్య పాల్గొన్నారు.

# పత్రికా విలేకరులకు హృదయ-శ్వాస పునరుద్ధరణ అవగాహన శిక్షణ

**-జిల్లా ప్రజా సంబంధాల అధికారి సీతారాం నాయక్**

**తెలంగాణ పత్రిక వనపర్తి ప్రతినిధి ఆగస్టు 13:**





వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో పత్రికా విలేకరులకు సి.పి.ఆర్. (హృదయ-శ్వాస పునరుద్ధరణ) పై అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణలో స్పృహ కోల్పోయి శ్వాస ఆగిపోయిన వ్యక్తి వద్ద గుండెపై నిమిషానికి 100 - 120 ఒత్తిళ్లు చేయాలని, ప్రతి 30 ఒత్తిళ్ల తర్వాత రెండు సార్లు శ్వాస అందించాలి అని వివరించారు. శ్వాస పల్స్ రాకపోతే 108 అత్యవసర వాహనం వచ్చే వరకు ఈ ప్రక్రియ కొనసాగించాలని సూచించారు. ఈ విధానం గుండె నుండి మెదడుకు రక్తప్రసరణ పునరుద్ధరించి ప్రాణాలను రక్షించే అవకాశాన్ని పెంచుతుందని తెలిపారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను జిల్లాలోని వివిధ మండలాల్లో ప్రజలకు చేరవేయడంలో పత్రికా విలేకరులు తమ వృత్తి ద్వారా సహకరించాలని జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా సంబంధాల అధికారి సీతారాం నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.అల్లే శ్రీనివాసులు, జిల్లా ఎన్సిడి ప్రోగ్రాం అధికారి డా.రామచంద్ర రావు, నోడల్ అధికారి డా.రియ, జిల్లా సి.పి.ఆర్. ఇన్స్పెక్టర్ డా.మంజుల, వనపర్తి జిల్లా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మండల స్థాయి టిఎల్ఎం మేళ

(తెలంగాణ పత్రిక రేగోడు ఆగస్టు 13)



మండలంలోని రెండు కాంప్లెక్స్ ల సముదాయ ఉన్నంత పాఠశాల ప్రాథమిక పాఠశాల ల ఉపాధ్యాయులు పాల్గొని ఈ టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ను ప్రిపేర్ చేసుకుని రావడం జరిగింది ఉపాధ్యాయులు తయారుచేసిన టి ఎల్ ఎం కాబట్టి ఉపాధ్యాయులే టి ఎల్ ఎం గురించి వివరించడం జరిగింది ఈ టి ఎల్ ఎం మేళ లో పాల్గొన్న పాఠశాలల నుండి మంచిగా ప్రిపేర్ చేసిన పాఠశాల ల ను గుర్తించి జిల్లాకు పంపించడం జరుగుతుందన్నారు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధనో పకరాలను తయారుచేసిన ఉపాధ్యాయులందరికీ మండల విద్యాధికారి గురునాథ్ అభినందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి గుర్నాథ్ , రేగోడు ఉన్నంత పాఠశాల ప్రధానో ఉపాధ్యాయురాలు సుశీల, గజ్వాడ ఉన్నంత పాఠశాల ప్రధానో ఉపాధ్యాయులు శ్రీ ప్రేమ్ ప్రసాద్, ఆయా పాఠశాల ల ఉపాధ్యాయులు ఎం ఆర్ సి కార్యాలయ0 సిబ్బంది పాల్గొన్నారు.

# మౌలిక సదుపాయాల బాటలో దుండిగల్

-ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, శ్రీధర్ బాబు నిర్ణయానికి హర్షం వ్యక్తం చేసిన హన్మంత్ రెడ్డి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్ :

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ కి మౌలిక సదుపాయాల కోసం 78 కోట్ల 34 లక్షలు నిధులు కేటాయించడం పై హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, ఇంచార్జ్ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన నియోజకవర్గ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ దుండిగల్ మున్సిపాలిటీ గత కొన్ని సంవత్సరాలుగా అభివృద్ధి నోచుకోని విధంగా బి ఆర్ ఎస్ పార్టీ పరిపాలించిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక సంక్షేమ పథకాలు అందజేస్తుందని అన్నారు. నియోజకవర్గంలోని దుందిగల్ మున్సిపాలిటీలో ప్రతి బస్తిలకి మౌలిక సదుపాయాలకు నిధులు మంజూరవటం దుండిగల్ మున్సిపాలిటీ ప్రజలకు ఒక గొప్ప వరం అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్ గిరి గ్రంధాలయ చైర్మన్ బొంగునూరు శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచ్ మైసి గారి శ్రీనివాస్, గాగిలాపూర్ మాజీ సర్పంచ్ బాల్ రాజ్, శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముత్యం రెడ్డి, జక్కుల మల్లేష్ యాదవ్, సాదు యాదవ్, కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# గడ్డిమందు తాగి న యువకుడు మృతి

కామారెడ్డి ,ఆగస్టు 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మూడు రోజుల క్రితం గడ్డిమందు తాగిన ఓ యువకుడు చికిత్స పొందుతూ మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి కామారెడ్డి జిల్లా రామా రెడ్డి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన పోగుల నాగరాజు (31) ఆర్థిక ఇబ్బందులతో సతమతమయ్యాడు. మనస్థాపంతో మూడు రోజుల క్రితం ఇంట్లో ఉన్న గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. గమనించిన కుటుంబ సభ్యులు అతడిని వెంటనే జిల్లా ఆస్పత్రి కి తరలించారు. అక్కడ చికిత్స పొందుతున్న నాగరాజు బుధవారం మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి

-లంగర్ హౌస్ మూసి ప్రాంతం పరిశీలన ...

-కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ 040 23202813, 7416687878

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్13తెలంగాణ పత్రిక :



భారీ వర్షాల నేపథ్యంలో లోతట్టు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి ఏర్పాటుచేసిన బృందాలకు సూచించారు. బుధవారం లంగర్ హౌస్ లోని బాపు ఘాట్ వద్ద మూసీ నదిని అదనపు కలెక్టర్ జి. ముకుంద రెడ్డి తో కలిసి వరద ఉధృతిని ఆమె పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగరంలో లోతట్టు ప్రాంతాలతో పాటు మూసి పరివాహక ప్రాంత ప్రజలను బృందాలు ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని అలాగే జిహెచ్ఎంసి, హైడ్రా, పోలీస్ అధికారులతో కలిసి పని చేయాలని ఆమె సూచించారు. నగరంలో ఎక్కడైనా సమస్యలు ఉన్నట్లయితే కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్లు 040 23202813, 7416687878 కి కాల్ చేసి సమస్యలను తెలియచేసి అధికారులతో నివృత్తి చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో రామకృష్ణ, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన నాషా ముక్త్ భారత్ అభియాన్

-జిల్లా పోలీస్ కార్యాలయంలో మాదకద్రవ్యాల నిరోధిక ప్రతిజ్ఞ

-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు

వెల్దుర్తిమండలప్రతినిధిఆగస్టు13(తెలంగాణ పత్రిక):





మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మత్తు పదార్థాల రహిత సమాజాన్ని నిర్మించేందుకు భారత ప్రభుత్వం చేపట్టిన నాషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా బుధవారంజిల్లాఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆధ్వర్యంలో మాదక ద్రవ్యల నిరోధక ప్రతిజ్ఞ... మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశీలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, ఏఆర్ డియస్పి రంగా నాయక్,డి సి ఆర్ బి ఇన్స్పెక్టర్ మధు సుధన్ గౌడ్, ఎస్బి ఇన్స్పెక్టర్ ఎస్. సందీప్ రెడ్డి, ఆర్ఐ లు రామకృష్ణ , శైలందర్,ఏవో శ్రీమతి మణి, సిబ్బంది పాల్గొన్నారు.

# గోల్కొండ కోటలో ఘనంగా స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లు







-ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు

-అధికారులకు దిశా నిర్దేశం...

-అన్ని మౌలిక వసతులు కల్పించాలి..

సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్13తెలంగాణ పత్రిక :

స్వతంత్ర దినోత్సవ ఏర్పాట్లు ఘనంగా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారులను ఆదేశించారు.బుధవారం గోల్కొండ కోట ను సందర్శించి వివిధ శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన ఏర్పాట్లను ఉన్నత అధికారులతో కలిసి ఆయన సమీక్షించారు.చారిత్రక గోల్కొండ కోటలో రాష్ట్ర ముఖ్యమంత్రి చే జాతీయ జెండా ఆవిష్కరణ, పోలీసుల గౌరవ వందనం అలాగే అభివృద్ధి సంక్షేమ పథకాల సందేశం తదితరాంశాలపై సమీక్షించి వేడుకల తుది ఏర్పాట్లను ఉన్నత అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. అతిథులకు ఎక్కడ కూడా ఇబ్బందులు అసౌకర్యం కలగకుండా వేడుకలు అత్యంత ఘనంగా, గౌరవప్రదంగా నిర్వహించబడాలని, ముఖ్యంగా ప్రోటోకాల్, భద్రత, ప్రజల సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ప్రతిభావంతమైన పోలీసు సిబ్బందికి పతకాలు ప్రదానం చేసే కార్యక్రమం,గార్డ్ ఆఫ్ ఆనర్, మార్చ్ పాస్ట్ తీరును సమీక్షించారు. వాతావరణ సూచనల ప్రకారం వర్షాల నేపథ్యంలోఅదిశగా ప్రాధాన్యత ఇవ్వాలని,వాటర్ప్రూఫ్ షెడ్లు,మెడికల్ క్యాంపులు,గ్యాలరీలు,సీటింగ్ కెపాసిటీ, బారికెట్స్ అలాగే వాటర్ప్రూఫ్ జనరేటర్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్స్,ఎల్ఈడీ స్క్రీన్ల ఏర్పాట్ల పై సంబంధిత అధికారులరు సీఎస్ కి వివరించారు.ముఖ్యంగా ప్రోటోకాల్ తప్పక పాటించాలని, ట్రాఫిక్ నియంత్రణ, పార్కింగ్ సౌకర్యాలు,ఈ ప్రాంతంలోప్రజలు సులభంగా రాకపోకలు సాగించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వేడుకల సందర్భంగా నిరంతర విద్యుత్ సరఫరా, త్రాగునీటి అందుబాటు,పారి శు ద్ధ్యం,వైద్య సిబ్బంది,ఫస్ట్ ఎయిడ్ సదుపాయాలు అందుబాటులో ఉండాలని సంబంధిత శాఖలకు ఆదేశించారు. విద్యుత్,జీహెచ్ఎంసీ, హెచ్ఎండీఏ, రెవెన్యూ, వైద్య మరియు ఆరోగ్య శాఖల అధికారులు తమ ఏర్పాట్లు పూర్తయ్యాయని నివేదించారు. వేడుకలు ఎటువంటి అంతరాయం లేకుండా విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో కలిసి పనిచేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ రఘునందన్రావు, అడిషనల్ సీపీ విక్రమ్ సింగ్ మాన్, డిజిపి డాక్టర్ జితేందర్,జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, ఐఅండ్పిఆర్ కమిషనర్ సి.హెచ్ ప్రియాంక, అదనపు డీజీపీ శ్రీ మహేష్ భగవత్, అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్,అదనపు పోలీస్ కమిషనర్ (లా -ఆర్డర్) వి.ఎస్.మాన్,డిజి ప్రిజన్స్ సౌమ్య మిశ్రా,డిజి ఫైర్ సర్వీసెస్ నాగిరెడ్డి,ప్రోటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి,జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి, విద్యుత్, జిహెచ్ఎంసి, ప్రోటోకాల్, రెవెన్యూ, హెచ్ఎండిఏ,సీనియర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు..

# విద్యార్థులు మాదకద్రవ్యాలకు అలవాటు పడి భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు

-కామారెడ్డి జిల్లా కలెక్టర్

కామారెడ్డి,ఆగస్ట్ 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



మహిళలు, పిల్లలు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో మారక ద్రవ్య దుర్వినియోగంయొక్క దుష్ప్రభావాలగురించి, సామూహిక అవగాహన కల్పించే లక్ష్యంతో, సామాజిక న్యాయం సాధికారత శాఖ దేశవ్యాప్తంగా నషాముక్త్ భారత్ అభియాన్ ను అమలు చేస్తుంది. ప్రధానంగా ఈ ప్రచారం యొక్క ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులు, యువత , మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆగష్టు 13వ తేదీనితో 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ రోజు ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కాలేజీ కామారెడ్డి లో సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తమ భవిష్యత్ లో సక్రమమైన దారిలో నిర్మిచుకోవాలని సూచించారు. అదే విధంగా చాలా మంది యువకులు మాధక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అని మన తెలంగాణ ప్రభుత్వం మాధక ద్రవ్యాలను వినియోగం కట్టడి చేయడం కొసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. అదే విధంగా జిల్లాలో మాధక ద్రవ్యాలను వినియోగం తగ్గించడానికి జిల్లా సంక్షేమ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ , జిల్లా సంక్షేమ ఆధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంత రావు, డిగ్రీ కళాశాల విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు.

# గంభీరావుపేట మండలంలో ఇందిరా మహిళ శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాలు ప్రారంభం

-జిల్లాలో 23 కేటాయింపు

-రైతులకు ఎరువుల పంపిణీ పర్యవేక్షణ

-వ్యాపారంలో రాణించాలి స్వయం సమృద్ధి సాధించాలి

-కలెక్టర్ సందీప్ కుమార్ ఝ

గంభీరావుపేట, తెలంగాణ పత్రిక ఆగష్టు 13





ఇందిరా మహిళా శక్తి కింద ఎరువులు, ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు చేసుకునే అవకాశం పొందిన మహిళలు వ్యాపారంలోనూ రాణించాలని, స్వయం సమృద్ధి సాధించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆకాంక్షించారు. ఇందిరా మహిళా కింద గంభీరావుపేటలో శ్రీ మణికంఠ గ్రామ సమైక్య మహిళా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన ఎరువులు - విత్తనాలు దుకాణాన్ని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం మేరకు ఇందిరా మహిళ శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు, పెట్రోల్ బంక్, ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేస్తున్నామని తెలిపారు. త్వరలో ఇందిరా మహిళా శక్తి జిల్లాలోని మహిళా సంఘాల సభ్యులకు రైస్ మిల్లులు, సోలార్ ప్లాంట్లు ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటికే పలు దుకాణాలు ప్రారంభించామని వివరించారు. ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాల్లో ఎరువులు విత్తనాలు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని కోరారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అనంతరం రైతులకు ఎరువుల పంపిణీని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా దగ్గరుండి పర్యవేక్షించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని స్పష్టం చేశారు. అనవసర ప్రచారాన్ని రైతులు నమ్మవద్దని సూచించారు. జిల్లాకు సరిపడా యూరియా నిలువలు అందుబాటులో ఉన్నాయని వెల్లడించారు. కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిషెట్టి విజయ, వైస్ చైర్మన్ అంజిరెడ్డి, తహశీల్దార్ మారుతి రెడ్డి తోపాటు అధికారులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఉత్సాహంగా సాగిన తిరంగా ర్యాలీ - దేశ భక్తిని చాటుకున్న ఉపాధ్యాయులు

తెలంగాణ. పేపర్. హుస్నాబాద్ 13

ఉత్సాహంగా సాగిన తిరంగా ర్యాలీ – దేశ భక్తిని చాటుకున్న ఉపాధ్యాయులు , విద్యార్థులు, నాయకులు... దేశ రక్షణ ప్రధానమంత్రి మోదీ తోనే సురక్షితం దేశ ఐక్యతకు నిదర్శనం ఆపరేషన్ సింధూర్ విజయం దేశ సైనికుల ధైర్య సాహసాలను అవమానపరిచే విధంగా కొందరు నాయకుల ప్రవర్తన, వక్రబుద్ధి ప్రతి ఇంటిపై జాతీయ జెండాను ఎగరవేద్దాం దేశ భక్తిని చాటుదాం – బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు బైరి శంకర్ ముదిరాజ్ ఈ రోజు హుస్నాబాద్ పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ బాలుర పాఠశాల నుంచి అంబేద్కర్ చౌరస్తా వరకు హార్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా బీజేపీ హుస్నాబాద్ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్ బాబు అధ్వర్యంలో తిరంగా ర్యాలీ దేశ భక్తి నినాదాలతో మారుమోగుతూ, ఉత్సాహంగా నిర్వహించారు. ర్యాలీ మార్గ మధ్యలో జాతిపిత మహాత్మాగాంధీ గారి, భారత రత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ సిద్ధిపేట జిల్లా అధ్యక్షుడు శ్రీ బైరి శంకర్ ముదిరాజ్ హాజరై, మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివృద్ధి చెందుతుందని, ఆపరేషన్ సింధూర్ తో ఉగ్రవాదులను మట్టి కరిపించరని, ఉగ్రవాద శిబిరాలను ధ్వంసం చేశారని,






శత్రు దేశానికి వణుకు పుట్టించారని, ఈ విజయం యావత్ దేశ ప్రజలందరిని కోనియాడారు. ఒక్క వైపు మన సైనికులను ప్రపంచ స్థాయి నాయకులు ,దేశ ప్రజల మన్ననలు పొందుతుంటే, మరో వైపు దేశ విచ్చన్న శక్తులు,మన సైనికుల ధైర్య సాహసాలను అవమానపరిచే విధంగా మాట్లాడటం వారి అవివేకానికి నిదర్శనమని విమర్శించారు. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఒక్కరూ వారి ఇంటి పైనా జాతీయ జెండాను ఎగరవేసి, దేశ భక్తిని చాటుకోవాలని పిలుపునిచ్చారు. బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ధృడమైన సంకల్పం, నిర్ణయాత్మక నాయకత్వానికి సాయుధ దళాల ధైర్య సాహసాలు, దేశ ప్రజల ఉమ్మడి ఆకాంక్షలు తోడవడంతో ఆపరేషన్ సింధూర్ గొప్ప విజయం సాధించిందని తెలిపారు. మోదీ నాయకత్వంలో కొత్త సుసంపన్న, బలమైన, ఆత్మ నిర్భర భారత్ కు నిదర్శనం, ప్రతి పౌరుడికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామి, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గోళ్లపెల్లి వీరాచారి, బీజేపీ జిల్లా కౌన్సిల్ మెంబర్ కర్ణకంటి నరేష్, పట్టణ ఉపాధ్యక్షులు బోడిగే వెంకటేష్, వేల్పుల నాగార్జున్, కాదాసు దీపికా, ప్రధాన కార్యదర్శులు గాదాసు రాంప్రసాద్, పోలోజు రాజేందర్ చారీ, కార్యదర్శులు వడ్డేపల్లి లక్ష్మయ్య, బొప్పిశెట్టి సాయికుమార్, బీజేపీ సీనియర్ నాయకులు వేముల దేవేందర్ రెడ్డి, బొనగిరి రవి, తోట సమ్మయ్య, వరియోగుల అనంతస్వామి, వెల్దండి సంతోష్, బొల్లి శ్రీనివాస్, జంగపల్లి శ్రీనివాస్, ఆశాడపు శ్రీనివాస్,నారోజు నరేష్, మౌటే అయిలయ్య, చిరం రాజయ్య, రాకేష్ రెడ్డి, లకవాత్ శారద, రైనా నాయక్, అనిల్ నాయక్, బూత్ అధ్యక్షులు పోగుల శేఖర్, బొనగిరి రాజేష్, నెరేళ్ల రమేష్, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ అవయవదాన దినోత్సవాన్ని ఘనంగా జరిపిన రోటరీ క్లబ్

కామారెడ్డి టౌన్, ఆగస్ట్ 13 ( తెలంగాణ పత్రిక )

రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో విఆర్కె జూనియర్ కళాశాలలో ప్రపంచ అవయవదాన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యూరాలజిస్ట్ డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అవయవ దానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు దీనిపైన పూర్తి అవగాహన పెంపొందించుకొని అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అవయవ దానం పైన




అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు అవయవాలు కావాల్సిన వారి సంఖ్య పెరిగిపోవడం చాలా బాధాకరమని అవయవదానం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో చాల తక్కువగా ఉందని అన్నారు దీనిపైన మరింతగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అవయవ దానం చేసిన వారి కుటుంబాలను ప్రభుత్వం గౌరవించి ఆర్థికంగా సహకారాన్ని అందజేస్తే మరింత మంది అవయవదానం చేయడానికి ముందుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్, కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి వెంకటరమణ,రోటేరీయన్స్ సుధాకర్,సంతోష్,నవీన్, ప్రిన్సిపాల్ శంకర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# రైస్ గ్రాండ్ రెస్టారెంట్లో మరోసారి కుళ్లిపోయిన బిర్యాని

-రెస్టారెంట్ లో కుళ్ళిపోయిన బిర్యాని పెడుతున్న అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదు

-కొత్తగూడెం జిల్లాలో ఆహారతానిఖీ ఎక్కడ ?

-కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు

-జిల్లా లో జాడ లేని ఆహార తనిఖీ అధికారులు

-ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న గ్రాండ్ రైస్ హోటల్ నిర్వాహకులు

-ఎటువంటి అనుమతులు లేని ఈ రెస్టారెంట్ కి అండగా నిలిచేది ఎవరు ?

భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి ఆగస్టు 13 తెలంగాణ పత్రిక

కొత్తగూడెం : భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రైస్ గ్రాండ్ హోటల్ మాయాజాలం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న హోటల్ నిర్వాహకులు. రోజు రోజుకి కలుషిత మైన ఆహారం పెడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న వైనం ఎన్నిసార్లు ఈ సంఘటన జరిగిన పట్టించుకోని ఆహార తనిఖీ అధికారులు .అసలు భద్రాద్రి జిల్లాలో ఆహారతానిఖీకి అధికారులు లేకపోవడం రెస్టారెంట్లకు ఆడిందే ఆట పాడిందే పాటగా మూడు పువ్వులు ఆరుకాయలుగా వారి వ్యాపారాలు కొనసాగుతున్నవి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏజెన్సీకి ఆయువుపట్టు ఏజెన్సీలో రోడ్లు ఆక్రమించి నిర్వహిస్తున్న హోటల్స్ పై అధికారుల చర్యలేవి. అడిగితే ప్రశ్నించే వ్యక్తులపై తిరుగుబాటు చేస్తున్న హోటల్ నిర్వాహకులు , కలుషితమైన ఆహారం పెడుతూ ప్రజలను ఇబ్బందులు గురి చేస్తున్నారు మంగళవారం రోజు



పాల్వంచకు చెందిన ముగ్గురు స్నేహితులు రైస్ గ్రాండ్ హోటల్లో బిర్యాని రుచికరంగా ఉంటుందని తినడానికి వచ్చిన వారికి చేదు అనుభవం ఎదురయింది .కుళ్ళిపోయిన బిర్యానీ పెట్టారు. ఇదేమిటని ప్రశ్నించగా మీరు ఎవరికి చెప్పవద్దు అంటూ బేర సారాలకు దిగుతూ పది వేలు లేదా ఇరవై వేలు ఇస్తామని బిర్యాని తిన్న వ్యక్తులతోటి బ్యారసారాలు ఆడినట్టు బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తెలియజేస్తున్నారు. ఈ సంఘటనతో బిర్యాని ప్రియులు ఉలిక్కి పడ్డారు మూడు నెలల క్రితం జరిగిన సంఘటన మరువకముందే అదే హోటల్లో మరో సంఘటన చోటుచేసుకుంది బిర్యాని ప్రియులు విసిగెత్తిపోతున్నారు. మున్సిపాలిటీ అధికారులు కానీ కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఇటువంటి సంఘటనలు పునరావృతం అవుతున్నాయని అనుమతులు లేని ఇటువంటి రెస్టారెంట్లను మూసివేయాల్సిందిగా పలు ప్రజలు కోరుతున్నారు వీరికి అండగా కొందరు రాజకీయ నాయకులు ఉండి వారికి ఎటువంటి అవసరం ఉన్న అవసరాలు తీరుస్తూ ఇటువంటి అక్రమ రెస్టారెంట్ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారు ఇప్పటికైనా వారు మేల్కొని అనుమతులు లేని రెస్టారెంట్లకు వత్తాసు పలకకుండా ప్రజలకు అండదండలుగా నిలవాలని కోరుతున్నారు. ఈ సందర్భంగా



బాధితులు మాట్లాడుతూ, ఇదేమిటని ప్రశ్నించినందుకు మమ్ములను బెదిరిస్తున్నారు మంగళవారం రోజు జరిగిన సంఘటన హాస్పిటల్ లో ఉండటం వలన మేము బుధవారం రెస్టారెంట్లు వచ్చి అందరికీ పత్రిక సమూహంగా తెలియజేస్తున్నాము. ఫుడ్ ఇన్స్పెక్టర్ కి మంగళవారమే మేము తెలియజేసినప్పటికీ వారు బుధవారం రావడం ఏంటో అర్థం కాని పరిస్థితి ఉంది. మంగళవారమే వస్తే ఫుడ్డు పాయిజన్ ఏ విధంగా అయిందో వాళ్లు పరిశీలించేవారు మరి బుధవారం రావడం లో ఆంతర్యం ఏమిటో అర్థం కాని పరిస్థితి ఇటువంటి అక్రమ రెస్టారెంట్లకు అండగా నిలుస్తున్నారని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. రెస్టారెంట్ కి వెళ్ళిన ముగ్గురిలో ఒక అతను గవర్నమెంట్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్నారు. గవర్నమెంట్ వారు ఫుడ్ పాయిజన్ అని రిపోర్ట్ ఇవ్వడం జరిగింది. ఈ అంశమై బాధితులు కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగింది.

# పాఠశాలలో కామారెడ్డి ఎమ్మెల్యే ఆకస్మిక తనిఖీ

-ఉపాధ్యాయులపై ఆగ్రహం

కామారెడ్డి ,ఆగస్టు 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంలో విద్యార్థులకు కోడిగుడ్లను సక్రమంగా ఇవ్వకపోవడంపై కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణా రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం రామారెడ్డి మండలం మద్దికుంట, రెడ్డి పేట పాఠశాలల్లో ఆయన ఆకస్మిక తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులకు వారానికి కేవలం ఒకే కోడిగుడ్డు ఇస్తున్నారని ఆయన దృష్టికి రావడంతో మధ్యాహ్న భోజన ఏజెన్సీల తో పాటు ప్రధానోపాధ్యాయులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంఈవోతో ఫోన్ లో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. పిల్లలకు పౌష్టిక ఆహార లోపం రావద్దనే ఉద్దేశ్యంతో వారానికి 3 సార్లు కోడి గుడ్లు పెట్టాలనే నిబంధనలు ఉన్నప్పటికీ బిల్లులను సాకుగా చూపి గుడ్లు ఇవ్వకపోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ఇలాంటివి పునరావృతం అయితే చర్యలు తప్పవని హెచ్చరించారు.



# సుప్రీంకోర్టు సంచలన తీర్పు





సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్13తెలంగాణ పత్రిక :

ప్రొఫెసర్ కోదండ రామ్,అమీర్ అలీ ఖాన్ ఎమ్మెల్సీల నియామకం రద్దు... గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా ఎన్నికైన కోదండ రామ్,అలీఖాన్ తాజా నామినేషన్లు తమ తుది తీర్పుకు లోబడే ఉంటాయన్న సుప్రీం కోర్టు.తమ అభ్యర్థిత్వాన్ని గవర్నర్ తిరస్కరించడాన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టు ను ఆశ్రయించిన దాసోజు శ్రవణ్, సత్యనారాయణ.తదుపరి విచారణ సెప్టెంబర్ 17 కు వాయిదా వేసింది..

## ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులని ఎత్తివేయాలి

-పి డి ఎస్ యు జిల్లా కార్యదర్శి ప్రభంజనం.

(తెలంగాణ పత్రిక) జిల్లా, ఆర్సి తుడుం జితేందర్, ఆగస్టు 13:



పాలగోరిల వద్ద ఆదివాసీలపై పెట్టిన అక్రమ కేసులని ఎత్తివేయాలని ఎమ్మెల్యే గారికి పి డి ఎస్ యు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.

ఈ సందర్భంగా ప్రభంజనం మాట్లాడుతూ....కవ్వాల్ అభయారణ్యంలోని కవ్వాల్ పాలగోరిల వద్ద అమాయకపు ఆదివాసులు సర్వే నెంబర్112 లో హక్కు పత్రాలు ఉన్నప్పటికీ ఫారెస్ట్ అధికారులు వారి గుడిసెలను తొలగించారు. ఆదివాసుల మీద దౌర్జన్యం చేసి వారి మీదే 35 అక్రమ కేసులు పెట్టారన్నారు. వారి డబ్బులు, వారి మొబైల్స్, సోలార్ లైట్స్ మొదలగు సామాను వారివి వారికి ఇవ్వాలని, కోరారు. అక్రమంగా ఆదివాసులపై పెట్టిన కేసులని ఎత్తివేయాలని తెలిపారు. వారి భూములని వారికి అప్పగించాలీ వారికి పక్క ఇల్లు కట్టించాలని ఎమ్మెల్యే బొజ్జు పటేల్ కోరారు. ప్రత్యేక చొరవ తీసుకొని ఆదివాసులను రక్షించాలని కోరారు... ఎమ్మెల్యే కూడా సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో జన్నారం ఎస్సై గొల్లపల్లి అనూష, పి డి ఎస్ యు మండల నాయకులు, తదితరులు, పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి రూ.50 వేల ఆర్థిక సహాయం



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):

మండల కేంద్రమైన చిన్నకోడూరులో ఇటీవల భవన నిర్మాణ కార్మికుడు దొంతరబోయిన శ్రీనివాస్ మరణించారు. తోటి కార్మికుడైన మృతుని కుటుంబ సభ్యులను బుధవారం పరామార్శించి, రూ.50 వేల ఆర్థిక సహాయం అందించారు. మండల భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున రూ.10 వేలు, చిన్న కోడూరు గ్రామ భవన నిర్మాణ కార్మిక సంఘం తరపున రూ.20 వేలు, ముదిరాజ్ తాపీ మేస్త్రి వర్కర్స్ సంఘం తరపున రూ. 20వేలు అందజేసినట్లు ఆయా సంఘాల ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు చెరుకు నారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్క భవన నిర్మాణ కార్మికులు తమ లేబర్ కార్డును తప్పకుండా చేయించుకోవాలని తెలిపారు. రెన్యువల్ డేట్ అయిపోయిన తర్వాత వెంటనే తిరిగి చేయించుకోకపోవడం వల్ల ఏదైనా ప్రమాదం సంభవించి గాయపడిన, మరణించినా కార్మిక శాఖ కార్యాలయం ద్వారా రావాల్సిన లబ్ధి పొందుకోలేక ఇబ్బందులు పడవలసి వస్తుందన్నారు. రెన్యువల్ కార్డులు ప్రతి ఒక్కరు కలిగి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. ఈ కార్యక్రమంలో జె. రమేష్, బి లింగం, వి రవి, జె శంకరయ్య, కె రాజు, రాజమల్లు, డి.రాజేశం, ఎం లింగం, చెప్పాలా రాజు, సిహెచ్ పరశురాములు, చిన్నకోడూరు గ్రామ శాఖ అధ్యక్షుడు రాగీరు కనకయ్య, జి భూమయ్య, శేఖర్, రమేష్, కే శ్రీనివాస్, మండల కమిటీ, గ్రామ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## పీఏసీఎస్ ఛైర్మన్ కు హరీశ్ పరామర్శ

నంగునూరు, ఆగస్టు 13(తెలంగాణ పత్రిక):



సిద్ధిపేట జిల్లా నంగునూరు మండలం పాలమాకుల పీఏసీఎస్ చైర్మన్, వెంకటాపూర్ గ్రామానికి చెందిన ఎల్లంకి మహిపాల్ రెడ్డి తల్లి రెండు రోజుల కిందట మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బుధవారం వెంకటాపూర్ లోని మహిపాల్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మండల బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక


## సిపిఐ రాష్ట్ర మహాసభలను విజయవంతం చెయ్యండి

-సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు.



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్:
ఈ నెల ఆగష్టు 20 నుండి 22 వరకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం లో నిర్వహించబోయే సీపీఐ మహాసభల విజయవంతం కోసం ప్రతి ఒక్కరూ సహకరిచాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ఈ మహాసభల విజయవంతం కోసం బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పర్యటనలో భాగంగా కాంగ్రెస్ ఇన్ ఛార్జ్ కొలను హన్మంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిపిఐ తెలంగాణా రాష్ట్ర 4 వ మహాసభలకు రాష్ట్రం లోని 33 జిల్లాల నుండి ఎంపిక చెయ్యబడిన 1000 మంది ప్రతినిధులు పాల్గొంటారని, 3 రోజుల పాటు జరిగే చర్చల్లో పాల్గొని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రజల సమస్యలు భవిష్యత్తులో పార్టీ ఉద్యమ నిర్మాణం కోసం తీసుకోవాల్సిన చర్యలు, పార్టీ ఎదుగుదల కోసం సూచనలు సలహాలు ఇచ్చి రాబోవు 3 సంవత్సరాల కోసం దిశా నిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మహాసభలకు అనేక పోరాటాలను నిర్వహించి జైలు జీవితాలను అనుభవించిన ఉద్యమకారులు, మేధావులు, యువకులు, విద్యార్థులు, కార్మికులు సంఘాల నాయకులు పాల్గొంటారని అన్నారు. అనంతరం కొలను హనుమంత్ రెడ్డి కూనంనేని ని శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షులు యూసఫ్, రాష్ట్ర నాయకులు ఏసురత్నం, సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్,మండల కార్యదర్శులు స్వామి, శ్రీనివాస్, నాయకులు యాదయ్య, దస్తగిరి, సుంకిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## " భారీ వర్షాల దృశ్య ప్రజలు అప్రమత్తంగా ఉండాలి"

-స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్

ఎల్లారెడ్డి, ఆగస్టు13(తెలంగాణ పత్రిక):



అల్పపీడనం ప్రభావంతో రాష్ట్రంలో విస్తారంగా భారీ వర్షాలు నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సదాశివనగర్ మండల స్పెషల్ ఆఫీసర్ సతీష్ యాదవ్ సూచించారు.బుధవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలో భారీ వర్షాల నేపథ్యంలో మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు.మరో రెండు రోజుల పాటు భారీ వర్షాలు ఉన్నందున అత్యవసరమైతే తప్ప బయటికి రావొద్దు అని తెలిపారు.గ్రామాలలో పాత ఇండ్లు,గుడిసెలు,శిథిలావస్థలో ఉండే నివాసలలో ఉండే ప్రజలు మరింతగా అప్రమత్తంగా ఉండాలని సూచించారు.సురక్షిత ప్రాంతాలకు వెళ్ళాలని,వాగుల వంకలు పొంగే అవకాశం ఉన్నందున ఆయా ప్రాంతాలలో అప్రమతంగా ఉండాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.పోలీసులు,రెవెన్యూ,మరియు ఇరిగేషన్ శాఖ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు.ముఖ్యంగా రైతులు వ్యవసాయ క్షేత్రంలో పనులకు వెళ్ళినప్పుడు విష సర్పాలుతో జాగ్రత్త వుండాలని,గ్రామంలో కాలనీలలో కరెంటు స్తంభాలను తాకవద్దు అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సంతోష్ కుమార్,తహసిల్దార్ సత్యనారాయణ,ఎస్సై పుష్పరాజ్,మెడికల్ ఆఫీసర్ అస్మా,ఎంపీఓ సురేందర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ డబ్బుల కోసం అధికారులకు వినతి పత్రం అందజేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 13



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం ముస్తఫానగర్ గ్రామస్తులు ఉపాధి హామీ కూలీలు గత మూడు నెలల నుంచి డబ్బులు రావడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఏపిఎం కు వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా స్థానిక మాజీ వార్డు సభ్యులు వార్డ్ నెంబర్ల ఫోరం అధ్యక్షులు బండ రమేష్ మాట్లాడుతూ నిరువేద కుటుంబాలు ఉపాధి పని చేసుకుంటూ బతుకుతున్నారు గత మూడు నెలల నుంచి కూలి డబ్బులు రాకపోవడంతో వారు కుటుంబాలు రోడ్డు మీద పాడడం జరిగిందని తినడానికి తిండి లేకుండా పోయిందని వెంటనే దీనికి సంబంధించిన జిల్లా కలెక్టర్ తో పాటు ప్రభుత్వ అధికారులు వెంటనే చర్య తీసుకోవాలనీ బండ రమేష్ డిమాండ్ చేశారు ఇప్పటికైనా వెంటనే డబ్బులు బ్యాంకు ఖాతాలో పడేలాగా చూడాలని ఏపిఎంకు వినతిపత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో టెక్నికల్ అసిస్టెంట్ తోపాటు ఉపాధి కూలీలు శివంది మల్లయ్య శేరి పెల్లి నర్సింలు స్వామి రాజయ్య రాములు తదితరులు పాల్గొన్నారు

## శ్రీ గాయత్రీ మాత విశ్వబ్రాహ్మణ యువజన సంఘం అధ్యక్షులుగా తిప్పర్తి రాజకుమార్

గొల్లపల్లి ఆగస్టు 13తెలంగాణ పత్రిక



గొల్లపల్లి పట్టణంలో శ్రీ గాయత్రి మాత విశ్వబ్రాహ్మణ యువజన సంఘం ఎన్నికల నిర్వహించారు అధ్యక్షులుగా తిప్పర్తి రాజకుమార్ ఉపాధ్యక్షులుగా, మారుపాక లింగబాబా ఎదులాపురం నరసింహచారి దుంపెట్ సందీప్ ప్రధాన కార్యదర్శిగా సజ్జనకు రవి సహాయ కార్యదర్శిగా ఇందూరు నిరంజన్ చారి కోశాధికారిగా శ్రీ కోటి నీలకంతం గౌరవాధ్యక్షులుగా దేవరకొండ కర్ణాకర్ సలహాదారులుగా పోలుకల దీపక్ తుమ్మనపల్లి బ్రహ్మాచారి కార్యవర్గ సభ్యులుగా ఎదులాపురం సాయికుమార్ రాగి వెంకటేష్ సజ్జనపు భూమా చారి మండలజీ గురు చరణ్ దుంపేటి ప్రణయ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఇట్టి కార్యక్రమంలో పట్టణ విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పోలుకల రాజగణేష్, దేవరకొండ కర్ణాకర్ యదులాపురం లక్ష్మణ చారి తాడూరు సత్యనారాయణ కట్ట సత్యనారాయణ పాల్గొన్నారు.

# చిన్నకోడూరు మండలంలో కలెక్టర్ ఆకస్మిత పర్యటన

- వరద నీటిని పరిశీలించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్న కలెక్టర్

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):





సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలంలో రాత్రి కురిసిన వర్షాలతో రోడ్లపై నీరు చేరిన పలు ప్రాంతాలను జిల్లా కలెక్టర్ కె.హైమావతి క్షేత్రస్థాయిలో బుధవారం పరిశీలించారు. చిన్నకోడూరు గ్రామంలోని బ్రాహ్మణ చెరువు మత్తడి దూకుతూ నీరు లో లెవెల్ వంతెన పై నుండి వస్తున్నందున జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. నీటి ఉధృతి పెరిగితే రాకపోకలు నిలిపివేయాలని అధికారులకు ఆదేశించారు. స్థానిక అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని సూచించారు. చిన్నకోడూరు వద్దగల రైల్వే బ్రిడ్జి కింద అండర్ పాస్ లో పూర్తిగా నీట మునిగిన ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. నీరు పూర్తిగా వెళ్లే వరకు రాకపోకలు నిలిపివేయాలని రెవెన్యూ అధికారులను ఆదేశించారు. బ్రిడ్జి పక్కన తాత్కాలికంగా బీటీ రోడ్ వెయ్యాలని రైల్వే అధికారులను ఆదేశించారు. రైల్వే అధికారులు ఎల్లప్పుడూ మానిటర్ చేయాలని ప్రజలకు ఇబ్బందులు కలవకుండా చూసుకోవాలని ఆదేశించారు. మండలంలోని చౌడారం, మేడిపల్లి గ్రామంలోని పలు పురాతన వంతెనలను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని రానున్న రెండు రోజుల్లో అతి భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. వంతెనల వద్ద నీటిమట్టం స్థాయిలను తరచూ మానిటర్ చేయాలని తెలిపారు. అధిక వర్షాలు కురిసినప్పుడు శనిగరం రిజర్వాయర్ పూర్తిగా నిండి మండలంలోని చెర్లఅంకిరెడ్డిపల్లి గ్రామంలో శనిగరం రిజర్వాయర్ యొక్క బ్యాక్ వాటర్ వచ్చే ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గ్రామస్తులు ప్రతి సంవత్సరం చెరువు నుండి పలు నివాసాలు పూర్తిగా ముంపునకు గురవుతాయని దానితోపాటు పక్కన గ్రామంలోకి పాములు, ఇతర జీవులు వస్తుంటాయని కలెక్టర్ కు తెలిపారు. వరద ప్రభావానికి గురవుతున్న బాధిత కుటుంబాలకు గ్రామంలోని సురక్షిత 25 మందికి ఇంటి స్థలాలను ప్రభుత్వం అందించిందని వారికి ఇందిరమ్మ పథకంలో ఇల్లు కేటాయించాలని కోరారు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం ముంపునకు గురవుతున్నందున దీనికి తప్పనిసరిగా శాశ్వత పరిష్కారం తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గ్రామస్తులకు కలెక్టర్ తెలిపారు.

# యూరియా అమ్మకాల్లో అవకతవకలు జరిగితే కఠిన చర్యలు

-జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా.

కొడకండ్ల ఆగస్టు 13(తెలంగాణ పత్రిక):



యూరియా అమ్మకాల్లో అవకతవకలు జరిగితే చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని జనగాం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ హెచ్చరించారు. మండలంకేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రధానంగా యూరియా బస్తాల నిల్వలను , స్టాక్ రిజిష్టర్ లను తనిఖీ చేశారు. రైతులు అవసరం లేకున్నా ముందస్తుగా యూరియా కొని మిగతా రైతులకు దొరక్కుండా చేయవద్దని, ప్రతీ కొనుగోలుకు రసీదు తీసుకోవాలని సూచించారు. షాపు యజమానులతో మాట్లాడుతూ రైతు ఆధార్ కార్డులతో పాటు పట్టాదారు పాస్ బుక్ ల జిరాక్స్ కాపీ పెట్టుకుని అమ్మకాలు జరపాలన్నారు. ప్రతీ బస్తా లెక్క పక్కాగా నిర్వహించాలని, ఈ జిల్లా పరిధిలోనే రైతుల భూములు ఉంటేనే యూరియా అమ్మాలని ఆయన సూచించారు. ఎన్ని ఎకరాల భూమి ఉన్నా సాగు చేస్తున్న భూమిని బట్టి యూరియా అమ్మాలని వివరించారు. అనంతరం నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి లబ్దిదారులతో మాట్లాడారు. వారు మొరం, ఇసుక కు కష్టమవుతుందని తెలుపగా వెంటనే స్పందించిన కలెక్టర్ త్వరలో సమస్యను పరిష్కరిస్తామన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేసి అటెండెన్స్ రిజిస్టర్, మందుల నిల్వలను పరిశీలించారు. వైద్య సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండాలని, సీజనల్ వ్యాధుల నివారణలో అలర్ట్‌గా పనిచేయాలని వైద్యాధికారులకు సూచించారు.అంతకుముందు రామవరం చెరువును ఆయన సందర్శించి భారీ వర్షాలు కురిసి చెరువు నిండినపుడు చేపట్టాల్సిన జాగ్రత్తలపై రెవెన్యూ, పోలీస్, ఇరిగేషన్ శాఖలకు సూచనలు ఇచ్చారు.ఈ పర్యటనలో స్థానిక ఎంఆర్వో కోల చంద్రమోహన్, ఎంపీడీవో నాగశేషాద్రి సూరి,ఏఈవో నవ్య, పంచాయతీ కార్యదర్శి మహేష్, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రంను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

-నవజాత శిశువులకు పోలియో రోగ నిర్ధారణ టీకాలను సకాలంలో వేయించాలని

-తల్లిపాల ద్వారా బిడ్డకు రోగనిరోధిక శక్తి పెరుగుతుంది

-టీకాలకు సంబంధించిన సమాచారం శిశువు తల్లులకు ఇవ్వాలాన్ని సిబ్బందికి సూచన

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:



వనపర్తి జిల్లా పానగల్ మండలం పరిధిలోని అన్నారం గ్రామంలో ఆరోగ్య ఉప్ప కేంద్రంను వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి తనిఖీ చేశారు. నవజాత శిశువుల అందరికీ పోలియో సహా అన్ని రకాల రోగ నిర్ధారణ టీకాలను సకాలంలో సమాచారం నుంచి వేయించాలని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. అన్నారం గ్రామపంచాయతీలో ఉన్న ఆరోగ్య ఉప కేంద్రాన్ని వనపర్తి జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనఖిగా చేశారు. ఈ కార్యక్రమంలో అక్కడ ఉన్న చిన్నారులకు సిబ్బంది రోగ నిరోధక టీకాలు రికార్డును పరిశీలించారు. వనపర్తి జిల్లా కలెక్టర్ ప్రసంగిస్తూ నవజాత శిశువుల అందరికీ పోలియో సహా అన్ని రకాల సకాలంలో సమాచారం అందించి వేయించాలని. బాలింత తల్లులకు టీకాలకు సంబంధించిన సమాచారం ఎప్పటి కప్పుడు చేరవేయాలని సిబ్బందికి సూచించారు. ఎన్ని వారాలకు ఏ టికాలు వేయాలని విషయం పై తల్లులకు ఇచ్చే పుస్తకాలలో సమాచారం ఉంటుందని దాని ఆధారంగా తల్లులు కూడా ఆసుపత్రికి తమ బిడ్డలను తీసుకోవచ్చి టీకాలు వేయించుకోవాలని అదేవిధంగా నవజాత శిశువులకు తల్లులు తల్లిపాలే ఇవ్వాలని డబ్బ పాలు ఎట్టి పరిస్థితిలోను ఇవ్వకూడదని సూచించారు. తల్లి పాల ద్వారా బిడ్డకు రోగనిరోధిక శక్తి పెరుగుతుందని కాబట్టి మొదటి 6 నెలల వరకు తప్పనిసరిగాతల్లిపాలే ఇవ్వాలి. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి. జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి శ్రీనివాసులు. జిల్లా మీడియా ఏపీఆర్వో సుభాష్ ప్రోగ్రాం ఆఫీసర్ సాయినాథ్ రెడ్డి, తహసిల్దార్. ఎంపీడీవో, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 13



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోనీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో ఈరోజు "నషా ముక్తభారత్ అభియాన్" కార్యక్రమంలో తెలంగాణ లో డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలని సంకల్పంతో కళాశాల చెందిన ఎన్ఎస్ఎస్ స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ వారి ఆధ్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ విజయలక్ష్మి అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర లో తలపెట్టిన డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించాలనే సంకల్పం లో భాగంగా ప్రతి ఒక్కరు మాదకద్రవ్యాలను వాడకూడదని, ఎవరైనా ఒకవేళ వాడితే టోల్ ఫ్రీ నెంబర్1908 కు కాల్ చేసి, డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ఉండాలని కోరారు మండల కేంద్ర సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ఎన్. రమాకాంత్ మాట్లాడుతూ డ్రగ్స్ ని వాడకం, అమ్మడం,కొనడం, నేరమని ఉన్నతమైన ఆదర్శాలతో నేటి యువత దేశ భవిష్యత్తును ఉన్నతమైన ఆదర్శలతో నేటి యువత దేశ భవిష్యత్తును నిర్దేశించేలా ఉండాలని కోరారు. అనంతరం విద్యార్థిని విద్యార్థుల చేత మాదకద్రవ్యాల నివారణ ప్రతిజ్ఞ చేయించారు. ఇట్టి కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం.ప్రభాకర్,ఎన్ ఎస్ ఎస్ పి ఓ ధర్మపురి,డాక్టర్ ఆదివిష్ణువు డాక్టర్. కె. వి. బిక్షమయ్య, మనోహర్, సుచరణ్ శ్రీనివాస్, జగన్నాథం మహేష్, శైలజ భార్గవి అధ్యాపకులు అధ్యాపకేతర బృందం తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన మహిళలందరూ మూడు రకాల సంఘాల్లో చేర్పించాలి: ఏపీఎం మల్లేశం

కొడిమ్యాల, ఆగస్ట్ 13: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నాడు కొడిమ్యాల మండలానికి చెందిన 34 గ్రామ సంఘాల పాలకవర్గ సభ్యులు మరియు గ్రామ సంఘ అసిస్టెంట్లకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,అర్హత కలిగిన మహిళలందరినీ సంఘాల్లో చేర్పించి, వారి సామాజిక మరియు ఆర్థిక అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఐకేపీ సెర్ప్ ఏపీఎం మల్లేశం తెలిపారు. 60 సంవత్సరాలు దాటి వృద్ధులైన మహిళలతో వృద్ధ మహిళల సంఘాలు, వికలాంగులతో వికలాంగుల సంఘాలు, 15-18 సంవత్సరాల వయస్సు గల బాలికలతో కిశోర బాలికల సంఘాలను ఏర్పాటు చేయాలని సూచించారు.అర్హత కలిగిన వారిని గుర్తించి.ఈనెల 31వ తేదీలోపు వివరాలను నమోదు చేయాలని కోరారు.ఈ శిక్షణలో పాల్గొన్న ఐసిడిఎస్ సూపర్వైజర్లు సుధారాణి మరియు ఉమా మాట్లాడుతూ, అర్హులైన వారందరినీ మూడు రకాల సంఘాల్లో చేర్చేలా చర్యలు తీసుకుంటామని, వారికి అవసరమైన తోడ్పాటును ప్రభుత్వం ఐకేపీ సెర్ప్ ద్వారా అందిస్తుందని తెలిపారు.సంఘాల్లో సభ్యత్వం కలిగిన మహిళలకు ఆర్థికాభివృద్ధితో పాటు మనో ధైర్యం కూడా లభిస్తుందన్నారు.కార్యక్రమంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు వి.పద్మ, కార్యదర్శి సునీత,కోశాధికారి సంధ్య, సీసీలు పద్మ, వీరకుమార్, స్వరూప, మంగ, కార్యాలయ సిబ్బంది సుకన్య, మాధవి, అలాగే మండలంలోని వివిధ గ్రామాల పాలకవర్గ సభ్యులు, గ్రామ సంఘ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలి

-కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలి.
-బొజ్జ ఆశన్న సీఐటీయూ జిల్లా అధ్యక్షులు డిమాండ్
తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ - ఆగష్టు 13 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండల కేంద్రంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ సిఐటియు ఇచ్చోడ మండల మహాసభలు స్థానిక వ్యవసాయ మార్కెట్ ఇచ్చోడ రైతు వేదికలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు బొజ్జ ఆశన్న మాట్లాడుతూ..... తెలంగాణ గ్రామ పంచాయతీ యూనియన్ ఉట్నూర్ మండల మహాసభలో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను మల్టీపర్పస్ విధానాన్ని, కనీస వేతనం 26వేల రూపాయలు పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం



కల్పించాలని,జీవో నెంబర్ 51 సవరించాలని అనేక డిమాండ్లను ఈ మహాసభల్లో తీర్మానం చేయడం జరిగింది. కార్మికుల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం పదేపదే కార్మికుల ఖాతాలో ఒకటో తేది వేతనాలు వేస్తామన్న మాటని తక్షణమే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఇచ్చోడ మండల నూతన కమిటీని ఏకాగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది మండల అధ్యక్షులుగా ఆరెపల్లి అంజయ్య, ప్రధాన కార్యదర్శి సుంచు రవి, కోశాధికారిగా మల్లేష్, ఉపాధ్యక్షులుగా దుబ్బాక రాము,బొల్లి వర్ణ నంది లక్ష్మణ సహాయ కార్యదర్శులుగా శివ బాబు, సంతోష్, బి.రజిని కాంత్ కమిటీ సభ్యులుగా గంగయ్య లక్ష్మన్న సుధాకర్ అవినాష్ పోశెట్టి సూర్యకాంత్ దుబ్బాక ఆశన్న,20మంది నూతన కమిటీని ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇచ్చోడ మండల నాయకులు అంజయ్య,దుబ్బాక రామక్క కిరణ్ సూర్యం ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి ఎస్పీ రావుల గిరిధర్

-ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక వసతులు కల్పిస్తూ ఉన్నత విద్యను అందిస్తున్నారు
-విద్యార్థులకు బూట్లు టై బెల్ట్ వితరణ చేసిన తిరుపతిరెడ్డి
తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ఆగస్టు 13:





గోపాల్ పేట్ మండల పరిధిలోని పొల్కెపహాడ్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు తిరుపతిరెడ్డి ఉచితంగా బూట్లు, టై, బెల్ట్ పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎస్పీ రావుల గిరిధర్ ను విద్యార్థిని విద్యార్థులు స్వాగతం తెలిపారు. ఎస్పీ విద్యార్థులకు మార్గ నిర్దేశం చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ బాలలకు తరగతి గదిలోనే ఉజ్వలమైన భవిష్యత్తు ఉంది అన్నారు. ప్రజలకు చట్టాలు, శిక్షలు సప్రవర్తన పై అవగాహన కల్పిస్తున్నాం అని తెలిపినారు. విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ కష్టపడి చదవాలి, ఉన్నత స్థాయికి ఎదగాలని అన్నారు. తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, మాతృభూమికి మంచి పేరు తేవాలి, ప్రజలకు సేవలు అందించే విధంగా ఎదగాలి అన్నారు. చాలా సంవత్సరాల క్రితం చదువుకోవడానికి సరియైన వసతులు లేవు ఇప్పుడు పరిస్తితి మారినది ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో అన్ని మౌలిక వసతులు కల్పించి ఉన్నతమైన నాణ్యమైన సాంకేతిక విద్య అందిస్తుంది అన్నారు. ప్రభుత్వ ఉపాధ్యాయులు ఎన్నో నైపుణ్యాలతో విద్యను బోధిస్తున్నారు అన్నారు. విద్యార్థులు మంచి పుస్తకం, మంచి స్నేహితున్ని ఎంచుకుంటే చాలా సాధించవచ్చు అన్నారు. జిల్లాలో రాష్ట్రంలో ఉన్న ప్రముఖులు, విద్యావంతులు, అధికారులు చాలావరకు అందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివి వచ్చినవారే అన్నారు. విజయం సాధించిన వారి జీవితాలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. ఈ పాఠశాలలో చదివి ఈ సంవత్సరం 10వ తరగతిలో మంచి మార్కులు తెచ్చుకుని ప్రథమ స్థానం విద్యార్థికి రూ.10,116/-, ద్వితీయ స్థానం విద్యార్థికి రూ.5116/- జిల్లా పోలీసు శాఖ తరపున బహుమతిగా ఇస్తామని ప్రకటించారు. బూట్లు టై బెల్టు వితరణ చేసిన తిరుపతిరెడ్డి మాట్లాడుతూ మా గ్రామంలో కూడా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు బూట్లు టై బెల్టు ఉండాలని ఉద్దేశంతో ఉచితంగా పంపిణీ చేశాను, ఈ ఒక్క సాయమే కాకుండా ప్రభుత్వ పాఠశాలకు ఏ అవసరం వచ్చినా ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోపాలపేట ఎస్సై, నరేష్, గోపాల్ పేట్ మండలం విద్యాశాఖ అధికారి, ప్రభాకర్ పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఈశ్వరచారి, పాఠశాల ఉపాధ్యాయులు, శంకర్, నాగేంద్రం, కవిత,స్వామి, తెజెశ్వర్ రాజశేఖర్, సునీత, ఈశ్వర్ శాస్త్రి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణలో పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 13

జగిత్యాల జిల్లా కేంద్రంలోని జాతీయ రహదారిపై సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ ఏర్పాటు చేయడం అభినందించదగ్గ విషయం. సర్వాయి పాపన్న ఒక గీత కార్మికుడే కాకుండా ప్రతి తెలంగాణ బిడ్డకు ఆదర్శనీయుడు. విప్లవ యోధుడు ఒక విధంగా విప్లవానికి నాంది పలికి ఆనాటి రాచరిక పాలన లో గోల్కొండ కోటపై జెండా ఎగరవేయడం వారి యొక్క కాంక్ష తన మదిలో మెదలడం కూడా తాడిత పీడిత వర్గాలకు కాకుండా సామాజికంగా వెనుకబడిన వర్గాల అందరికీ కూడా విప్లవ నాయకుడు సర్దార్ పాపన్న గౌడ్. గౌడ సామాజిక వర్గం అందరినీ నా కుటుంబ సభ్యులుగా



బావిస్తాను.గీత కార్మికుల అభ్యున్నతికి నా వంతు కృషి చేస్తా.నాతో అయినదే చెప్తా కొందరిలాగ ఏది పడితే అది హామీ ఇవ్వను. గతంలో వైస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నేత కార్మికులకు పింఛన్ సౌకర్యం కల్పించినట్టు గీత కార్మికుల కూడా పింఛన్ సౌకర్యం కల్పించడంలో సఫలీకృతం చెందాను.దున్నేవాడిదే భూమి గంగపుత్రులకు చెరువులపై హక్కు,గీత కార్మికులకు చెట్టుపై హక్కు ప్రవేశపెట్టింది ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం.గీత కార్మికులకు పింఛన్ అందజేసింది కాంగ్రెస్ ప్రభుత్వం.ఆనాడు ఎక్సైజ్ మంత్రిగా ఎమ్మెల్యేగా ఈత వనాలను ఏర్పాటు చేయడం జరిగింది కానీ ఆ వనాలను కాపాడుకునే బాధ్యత మీపై ఉంది అని గౌడ సోదరులకు సూచించారు.బీసీ కార్పొరేషన్ నుండి రుణం పొంది స్థల సేకరణ చేసే అవకాశం ఉంది అన్నారు.ఈ అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి గీత కార్మికులకు అండగా నిలుస్తానని తెలిపారు

# భారీ వర్షాల నేపథ్యంలో వనపర్తి జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఐపీఎస్

-వాగులు వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు
-అత్యవసర సమయాల్లో దయల్ 100
-భారీ వర్షాల దృష్ట్యా జిల్లాలో హై అలర్ట్
-లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి
-రానున్న 3 రోజులు జిల్లాకు భారీ వర్ష సూచన వాతావరణ శాఖ హెచ్చరికలు
తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా ప్రతినిధి ఆగస్టు 13:

రానున్న 3 రోజులు జిల్లాలో భారీ వర్షాలు కురుస్తాయని, వాతావరణ శాఖ సూచించిందని, భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప ఇళ్లలో నుండి బయటికి రాకూడదని, ప్రయాణాలు వాయిదా వేసుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ సూచించారు. ప్రమాద కారణాల దృష్ట్యా లోతట్టు ప్రాంతాలలో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలని అన్నారు. జలాశయాలు చెరువులు, కుంటలను చూడడానికి వెళ్లకూడదని, జలాశయాలు నిండు కుండలా మారి ప్రమాదాలు జరగడానికి అవకాశం ఉంటుందన్నారు. పొంగి పొర్లుతున్న వాగులను దాటడానికి ప్రయత్నించకూడదని అన్నారు.

భారీ వర్షాల దృష్ట్యా పాటించవలసిన జాగ్రత్తలు:

-లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలు సురక్షిత ప్రాంతాలకు చేరుకోవాలి.
-అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయకూడదు.
-ప్రమాద కారణాల దృష్ట్యా చెరువులు కుంటలను చూడటానికి వెళ్లరాదు.
-రైతులు పొలాలో విద్యుత్ మోటార్ల వద్ద జాగ్రత్తలు వహించాలి.
-విద్యుత్ స్తంభాలను గాని, వైర్లను కానీ చేతులతో తాకకకూడదు.
-నీరు నిలువ ఉన్న విద్యుత్ స్తంభాల దగ్గర నుండి వెళ్లరాదు.
-వాగులు వంకలు బ్రిడ్జ్ లపై నుండి పొంగి, పొరలే సమయంలో దాటాడానికి ప్రయత్నించరాదు.
-పాడైన పాత భవనాల కింద, శిథిలావస్థలో ఉన్న భవనాలలో నివాసం ఉండరాదు.



అత్యవసర సమయంలో డైల్ 100 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739 ను సంప్రదించవలసిందిగా సూచించారు. జిల్లా పోలీసు అధికారులు 24-7 అనుబాటులో ఉండి అప్రమత్తంగా ఉండాలని, చెరువులు కుంటలకు చూడటానికి ఎవ్వరూ వెళ్ళకుండా ప్రమాద సూచిక బోర్డ్ లను ఏర్పాటు చేసే విధంగా చూడాలన్నారు. ఎస్సైలు ప్రత్యేకంగా తమ తమ ఏరియాలో ఉన్న చెరువులు కుంటలను సందర్శించి, ప్రమాద అంచున ఉన్న ఆనకట్టల సమాచారం అందించాలని ఎస్పీ అన్నారు.

## మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేసిన కలెక్టర్ ఎస్పీ



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగస్టు 13

మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం ప్రారంభమై ఐదు సంవత్సరాల పూర్తి చేసుకున్న సందర్భంగా ఐదో వార్షికోత్సవ సందర్భంగా జగిత్యాల జిల్లాలోని జిల్లా అధికారుల సమీకృత కార్యాలయాల సముదాయంలో జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్,జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సమక్షంలో ఉద్యోగులు,విద్యార్థులు అందరూ కలసి మాదకద్రవ్యాల నిరోధక సామూహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అడిషనల్ కలెక్టర్ బి ఎస్ లత,జిల్లా విద్యాధికారి రాము,అదనపు మానసిక వైద్య నిపుణులు డాక్టర్ సాకేత్ రెడ్డి జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ నరేష్ ఇతర జిల్లా అధికారులు పోలీస్ సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులు కార్యాలయ సిబ్బంది పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పిల్లలు తల్లిదండ్రుల మాటలు విని చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా మంచి విద్యను అభ్యసించి మంచి అలవాట్లను పాటించి ఉన్నత శిఖరాలకు చేరి భారతదేశ కీర్తిని రెపరెపలాడించడానికి కృషి చేయాలని కోరి ఉన్నారు.ఈ కార్యక్రమంలో మానసిక నిపుణులు డాక్టర్ సాకేత్ రెడ్డి మాట్లాడుతూ మాదకద్రవ్యాల వాడకం వల్ల దుష్ప్రభావాల గురించి వివరించారు, చివరగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వారి దేశాన్ని ప్రేమించాలని ఎలాంటి దురలవాట్లకు లోను కాకుండా ఉండాలని ముఖ్యంగా గంజాయి ఇతర మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడాలని అవి అలవాటు చేసుకోకుండా, ఎవరైనా తోటి విద్యార్థులు లేదా ఎవరైనా పరిసర ప్రాంతాల్లో మీ చుట్టుపక్కల అలాంటి వారిని గమనిస్తే వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 14446 కు సంప్రదించాలని వారు కోరినారు.ం

## వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-పాలకుర్తి ఎమ్మెల్యే
దేవరుప్పుల, ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):



ఇంకా రెండు రోజులు భారీ వర్షాలు కురియనున్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. బుధవారం ఆమె ఒక వీడియోను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆ వీడియోలో ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరుప్పుల మండలంలోని వాగు పరివాహక ప్రాంత గ్రామాల రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వాగు అవతలి ఒడ్డున వ్యవసాయ భూములు ఉన్న రైతులు జాగ్రత్తగా ఉండాలన్నారు. వాగు ప్రవహిస్తున్న సమయంలో వెల్ల రాదన్నారు. రెండు రోజులు ప్రజలు ఇళ్ల వద్దనే ఉండాలని, అత్యవసరమైతేనే బయటకు తోడుగా కలిసి వెళ్లాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు కూడా అప్రమత్తంగా ఉండాలని ఎక్కడైనా ఇండ్లు మందుకు ప్రమాదం ఉంటే ముందస్తు ఖాళీ చేయాలన్నారు. ఈ రెండు రోజులు అధికారులు మండల కేంద్రాల్లో ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఎప్పటికప్పుడు గ్రామస్థాయి అధికారులు ఆ గ్రామాల్లో అందుబాటులో ఉంటూ దండోరా వేయిస్తూ ప్రజలను ఇళ్ల వద్ద ఉండే విధంగా చూడాలన్నారు.

## కమలాపూర్ మండలంలో నిరంతరంగా కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

-వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్
కమలాపూర్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (ఆగస్టు 13)



కమలాపుర్ మండలంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఇచ్చిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం వేగవంతంగా కొనసాగుతుందని, ప్రభుత్వ అధికారులు కూడా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ విషయంలో లబ్ధిదారులకు సలహా సూచనలు ఇస్తూ స్టేజి వైస్ గా సత్వరమే బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకుంటున్నారని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రవీందర్ తెలిపినారు. ఈ సందర్భంగా ఈరోజు కమలాపూర్ మండల కేంద్రంలో చేనేత కార్మికులకు చెందిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని ముగ్గులు పోసి ప్రారంభించడమైనది. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెరుమాండ్ల పరుశరాములు మాజీ సర్పంచి చేరాల చంద్రకళ మాజీ ఉపసర్పంచి మౌటం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బారీ వర్షాల పట్ల మండల అధికారులు అప్రమత్తంగా ఉండాలి

-ప్రత్యేక అధికారి బి.శ్రీనివాసరావు
తెలంగాణ పత్రిక,వేములపల్లి ఆగస్టు 13:

భారీ వర్షాల కారణంగా అధికారుల అప్రమత్తంగా ఉండాలని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలను,ప్రభుత్వ కార్యాలయాలను జిల్లా కార్యనిర్వాహక అధికారి మండల ప్రత్యేక అధికారి బి. శ్రీనివాస రావు సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ భారి వర్షాల కారణంగా గ్రామాలలో శానిటేషన్ నిర్వహణ, వర్షపు నీటి వరదల వలన ప్రజలకు అసౌకర్యం కలగకుండా తీసుకోవాల్సిన చర్యల పై సూచనలు చేసి అధికారులను అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.అయన వెంట ఎంపీడీవో డి. జితేందర్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్.సుచరిత,మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్,మోడల్ స్కూలు ప్రిన్సిపాల్ డి సుజాత,తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్



# యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

**-మత్తు పదార్థాలు ముట్టద్దు**

**-ములుగు జిల్లా రవాణా శాఖ అధికారి బారగడి శ్రీనివాస్**

ఏటూరునాగారం(ములుగు) ఆగస్టు13 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:



ములుగు జిల్లారవాణా శాఖ జిల్లా అధికారి బారగాడి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాల నిరోధక అవగాహన కార్యక్రమంను జిల్లా రవాణా శాఖ కార్యాలయం లో ఏర్పాటు చేయడం జరిగింది.రవాణా శాఖ జిల్లా అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తు ను నాశనంచేసుకోవద్దని,యువతకు సూచించారు.గంజాయి అలాంటి మత్తు పదార్థాలు సరఫరా చేస్తున్నా వ్యక్తుల సమాచారం తెలిస్తే పోలీసులకు తెలుపాలని జిల్లా రవాణా శాఖ అధికారి తెలిపినారు.సమావేశానికి హాజరైన వారందరితో నేను మాదక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వామిని అవుతానని,నేను డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ నాతో పాటు ఏఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని,డ్రగ్స్అమ్మకం, కొనుగోలు,అక్రమ రవాణా, చేసే వ్యక్తులు సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తానని నేను డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగా స్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయుచున్నాను,యువతతో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించినారు.కార్యక్రమంలో రవాణా శాఖ కార్యాలయ సిబ్బంది,యువత,తదితరులు పాల్గొన్నారు.

# గ్రంధాలయాలు జ్ఞానం కేంద్రాలు

**- యువత,విద్యార్థులు సద్వినియోగపరచుకోవాలి**

**- ఏడ్యుకేషన్ హాబ్ గా హుస్నాబాద్ నియోజకవర్గం...**

**- సామాజిక కార్యకర్త, కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు**

తెలంగాణ పేపర్..13. హుస్నాబాద్.



గ్రంధాలయాలు జ్ఞాన కేంద్రాలు, యువత, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సామాజిక కార్యకర్త, కంటస్టేడ్ ఎమ్మెల్సీ పిడిశెట్టి రాజు తెలిపారు. కోహెడ మండల కేంద్రంలో భారత గ్రంధాలయ పీతామహుడు ఎస్ ఆర్ రంగనాథన్ 109వ, జయంతి సందర్బంగా వారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్బంగా రాజు మాట్లాడుతూ మంత్రి పొన్నం ప్రభాకర్ కృషితో త్వరలో హుస్నాబాద్ నియోజకవర్గంలో కొత్త గ్రంధాలయం ఏర్పాటు కానుందని తెలిపారు. హుస్నాబాద్ ను ఏడ్యుకేషన్ హాబ్ గా తీర్చిదిద్దే దిశగా ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. గ్రంధాలయాలు విద్యార్థులు, యువత విషయ పరిజ్ఞానాన్ని పెంపొందించే వేదికలు అని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో కోహెడ శాఖ గ్రంధాలయం పాలకులు చిట్యాల బాలరాజు, కోహెడ గ్రామపంచాయతీ కార్యదర్శి రాధిక, ముంజ శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి 10 లక్షల భీమా చెక్కు అందజేత

**-పేదలకు అండగా.. తపాలా బీమా..**

**-పెద్దపల్లి పోస్టల్ బ్యాంక్ మేనేజర్ రాజేష్..**



వీణవంక ప్రతినిధి, ఆగస్టు 13( తెలంగాణ పత్రిక).

వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన తాండ్ర శ్రీహస్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. అతను చల్లూరు పోస్ట్ ఆఫీస్ లో బజాజ్ జి ఏ జి ప్రమాద భీమా తీసుకోవడం (సంవత్సరానికి రూ 557)తీసుకోవడంతో, బీమా కింద అతని కుటుంబానికి 10 లక్షలు మంజూరు కావడం జరిగింది.దీనికి సంబంధించిన చెక్కులను బుధవారం మృతుల కుటుంబ సభ్యులకు తపాలా సిబ్బంది చల్లూరు గ్రామంలో అందించారు. ఈనెల 31 తారీకు వరకు ప్రత్యేక శిబిరాల ద్వారా ప్రతి పోస్ట్ ఆఫీస్ లో ఈ బీమా చూసుకోవచ్చని జమ్మికుంట పోస్టల్ ఇన్స్పెక్టర్ మోహన్ తెలిపారు, మరియు పోస్ట్ ఆఫీస్ లో ఉన్న ప్రతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి పోస్టల్ బ్యాంక్ మేనేజర్ తొర్తి రాజేష్ మాట్లాడుతూ.. ప్రతి కుటుంబంలోని అర్హత కలిగిన(18 నుండి 65 సంవత్సరాల మధ్య) ప్రతి ఒక్కరూ బీమా చేసుకోవాలని మరణించిన కుటుంబానికి ఆసరాగా ఉంటుందని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ , బీపీయం నికిత, పోస్టల్ సిబ్బంది, గ్రామ ప్రజలు, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరద జాగ్రత్తలపై అధికారులతో మండలస్థాయి సమీక్ష సమావేశం

కొడిమ్యాల, ఆగస్ట్ 13: తెలంగాణ పత్రిక.



కొడిమ్యాల మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం రోజున వరదపై తీసుకోవలసిన జాగ్రత్తలపై మండల స్థాయి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించబడింది.జిల్లాకు చెందిన వాతావరణ శాఖ సూచనల ప్రకారం రానున్న నాలుగు రోజుల పాటు జగిత్యాల జిల్లాలో భారి నుంచి అతి భారి వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ఈ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, మండలంలోని అన్ని గ్రామాల్లో లోతట్టు ప్రాంతాలు,జలమయం అయ్యే ప్రాంతాలు,బ్రిచ్ అయ్యే ప్రమాదంలో ఉన్న ప్రదేశాలను గుర్తించి,పోలీస్ మరియు రెవెన్యూ శాఖల సహకారంతో బారికేడ్లు ఏర్పాటు చేయాలని సూచించారు.అలాంటి ప్రదేశాల్లో ప్రజలు అనవసరంగా ప్రయాణాలు చేయకుండా,ఇంటి వద్ద అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అంతేకాక, వర్షాలతో వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉన్నందున ఆరోగ్య శాఖ సమన్వయంతో ఏ ఎన్. ఎం. ఆశా కార్యకర్తల ద్వారా జ్వర సర్వేలు నిర్వహించాలని, గ్రామాల్లో ప్రతి రోజు డ్రైనేజ్ శుభ్రపరచడం,నీరు నిలిచే ప్రదేశాల్లో ఆయిల్ బాల్స్ వేయడం, ఫాగింగ్ నిర్వహించడం ద్వారా దోమల నివారణ చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు.గ్రామాల్లోని (ఓవర్ హెడ్ స్టోరేజ్ రిజర్వాయర్) వాటర్ల ట్యాంకులను శుభ్రపరచి, క్రమం తప్పకుండా బ్లీచింగ్ చేయాలని సూచించారు.అలాగే ప్రసవానికి సిద్దంగా ఉన్న గర్భిణులను గుర్తించి సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, కూలిపోయే ప్రమాదంలో ఉన్న ఇండ్లను గుర్తించి అక్కడి నివాసితులను ప్రభుత్వ పాఠశాలల వంటి సురక్షిత స్థలాలకు మార్చాలని సూచించారు.ఈ సమావేశంలో ఎంపీడీవో. స్వరూప. ఎమ్మార్వో కిరణ్ కుమార్ స్థానిక ఎస్సై సందీప్. ఏఈ (పి.ఆర్.బి. ఆర్ డి)ఎంపీ ఓ. మెడికల్ ఆఫీసర్, ఇతర శాఖల మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను నిరోదించడం లో ప్రతి ఒక్కరు బాగస్వాములు కావాలి

**-జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే**

**-పోలీసు అధికారులతో ప్రతిజ్ఞ నిర్వహించిన జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్**

తెలంగాణ పత్రిక/ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి:



మాదకద్రవ్యాల పై అవగాహన కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త భారత్ అభియాన్ 5 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మాదకద్రవ్యాల వ్యతిరేక పోరాటం కేవలం ఒక వ్యక్తిగత బాధ్యత మాత్రమే కాక, సామాజిక కర్తవ్య%శీ% గా గుర్తిస్తూ, మాదకద్రవ్యాల రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దొత్రే అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ తో పాటు జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ పాల్గొన్నారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పోలీస్ అధికారులు , సిబ్బంది ద్వారా ప్రజలు, యువత కు మరిన్ని అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, చైతన్యవంతం చేయాలని ఎస్పీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాదక ద్రవ్యాల పై జరుగుతున్న పోరాటంలో క్రియశిలా భాగస్వామి అవుతానని, డ్రగ్స్ రహిత జీవనశైలిని అనుసరిస్తూ, నాతో పాటు ఏ ఒక్కరూ డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తానని, డ్రగ్స్ అమ్మకం, కొనుగోలు, మరియు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తాను అని డ్రగ్స్ రహిత సమాజమే లక్ష్యంగా సాగుతున్న తెలంగాణ ప్రభుత్వ సంకల్పంలో భాగస్వామిని అవుతానని ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో సీఐలు , ఆర్.ఐలు, జిల్లా పోలీస్ కార్యాలయ అధికారులు, సిబ్బంది, ఇతర పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జనకాపూర్ లో ఏర్పాటు చేసిన మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ కార్యక్రమంలో కలెక్టర్ వెంకటేష్ దొత్రే ఐఏఎస్ తో కలిసి జిల్లా ఎస్పీ కాంతిలాల్ పాటిల్ ఐపీఎస్ పాల్గొనడం జరిగింది.

# యాచారంలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**-ర్యాలీలో ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు**

యాచారం 13 (తెలంగాణ పత్రిక):-





యాచారం మండల కేంద్రంలో దేశ స్వాతంత్ర్యానికి 79 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ పిలుపుమేరకు బీజేపీ మండల అధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు తిరంగా ర్యాలీ కన్వీనర్ గోరిగే బీరప్ప ఆధ్వర్యంలో బుధవారం యాచార మండల కేంద్రంలో ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు.బస్ స్టాండ్ నుండి యాచారం కేంద్రం వరకు సాగిన ఈ ర్యాలీలో పెద్ద ఎత్తున విద్యార్థులు,విద్యార్థినులు,ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.చేతుల్లో జాతీయ జెండాలు ఎగరేస్తూ,దేశభక్తి గీతాలు ఆలపిస్తూ,జాతీయ సమైక్యత-సమగ్రత స్ఫూర్తిని మేళవించారు.ఈ సందర్భంగా జరుపుల విజయ్ నాయక్ మాట్లాడుతూ ఇంత పెద్ద సంఖ్యలో విచ్చేసిన విద్యార్థులు,ప్రజలకు హృదయపూర్వక ధన్యవాదాలు ముందుగా అందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.బీజేవైఎం రాష్ట్ర లీగల్ సెల్ కన్వీనర్ పగడాల శ్రీశైలం,మాజీ అధ్యక్షులు తాండ్ర రవీందర్ మాట్లాడుతూ ప్రియతమ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలో జరుగుతున్న ఆపరేషన్ సింధూర్ ద్వారా దేశ త్రివిధ దళాల సేవా గొప్పదనాన్ని ప్రతి భారతీయుడు గౌరవించాలి అని పేర్కొన్నారు.ప్రజలందరూ దేశభక్తి,జాతీయ భావాలతో ఉండాలని పిలుపునిచ్చారు.ఈ యొక్క కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,నాయకులు గోగికర్ రమేష్,బీజేవైఎం రాష్ట్ర నాయకులు పుప్పాల శాంతి కుమార్,నందివనపర్తి మాజీ సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,మాజి ఉపసర్పంచ్ లు పల్లపు నరేష్,మాధం జంగయ్య,ఉపాధ్యక్షులు పత్తి రాజు,గౌర లక్ష్మణ్,బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శులు కొండాపూరం నాగరాజు,సంగేమ్ శ్రీనాథ్,బిజెపి సీనియర్ నాయకులు నాయిని పాండు రంగా రెడ్డి,నారిమల్ల రమేష్ యువ మోర్చా నాయకులు వంగూరి సాయి పల్లపు రవీందర్,బూర సందీప్,నితిన్ తో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు తదితరులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో ప్రపంచ అవయవదాన దినోత్సవం

కామారెడ్డి, ఆగస్టు 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




రోటరీ క్లబ్ ఆఫ్ కామారెడ్డి ఆధ్వర్యంలో విఆర్కె జూనియర్ కళాశాలలో ప్రపంచ అవయవదాన దినోత్సవ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన న్యూరాలజిస్ట్ డాక్టర్ గీరెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అవయవ దానానికి సంబంధించిన అవగాహన కార్యక్రమాలను నిర్వహించాల్సిన అవసరం ఎంతైనా ఉందని విద్యార్థులు దీనిపైన పూర్తి అవగాహన పెంపొందించుకొని అవయవ దానానికి ముందుకు రావాలని అన్నారు. రోటరీ క్లబ్ అసిస్టెంట్ గవర్నర్ డాక్టర్ జైపాల్ రెడ్డి మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అవయవ దానం పైన అవగాహన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించడం జరుగుతుందని దానిలో భాగంగానే కామారెడ్డి జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానితులుగా విచ్చేసిన రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు అవయవాలు కావాల్సిన వారి సంఖ్య పెరిగిపోవడం చాలా బాధాకరమని అవయవదానం చేయడానికి ముందుకు వచ్చే వారి సంఖ్య ప్రపంచ దేశాలతో పోలిస్తే భారతదేశంలో చాల తక్కువగా ఉందని అన్నారు దీనిపైన మరింతగా అవగాహన కార్యక్రమాలను నిర్వహించాలని అవయవ దానం చేసిన వారి కుటుంబాలను ప్రభుత్వం గౌరవించి ఆర్థికంగా సహకారాన్ని అందజేస్తే మరింత మంది అవయవదానం చేయడానికి ముందుకు వస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు యాచం శంకర్, కార్యదర్శి సబ్బని కృష్ణ హరి,కోశాధికారి వెంకటరమణ,రోటెరీయన్స్ సుధాకర్,సంతోష్,నవీన్, ప్రిన్సిపాల్ శంకర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు

# మందమర్రి లోనీ కార్మెల్ నూతన డిగ్రీ కాలేజ్ ను ప్రారంభించిన మంత్రి వివేక్

మందమర్రి టౌన్ ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక)



మందమర్రి లో ఏర్పాటు చేసిన,కార్మెల్ కొత్త డిగ్రీ కాలేజ్,ను తెలంగాణ రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి, వివేక్ వెంకటస్వామి, ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా,మంత్రికి విద్యార్థులు, స్కూల్ సిబ్బంది ఘన స్వాగతం పలికారు.మంత్రి మాట్లాడుతూ,ఈ కాలేజ్ తెరుచుకోవడంతో ఇక్కడి పిల్లలకు ఉన్నత చదువుల అవకాశాలు పెరుగుతాయి. మంచి విద్య అందించడానికి ఇది ఉపయోగపడుతుంది. పట్టణ, పల్లెల్లో విద్యా సదుపాయాలు పెంచడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది,

మందమర్రిలో ఈ డిగ్రీ కళాశాల ప్రారంభం అవ్వడం వలన విద్యార్థులకు చాలా మంచి అవకాశం ఉంటుందని మంత్రి వివేక్ వెంకటస్వామి, పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, టీచర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు పాటు పడాలి

**-జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి**
**-డ్రగ్స్ రహిత జిల్లాగా ముందు ఉంచాలి**
**-జిల్లాలో అవగాహన సదస్సుల ద్వారా యువతకు అవగాహన కల్పించాలి.**





సికింద్రాబాద్/కంటోన్మెంట్ ఆగస్ట్13తెలంగాణ పత్రిక : మాదకద్రవ్యాల నిర్మూలనకై పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారుల కు సూచించారు.బుధవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలో మాదకద్రవ్యాల నిర్మూలనకై ప్రతి ఒక్కరు ముందుకు రావాలని మాదక ద్రవ్యాల వినియోగం వలన జరిగే నష్టాలను వివరిస్తూ,నివారించడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగం వల్ల యువత వారి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోరాదని పిలుపునిచ్చారు.ముఖ్యంగా ముందు నుంచే పిల్లలకు మన సంస్కృతి, సంప్రదాయాల పై అవగాహన కల్పించాలని, చెడుకు దూరంగా ఉండే విధంగా చూడాలని అన్నారు. డీ-ఎడిక్షన్ కేంద్రాలలోమాదక ద్రవ్యాల కు అలవాటు పడిన వారికి చికిత్సలు అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. నషా ముక్త్ భారత్ అభియాన్ (ఎన్ఎంబిఏ) క్యాంపెయిన్ 5 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా అధికారులు, ఉద్యోగులు అలాగే సిబ్బందితో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ముకుందరెడ్డి,జిల్లా రెవెన్యూ అధికారి వెంకటాచారి,దివ్యాంగులు, వయోవృద్ధులు, ట్రాన్స్‌జెండర్ వ్యక్తుల సాధికారిత శాఖ సహాయ సంచాలకులు రాజేందర్,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ భవన్,ఖమ్మం తాతామధుసూదన్ MLC, జిల్లా పార్టీ అధ్యక్షులు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయి. మంత్రులు నివాసం ఉండే ఏరియాలోనే దొంగలు మారణాయుధాలతో తిరుగుతున్నారు. సత్తుపల్లి, ఖమ్మంలో దొంగతనాలతో జనం భయపడుతున్నారు. ఖమ్మం జిల్లాలో ప్రజలు భయంతో జీవిస్తున్నారు. అసాంఘిక కార్యకలాపాలకు ఈ జిల్లా అడ్డాగా మారింది. ఖమ్మం జిల్లా లో గంజాయి పై తక్షణ ఉక్కు పాదం మోపాల్సిన అవసరం ఉంది - గంజాయి అమ్మకాలు, వాడకం విపరీతంగా పెరిగింది. గంజా మత్తులు దాడులు, ప్రతిదాడులు చేసుకుంటున్నారు. జిల్లా పోలీసు వ్యవస్థను కేవలం ముగ్గురు మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకు మాత్రమే పరిమితమైంది. నాకాబంధీ లేదు. కార్డెన్ సెర్చ్ నిర్వహించడం లేదు. సీసీ కెమెరాలు పని చేయడం లేదు. ఒక్కొక్క పోలీసు స్టేషన్ నుంచి ముప్పై నలభై లక్షలు మంత్రుల పర్యటనలకు డిజిల్ ఖర్చు అవుతోందని పోలీసులు వాపోతున్నారు. పోలీసులు, జిల్లా అధికారులు మంత్రుల సేవలో ఉండి కుటుంబాలకు కూడా దూరం అవుతున్నారు. మంత్రుల మాదిరిగానే, భార్య పిల్లలతో, కుటుంబంతో ప్రశాంతంగా గడిపే పరిస్థితి జిల్లా అధికారులకు కూడా కల్పించడం ఉద్యోగస్తులను హీనం చూస్తున్నారు.తాతా మధుసూదన్, ఎమ్మెల్సీ నేడు తెలంగాణ భవన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం, ఖమ్మం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఎమ్మెల్సీ %6% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ, "ఖమ్మం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయని ఆరోపించారు. మంత్రులకు అభివృద్ధి చేతగాదని, అభివృద్ధి అనే మాట పక్కన పెడితే ప్రత్యేకించి ఈ ఖమ్మం జిల్లాలో గతంలో ఎప్పుడు లేని విధంగా శాంతి భద్రతలు ప్రమాదంలో పడి, ప్రజల ఆస్తులకు, ప్రాణాలకు, మానాలకు భంగం కలిగే రోజులు వచ్చాయని మండిపడ్డారు. ఉద్యమాల ఖిల్లా అని చెప్పుకున్నటువంటి ఖమ్మం జిల్లాలో ఈ రోజు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందన్నారు. జిల్లా ముగ్గురు మంత్రులు కూడా సిగ్గుతోనే తలవంచుకోవాల్సిన పరిస్థితి దాపురించిందని, ప్రజలు భయంతో జీవిస్తున్నారు. ఏం జరుగుతుందో అర్థం కాని పరిస్థితి. భార్య భర్త స్వేచ్ఛగా షాపింగ్ కి వెళ్లే పరిస్థితి లేదు, ఏ దొంగ వచ్చి మెడలో మంగళసూత్రాలు లాక్కెళ్తారో అని భయం తో బిక్కుబిక్కుమంటూ ఉన్న దారుణమైన పరిస్థితి తీసుకొచ్చారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సీనియర్ మంత్రులుండి ఏం లాభం, ముగ్గురు మంత్రులున్న జిల్లాలో ఇంత దారుణమైన పరిస్థితులంటే ఎలా..? అంటూ ప్రశ్నించారు. మొన్న సత్తుపల్లిలో సింగరేణి ఎంప్లాయిస్ క్వార్టర్స్ లో దోపిడీ, నిన్న ఖమ్మం బొమ్మరిల్లు అపార్ట్మెంట్స్ లో కూడా వారి జీవితాంతం సంపాదించుకున్నటువంటి ఆ సంపాదనని దొంగలు దోచుకుపోయారని గుర్తు చేశారు. గోపాలపురంలో గంజాయి ఆగడాలు, దాడుల పట్ల తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. ఏకంగా మంత్రులు నివాసం ఉంటున్న కాలనీల్లోనే దొంగలు మారణాయుధాలు పట్టుకొని తిరుగుతున్న సీసీ ఫుటేజ్ వైరల్ గా మారిందని, ప్రజలంతా దొంగల స్వైర విహారాన్ని సెల్‌ఫోన్లలో వీక్షిస్తున్నారని తెలిపారు. దొంగతనాలే కాదు, ఈ జిల్లాలో గంజాయి వ్యాపారం అనేది మూడు పువ్వులు,ఆరుకాయలుగా వెలసిల్లుతోందని, ఖమ్మం గోపాలపురం రోడ్డుమీద గంజాయి తీసుకున్న పోకిరి వెధవలు కత్తులు పట్టుకొని స్వైర విహారం చేస్తున్నారని మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఖమ్మం జిల్లాలో ఉన్న హోటల్స్ లో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిపోయి - పేకాట, గంజాయి, మందు కేంద్రాలుగా మారాయని తెలిపారు. ఇన్ని బార్లు, వైన్సు, రెస్టారెంట్లు ఉండగా హోటళ్లలో తాగాల్సిన అవసరం ఏంటని ప్రశ్నించారు. పోలీసు వ్యవస్థను పూర్తిగా మంత్రుల ప్రోటోకాల్ డ్యూటీలకే వాడుతూ, వారిని వారి ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తించడానికి సమయం లేని పరిస్థితి తీసుకొచ్చారని తాతా మధుసూదన్ ఘాటుగా స్పందించారు. మంత్రులు అత్యంత దారుణమైన భాషను ఉపయోగిస్తున్నారని ఉద్యోగులు వారి ఆవేదన వెళ్లగక్కుతున్నారని, కొందరు ఉద్యోగులు, పోలీసు అధికారులు తమకు మొరపెట్టుకున్నారని తాతా మధుసూదన్ తెలిపారు. మీ హంగు ఆర్భాటాలకు ఉద్యోగస్తులని బలి చేయొద్దని డిమాండ్ చేశారు. ఉద్యోగ సంఘాల నాయకులు కూడా ఈరోజు మాట్లాడలేని పరిస్థితులలో ఉన్నారని, ఉద్యోగుల పట్ల పాశవికంగా వ్యవహరించవద్దని మంత్రులకు హితవు పిలికారు. కార్డన్ సెర్చ్ లు మర్చిపోయారు. ఈ జిల్లా ప్రజల యొక్క హక్కుల్ని , స్వేచ్ఛని కాపాడటం కోసం మిమ్మల్ని ఎన్నుకున్నారు, ఈ జిల్లాలో శాంతి,భద్రతలను పరిరక్షించాలని ప్రజలకు ఒక భరోసా ఇవ్వాలని తాతా మధుసూదన్ డిమాండ్ చేశారు. పోలీస్ స్టేషన్లు కూడా ఇవ్వాళ సెటిల్మెంట్లకు అడ్డాగా మారిపోయాన్నారు. రియల్ ఎస్టేట్ పంచాయితీలు, సెటిల్మెంట్లలో కూడా కొంతమంది పోలీసు అధికారులు కూడా తలదూరుస్తున్నారు. ప్రజలు తిరగబడక ముందే వారిపై చర్య తీసుకోవాలని కోరారు. ప్రజలకు జవాబుదారిగా ఉండాల్సిన వాళ్లు కూడా దోపిడిలలో పాత్ర పోషిస్తున్నారు. కాబట్టి వీటి మీద తక్షణం చర్య తీసుకోవాలి. జిల్లా అధికారులు కఠినంగా దీని మీద స్పందించాలి ఈ జిల్లాలో ఉన్న ముగ్గురు మంత్రులు కూడా బాధ్యత తీసుకోవాలి" అని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, నగర పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, ఖమ్మం రూరల్ మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, నేలకొండపల్లి మండల పార్టీ అధ్యక్షులు ఉన్నం బ్రహ్మయ్య, కార్పొరేటర్ - బిఆర్ఎస్ పార్టీ మున్సిపల్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఖమర్, ఉద్యమకారులు - నాయకులు బొమ్మెర రామ్మూర్తి, ఉప్పల వెంకటరమణ, బిచ్చాల తిరుమలరావు, పగడాల నరేందర్, లింగనబోయిన సతీష్, నాయకులు బలుసు మురళీకృష్ణ, మహమ్మద్ రఫీ, చీకటి రాంబాబు మరియు తదితరులు పాల్గొన్నారు.

# రానున్న రెండు రోజులు బారీ నుండి అతి భారీ వర్షాలు

**- గ్రామీణ ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి**
**- అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదు**
**-రూరల్ ఎస్సై లక్ష్మయ్య**




తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 13: ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వాగులు, కాలువలు ఉధృతంగా ప్రవహిస్తున్నాయని అలాంటి సమయంలో ఎవరూ కూడా దాటే ప్రయత్నం చేయకూడదని, అత్యవసరం అయితే తప్ప ఎవరూ బయటికి వెళ్ళకూడదని రూరల్ ఎస్సై లక్ష్మయ్య ప్రజలకు సూచించారు. అదేవిధంగా పాడుబడిన మిద్దెలు, పడిపోయే స్థితిలో ఉన్న ఇళ్లల్లో, చెట్లకింద, వాగులవద్ద ఉండవద్దని సూచించారు. ముఖ్యంగా వచ్చే రెండు రోజులు ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని, ఏవైనా ఇబ్బందులు కలిగితే వెంటనే 100 డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. వ్యవసాయ పనులు ప్రారంభం కావడంతో రైతులు పొలాల్లోకి వెళ్లి వర్షం కురుస్తున్న సమయంలో విద్యుత్ మోటార్ల వద్దకు వెళ్లి స్విచ్ ఆన్ చేయవద్దని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్ల పక్కన వున్న విద్యుత్ స్తంభాలు పట్టుకుంటే విద్యుత్ షాక్ కొట్టే ప్రమాదం ఉందని అప్రమత్తంగా ఉండాలి. అదేవిధంగా లావుడుతాండ రామన్నపేట వాగు , తడకమళ్ళ గ్రామ శివారులోని పిల్లవాడు వరద వృద్ధితం వల్ల ఒక 1 లేదా రెండు అడుగుల ఎత్తు వరద ప్రవహిస్తున్నందున అటువైపు ఎవరు నడవకుండా మోటార్ సైకిల్ పైన వెళ్లేటువంటి వాహనదారులు ప్రజలు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మార్కెట్లో మరుగుదొడ్లు లేక వినియోగదారులు ఇబ్బందులు



మందమర్రి టౌన్ ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక) మందమర్రి మార్కెట్ లో సామూహిక మరుగుదొడ్లు లేక కొనుగోళ్ల కోసం వచ్చే వినియోగదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం వందల సంఖ్యలో ఇక్కడి నుంచి మంచిర్యాల, గోదావరిఖని, కరీంనగర్, బెల్లంపల్లి కాగజనగర్ ఇతర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారు. అంతేకాకుండా చాలామంది వివిధ పనుల నిమిత్తం మార్కెట్ కు వస్తూ పోతూ ఉంటారు. మరుగుదొడ్లు అందుబాటులో లేవు. చెన్నూరు ఎమ్మెల్యేగా వివేక్ వెంకటస్వామి, గెలిచిన తర్వాత రెండేళ్ల క్రితం మరుగుదొడ్డి నిర్మాణ పనులను అట్టహాసంగా ప్రారంభించారు. పనులు కూడా 80 శాతం పూర్తి అయింది. అనంతరం వివిధ కారణాలతో పనులు నిలిచిపోయాయి. దీంతో ముఖ్యంగా మహిళలు పడుతున్న బాధలు వర్ణనాతీతంగా మారాయి.

# చనిపోయిన కుటుంబానికి పరామర్శ



మందమర్రి టౌన్ ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక) మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు షబ్బీర్ ( సజ్జు ) అన్న పెద్ద మజీద్ పెద్దమనిషి, మరణించిన వార్త తెలిసి మంత్రి వివేక్ వెంకటస్వామి,వారి నివాసానికి వెళ్లి ఆ కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. వారి వెంట పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

## మాదాసు పరుశురాం పార్థివ దేహానికి నివాళులర్పించిన బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు కురి మెల్ల శంకర

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ 13 ఆగస్టు ( జనం న్యూస్ )



ఈరోజు రామాంజనేయ కాలనీ పంచాయితీల నివాసం ఉంటున్న మాదాసు పరుశురాం 63 సంవత్సరాలు రాత్రి 10 గంటల ప్రాంతంలో కరీంనగర్ ఏరియాలో అకస్మాత్తుగా గుండె పోటుతో మరణించడం జరిగింది కొత్తగూడెం నియోజకవర్గ బహుజన్ సమాజ్ పార్టీ అధ్యక్షుడు కురిమెల్ల శంకర్ నివాళులర్పిస్తూ వారు నాయి బ్రాహ్మణ సేవా సంఘం లో కీలకమైన వ్యక్తిగా సేవలు అందించిన మంచి వ్యక్తి అని జరిగిన మరణ వార్తను నేను జీర్ణించుకోలేకపోయానని అతని యొక్క వ్యక్తిత్వాన్ని కొనియాడారు కొత్తగూడెం నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తమ సెలూన్ షాపులు పూర్తిగా బంధు పాటించి అంతిమ దహన సంస్కారంలో పాల్గొని నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తూముల శ్రీనివాస్ సీనియర్ నాయకులు కురుమళ్ళ దుర్గయ్య జిల్లా అధ్యక్షులు కడియాల సత్యనారాయణ జిల్లా గౌరవ అధ్యక్షులు మల్లెల నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి తూముల సదానందం, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు కురిమెళ్ళ వెంకన్న మాదాసు, సత్యనారాయణ, ఉరిమెళ్ళ రాజు రవికుమార్ కంది వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

# డి సి హెచ్ ఎస్. వైద్య సేవ అభినందనీయం

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- ఆగస్టు 13. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో ని వైద్య విధాన పరిషత్ సామాజిక ఆరోగ్య కేంద్రంలో, బుధవారం రోజున ఉదయం మూడు పార్వతి, భర్త: కిష్ట, గుండెంగ లోని వాగ్య తండకు చెందిన, నిండు చూలాలు డెలివరీ కేసు నమోదై తప్పనిసరిగా బుధవారం రోజున ఆపరేషన్ చేయాల్సిన పరిస్థితి ఉత్పన్నమైన క్షణంలో, స్థానిక గూడూరు మత్తు డాక్టర్ శ్రీనివాస్ కు అకస్మాత్తుగా హైబీపి రెండు వందలకు పైగా పెరిగి, పేషెంట్ కు ఆపరేషన్ థియేటర్లో మత్తు ఇచ్చే పరిస్థితిలో లేని అత్యవసరమైన క్షణములో, మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ చింత రమేష్ (డి సి హెచ్ ఎస్.) కు విషయం తెలపగా, జిల్లా కేంద్రం ఆస్పత్రులలో ఉన్న పనులను సైతం తృనప్రాయముగా తృజించి, తన హోదాను సైతం పక్కకు పెట్టి, మానవతా దృక్పథంతో, గూడూరు మండల మేజర్ గిరిజన ప్రభుత్వ ఆసుపత్రికి ఉటాఫుటీన తరలివచ్చి, గతంలో తాను మత్తు డాక్టర్ విధులు నిర్వర్తించిన నేపథ్యంలో, ఆస్పత్రి థియేటర్ లోని పేషెంట్ కు సరైన టైంలో మత్తును ఇచ్చి, ఆపరేషన్ ను, ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్ తో సక్సెస్ చేయడంతో, పాపపు జన్మనిచ్చిన తల్లి, పాప తల్లి ఇరువురు క్షేమంగా బయటపడ్డారు. ఇదంతా తనకు వైద్య సేవ పై ఉన్న మమకారంతో, సేవా దృక్పథంతో, మరో పక్క నిండు గర్భిణి ప్రాణం ముఖ్యం. ఈ రెండు కారణాలతోనే, మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ చింత రమేష్ ( డి సి హెచ్ ఎస్) సేవ దృక్పథం తోటే ఇదంతా చేశారని, గూడూరు మండల ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న నాయక్ వ్యాఖ్యానించారు. వైద్యం పట్ల ఇలాంటి సేవా దృక్పథం ఉన్న డాక్టర్ లే, ఈ గూడూరు మండల మేజర్ గిరిజన ప్రభుత్వ ఆసుపత్రికి కావాలని, ఒక రోగి పట్ల ఉన్నతమైన స్థానంలో ఉండి, తక్షణమే స్పందించి, నిండు చూలాలు డెలివరీకి సహాయ సహకారాలను అందించిన, మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వాసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ చింతా రమేష్ (డిసిహెచ్ఎస్) రోగులు, గూడూరు మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## తాను మరణించిన..మరో ఆరుగురి జీవితాలకు వెలుగులు ప్రసాదించిన బండి కిరణ్ గౌడ్ ఏనాటికైనా చిరంజీవుడే!

-రెండు కిడ్నీలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తుల అవయవ దానం చేసిన బండి కిరణ్ గౌడ్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 13 (తెలంగాణ పత్రిక):



తాను మరణించిన తన అవయవాల దానంతో మరో ఆరుగురి జీవితాల్లో వెలుగులు ప్రసాదించిన బండి కిరణ్ గౌడ్ ఏనాటికైనా చిరంజీవుడి లాగానే వర్ధిల్లుతాడు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని ఆకినపల్లి గ్రామానికి చెందిన చిట్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు..మాజీ సర్పంచ్ బండి సుదర్శన్ గౌడ్-వజ్రమ్మ దంపతులు ఇద్దరు కుమారులు ఒక కుమార్తెకు జన్మనిచ్చినారు. అందులో పెద్ద కుమారుడు బండి కిరణ్ గౌడ్ వెటర్నరీ డాక్టర్ గా హైద్రాబాద్ లో పనిచేస్తున్నాడు. కూతురు నిర్మలకు వివాహం జరిగి హన్మకొండలో గృహిణిగా స్థిరపడింది. చిన్న కుమారుడు క్రాంతి లండన్ లో స్థిరపడ్డాడు. కాగా గత నెల జూలై 27న పెద్ద కుమారుడైన బండి కిరణ్ గౌడ్ హైద్రాబాదులో తాను నివాసం ఉంటున్న ఇంటి మెట్ల పైనుండి జారిపడి తలకు తీవ్ర గాయాలు కావడంతో..కుటుంబ సభ్యులు ఆయనను హైద్రాబాద్ లోని ఒక ప్రైవేట్ ఆస్పత్రికి తీసుకెళ్లగా..వైద్యులు వైద్య పరీక్షలు చేసి బండి కిరణ్ గౌడ్ కోమాలోకి వెళ్లి బ్రెయిన్ డెడ్ అయ్యాడని తెలిపారు. వైద్యులు, జీవన్ దాన్ సభ్యుల సూచనల మేరకు పుట్టెడు దుఃఖంలో ఉన్న తల్లిదండ్రులు తన కుమారుడి అవయవాలను మరో ఆరుగురికి దానం చేయడానికి అంగీకరించి గొప్ప మనసును చాటుకున్నారు. మరణించిన బండి కిరణ్ గౌడ్ 2 కిడ్నీలు, గుండె, కాలేయం, ఊపిరితిత్తులను మరో ఆరుగురికి దానం చేశారు. మరణించిన తన కుమారుడు ఆ ఆరుగురి జీవితాల్లో బతికే ఉంటాడని తల్లిదండ్రులు ఆ విధంగా ఆనందాన్ని వ్యక్తపరచడం వారి గొప్ప వ్యక్తిత్వానికి నిదర్శనం.

## భారీ వర్షాల కారణంగా ప్రజలెవరూ బలి కావద్దు

-దంచి కొడుతున్న వానలు

-అత్యావసరమైతేనే బయటకు రావాలి

మోతె , ఆగస్టు 13 తెలంగాణ పత్రిక బుధవారం



మండలం లోని రెండు రోజులుగా వర్షాలు దంచి కొడుతున్నాయి రాష్ట్ర ప్రభుత్వం మరియు వాతావరణ శాఖ సూచనల ప్రకారం గడిసిన రోజు నుంచి నేడు మరో మూడు నుంచి ఐదు రోజుల వరకు విపరీతంగా భారీ వర్షాలు పడనున్నట్లు ఈ బారి వర్షాలు కురుస్తున్న సమయంలో ప్రజలెవరూ బయటకు రావద్దని అనుకోకుండా బారి వర్షాల కారణంగా బలికావద్దని తెలిపారు జిల్లా కలెక్టర్ ఆదేశాల ప్రకారం మండల స్థాయి అధికారులకు ఆదేశాలు జారీ చేస్తూ ప్రతి గ్రామం లో ఎలాంటి పురాతన భవనాలు కట్టడాల వైపుకు ప్రజలు ఎవరు వెళ్ళవద్దని అవసరమైతే తప్ప బయటకు వెళ్ళవద్దని ప్రమాదాల బారిన పడకుండా జాగ్రత్త లు తీసుకోవాలని సూచించారు గ్రామాలలో చెరువులు కుంటలు నిండుగా పారి ప్రవహించడం తో ప్రమాదవా శత్తు మునిగి పోవడం సెల్ ఫోన్ ల తో ఫోటోలు తియ్యడం వంటివి చేయవద్దని తహసీల్దార్ యం వెంకన్న , మండల అభివృద్ధి అధికారి ఆంజనేయులు , యస్ ఐ టి అజయ్ కుమార్ , లు ఒక ప్రకటనలో తెలియజేశారు ఆయా గ్రామాలలో నిరాశ్రాయులు ఉంటే యం పి డి ఓ కార్యాలయం లో ఆశ్రయం పొందాలని కోరారు చేపల వేటకు ఎవరు వెళ్ళవద్దని తెలిపారు అనుకోని ప్రమాదం బారిన పడకుండా ముందస్తు చర్యలో భాగంగా కాంట్రోల్ రూమ్ నెంబర్ 6281492368 కు సమాచారం అందించాలని కోరారుద

## దేశ ఐక్యత..దేశభక్తి భావనతో..దేశాన్ని మరింత శక్తివంతంగా చేసేందుకే హర్ ఘర్ తిరంగా యాత్ర

-బిజెపి మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 13 (తెలంగాణ పత్రిక):



దేశ ఐక్యత, దేశభక్తి భావనతో..దేశాన్ని మరింత శక్తివంతంగా చేసేందుకే ప్రధాని నరేంద్ర మోడీజీ నాయకత్వంలో హర్ ఘర్ తిరంగా యాత్ర ఉద్యమం ప్రారంభమైందని బిజెపి మొగుళ్లపల్లి మండల అధ్యక్షుడు మోరే వేణుగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం హర్ ఘర్ తిరంగా యాత్ర ఉద్యమంలో భాగంగా భారతీయ జనతా పార్టీ మొగుళ్లపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థులతో జాతీయ జెండాలను చేతభూని జాతీయ గీతాపాలనలతో..స్వాతంత్ర్య సమరయోధులను తలుచుకుంటూ..వాడ వాడలా తిరంగా యాత్రను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసినటువంటి మోరే వేణుగోపాల్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులను, బిజెపి శ్రేణులను, ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. స్వాతంత్ర్య సమరయోధులు తమ త్యాగం, దీక్ష, అంకితభావంతో భారత స్వప్నాన్ని సాకారం చేయడానికి వారు చేసిన కృషి ఎనలేనిదన్నారు. ప్రతి భారతీయుడు తన ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి హర్ ఘర్ తిరంగా యాత్ర అనే దేశభక్తి ఉద్యమంలో భాగస్వాములు కావాలని వేణుగోపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండారి రవీందర్, బండారి శ్రీనివాస్, అరికాంతపు కృష్ణారెడ్డి, పులి వెంకట్ రెడ్డి, వంగ రవి తదితరులు పాల్గొన్నారు.

# డ్రైనేజీ లేక మురికి నీరు తాగునీటిలో కలుషితం

-పట్టించుకోని పంచాయతీ అధికారులు

-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న స్థానికులు

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 13





రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట గ్రామ పంచాయతీ పరిధిలోని బరిగేలాగూడెం కాలనీలో గత ఎనిమిది నెలల నుండి దుబ్బాక పోచమ్మ గుడి నుండి ప్రభుత్వ దావఖనకు వెళ్లే దారిలో ఉన్న 5 ఇండ్ల యొక్క బాత్రూం మురికి నీరు డ్రైనేజీ లేక సిసి రోడ్డు పైకి నేరుగా గ్రామపంచాయతీ బోర్ లో కలుస్తున్నావని అదే నీరును సప్లై చెయ్యడంతో త్రాగి వారికి అనారోగ్యం వచ్చి దావఖాన్ ల చుట్టూ తిరుగుతున్నాం అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు గతంలో అప్పటి ఈవో లక్ష్మణ్ కి పలుమార్లు సోషల్ మీడియా వాట్సాప్, ఫోన్ తోపాటు రాత పూర్వకంగా రాసి ఇచ్చిన శాశ్వత పరిస్కారం చూపలేకపోయారు అతను బదిలీ అయి వెళ్ళిపోయిన తరువాత వచ్చిన ఈవో వినీల్ రెడ్డి కి గత నెల రోజుల క్రిందట ఈ సమస్య తొందరగా పరిష్కరించాలని రాత పూర్వకంగా రాసి ఇస్తే సైట్లోకి వచ్చి చూసి రెండు రోజులలో కచ్చ డ్రైనేజీ ఏర్పాటు చేసి మురుగు నీరు బోర్ వద్దకు రాకుండ చేస్తానని, అలాగే మురికి నీరు వచ్చే ఇండ్ల వారితో మాట్లాడి ఆ మురికి నీరుని బోరు వద్దకు రాకుండ కచ్చ డ్రైనేజీ లోకి నేరుగా వెళ్లేలా పైపులు వేపిస్తానని చెప్పి వెళ్ళినారు ఇప్పటి 15 రోజులకు పైన అయిన కూడ ఈ సమస్య పరిస్కారం కాలేదంటే ఈవో కి ఇక్కడ సమస్య లేదని అనుకుంటున్నారా వర్షాలు కురిస్తే వచ్చే వర్షపు నీరు ఈ మురికి నీటిలో కలిసిపోయి బోర్లోకి వెళ్లి పక్కన ఉన్న సి సి రోడ్డు పైన నిలువ ఉండి నడవడానికి విలులేకుండా ఉన్నది ఒక్క సమస్యను అధికారి ఎవరైనా 8 నెలలుగా పరిష్కరించకపోవడం చాల బాధాకరం, రెండు రోజులలో సమస్య ఇలానే ఉండి పరిస్కారం కాకూంటే ఈవో నిర్లక్ష్యంగా భావిస్తూ పై అధికారులు దృష్టికి తీసుకెళ్లడం జరుగుతుందని స్థానికులు తెలిపారు

# ఆరుట్లలో చురుగ్గా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు

-అర్హులైన అందరికీ ఇందిరమ్మ ఇండ్లు

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

-మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి

మంచాల ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక):-



ప్రతీ పేదవాడు ఆత్మగౌరవంతో బతకాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ప్రభుత్వం ఇస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి,మంచాల సహకార సంఘం చైర్మన్ వెదిరే హనుమంత్ రెడ్డి అన్నారు.బుధవారం ఆరుట్ల గ్రామంలోని ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారులు బొద్రమోని రజితసుధాకర్ తన ఇంటికి స్లాబ్ వేయడం జరిగింది.ఈ సందర్భంగా ఆరుట్ల లోని ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు హాజరై నిర్మాణ పనులను పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ లబ్దిదారులు వేగంగా ఇండ్ల నిర్మాణాలు చేసుకొని ప్రభుత్వ సాయాన్ని పొందాలని కోరారు.ఈ యొక్క కార్యక్రమంలో మాజీ ఎంపిటీసీ కావలి శ్రీనివాస్,ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ,కంబాలపల్లి బుగ్గరాములు,మార లక్ష్మణ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి దాసరమోని రమేష్,నాయకులు మార సురేష్,అంతటి రాజు గౌడ్,తలారీ కృష్ణ,భాస్కర్,రైనా,చెనమోని శంకర్,చీరాల జంగయ్య,ఎండి అశ్రఫ్ తదితరులు పాల్గొన్నారు

# మాదకద్రవ్యాల పై విద్యార్థులకు అవగాహన కల్పించిన

-ఎస్ ఐ రావుల రణధీర్ రెడ్డి

నర్సంపేట ఆగస్టు 13 తెలంగాణ పత్రిక



మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ. నేను మారక ద్రవ్యాలపై జరుగుతున్న పోరాటంలో క్రియాశీల భాగస్వాములు అవుతామని మేము డ్రగ్స్ రహిత జీవన శైలిని అనుసరిస్తూ మాతోపాటు ఏ ఒక్కరు డ్రగ్స్ బారిన పడకుండా ఉండడానికి కృషి చేస్తామని. డ్రగ్స్ అమ్మకం కొనుగోలు అక్రమ రవాణా చేసే వ్యక్తుల సమాచారాన్ని సంబంధిత అధికారులకు తెలియజేస్తామని. మేము డ్రగ్స్ రహిత సమాజం కోసం మా వంతుగా కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాము. విద్యార్థులతో ప్రతిజ్ఞ చేపించి. శ్రీఆదర్శవాణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ దుగ్గొండి బ్రాంచ్ లో విద్యార్థిని విద్యార్థులకు సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్సై రావుల రణధీర్ రెడ్డి . ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో ఆన్లైన్ మోసాలు డేటా హాకింగ్ ఫేక్ అకౌంట్ వంటి సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని. నేరాలు పెరిగిపోతున్న నేపథ్యంలో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని, మొబైల్ ఫోన్ లకు దూరంగా ఉండాలని, విద్యార్థులకు ఉపాధ్యాయులు సైబర్ నేరాలపై ప్రతినెల ఒక క్లాస్ తీసుకోవాలని కోరారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లో వస్తున్న ఫేక్ మెసేజ్లను ఇతరులకు షేర్ చేయకూడదు అని అలాగే విద్యార్థులు మొబైల్ పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలియకుండా మీ అకౌంట్లో మనీ ఇతర అకౌంట్లకు ట్రాన్స్ఫర్ జరిగినట్లు అయితే 1930 నెంబర్ ద్వారా వెంటనే ఫిర్యాదు చేయాలని ఎస్సై రణధీర్ రెడ్డి తెలిపారు, ఈ కార్యక్రమంలో శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి మాట్లాడుతూ విద్యార్థులు ముఖ్యంగా మాదక ద్రవ్యాలు పాను గుట్కా గంజాయి వంటి వాటికి దూరంగా ఉండాలని తెలియజేశారు. ప్రస్తుత కాలంలో అనుమానాస్పదంగా అనవసరమైన లింకులు పాస్వర్డ్ మొబైల్ ఫోన్ లో వస్తున్నాయని అటువంటి వాటికి దూరంగా ఉండాలని విద్యార్థిని విద్యార్థులు మొబైల్ ఫోను వాడే సమయంలో తమ తల్లిదండ్రుల బాధ్యత ఎంతగానో ఉంటుందని విద్యార్థులు మొబైల్ ఫోన్ వాడకం ఎంతవరకు అవసరం అనే దానిపై తల్లిదండ్రులకు అవగాహన ఉండాలని విద్యార్థులకు అవసరమైన చానల్స్ మాత్రమే వాడకంలో ఉంచాలని ఇతర యాప్ లను డౌన్లోడ్ చేయొద్దు అని విద్యార్థులకు తల్లిదండ్రులకు ఈ విషయం చేరేలా ఉపాధ్యాయులను వివరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ ఎన్ స్రవంతి డైరెక్టర్ కవిత బిక్షపతి మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఎల్ఐసీ డెవలప్మెంట్ ఆఫీసర్ ద్వారా ఏజెంట్ పుట్టినరోజు ఘనంగా నిర్వహణ

(తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)






ఎల్ఐసీ డెవలప్మెంట్ ఆఫీసర్ గౌరిశెట్టి పవన్ కుమార్ తనకు అత్యంత సన్నిహితుడైన, ప్రతిభావంతుడైన ఏజెంట్ నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను ఎంతో ఉత్సాహభరితంగా నిర్వహించారు. వరంగల్లో జరిగిన రెండు రోజుల సేల్స్ ట్రైనింగ్ కార్యక్రమానికి హాజరైన పవన్ కుమార్ , అదే రోజున ప్రవీణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు జరుపుకుంటున్నారన్న విషయం తెలిసిన వెంటనే, మిగిలిన ఏజెంట్లు, మిత్రులతో కలిసి కేక్ కట్ చేసి, శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ "నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి ఎంతో శ్రద్ధగల, క్రమశిక్షణతో కూడిన వ్యక్తి. కేవలం ఐదేళ్లలోనే %వీణ=ు% స్థాయిని సాధించడమంటే అది అతని అంకితభావం, శ్రమ ప్రతిఫలం. మేమిద్దరం కలిసి చాలా ప్రాంతాల్లో జాయింట్ కాల్స్ చేసి మంచి వ్యాపారం తీసుకురాగలిగాం. అతను నాకు ఏజెంట్ మాత్రమే కాదు, సహచరుడు, సన్నిహితుడు." అని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలో నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి, మాట్లాడుతూ "పవన్ నాకు పరిచయం కావడం నా అదృష్టం. మేమిద్దరం ఒకే ఆలోచనా ధోరణి కలవాళ్లం. కలిసి పనిచేసిన ప్రతీ క్షణం ఎంతో నేర్పింది. నా విజయానికి కారకుడు పవన్ గారే అని పుట్టినరోజును ఆయన సమక్షంలో జరుపుకోవడం నా జీవితంలో మరపురాని రోజు" అని ఉద్వేగంగా పేర్కొన్నారు. ఈ వేడుకలో మిత్రులు రేణిగుంట్ల సుధాకర్, లింగంపల్లి శ్రీనివాస్, సర్వాన్ రవి, శ్రావణ్, వరప్రసాద్, వెంకన్న, భగత్ మహేష్ బాబు తదితరులు పాల్గొని వేడుకను ఉత్సాహభరితంగా మార్చారు. కేక్ కట్టింగ్, శుభాకాంక్షలు, మిత్రుల ఆత్మీయత మధ్య ఈ వేడుక ఎంతో ఆనందంగా జరిగింది.

# నర్సప్పగూడ ఎస్సీ కాలనీలో సీసీ రోడ్లకు శంకుస్థాపన

-14 లక్షల రూపాయల వ్యయంతో పనులు ప్రారంభం - కావలి కృష్ణ యాదవ్

తెలంగాణ పత్రిక



నందిగామ మండల పరిధిలోని నర్సప్పగూడ గ్రామ ఎస్సీ కాలనీలో 14 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. మంగళవారం జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కావలి కృష్ణ యాదవ్ శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా కావలి కృష్ణ మాట్లాడుతూ"మా ప్రియతమ నాయకుడు, షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకరన్న ఆధ్వర్యంలో గ్రామ అభివృద్ధి పనులు వేగంగా సాగుతున్నాయి. ఈ సీసీ రోడ్లు పూర్తయితే కాలనీ ప్రజలకు మౌలిక సదుపాయాలు మరింత మెరుగుపడతాయి" అని అన్నారు.కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు జగ్గ శేఖర్, మాజీ ఉపసర్పంచ్ రవీందర్ ముదిరాజ్, కాట్నా బాలరాజ్, శివకుమార్, నందు, శేఖర్, రాజు తదితర కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఖమ్మం ప్రజలకు అండగా ఉంటాం: మాజీ ఎంపీ నామ

-కేటీఆర్ పిలుపుకు స్పందించిన
- మాజీ ఎంపీ నామ
-బీఆర్ఎస్ శ్రేణులు సహాయక చర్యల్లో ముందుండాలని మాజీ ఎంపీ నామ పిలుపు

(తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమై, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న పరిస్థితిపై ఆందోళన వ్యక్తం చేస్తూ, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపుకు ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు స్పందించాలని మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు బుధవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా బీఆర్ఎస్ శ్రేణులు వెంటనే వరద ప్రభావిత ప్రాంతాల్లో బాధితులకు త్రాగునీరు, పాలు, ఆహారం, దుస్తులు వంటి అవసరాలు తక్షణమే అందించాలన్నారు. ప్రభుత్వ అధికారులు, వైద్య సిబ్బంది ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని జిల్లా అధికార యంత్రాంగాన్ని కోరారు. అవసరమైనచోట ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేసి ప్రజలకు అత్యవసర వైద్య సహాయం, మందులు అందించాలన్నారు. బిఆర్ఎస్ నాయకులు సహాయక చర్యల్లో స్థానిక ప్రభుత్వ సిబ్బందితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. రాబోయే మూడు రోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని, వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రదేశాలకు తరలించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కష్టకాలంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలకు అండగా



ఉంటుందని పార్టీ కార్యకర్తలు, నాయకులు తమ వంతు సహాయాన్ని అందిస్తూ, ప్రతి ఒక్కరికీ ధైర్యం కలిగించాలి అని నామ కోరారు.

# వలిగొండ మండలం కుమ్మరి సంఘం అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేశం ఎన్నిక

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం ఆగస్టు 13.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ నందు యాదాద్రి జిల్లా కన్వీనర్ ధర్పల్లి ప్రవీణ్ కుమార్,కో కన్వీనర్ ఓరుగంటి గోపాల్ ఆధ్వర్యం లో, వలిగొండ మండల కుమ్మర సంఘం నూతన కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షులుగా బొడ్డుపల్లి వెంకటేశం గ్రామం లింగరాజు పల్లి,ఉపాధ్యక్షులుగా బేతాళ మల్లేష్ కంచనపల్లి ఓరుగంటి సాయి కిరణ్ గ్రామ అరూరు, గంగదారి నరసింహా పైల్వాన్ పురం,ప్రధాన కార్యదర్శులుగా ఆరూరు వెంకటేశం,చిత్తాపురం



మహేష్ నాగారం, సహాయ కార్యదర్శిలుగా దొడ్డారపు పరుశురాములు కేర్చుపల్లి,మాడుగుల దానయ్య వర్క్ పల్లి, గంగాధరి విక్రమ్ వలిగొండ, కోశాధికారిగా నాన్న చర్ల ఆంజనేయులు వలిగొండ, వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకోబడింది, అధ్యక్షులు బొడ్డు పెల్లి వెంకటేశం మీడియాతో మాట్లాడుతూ, ఇందుకు సహకరించిన గంగ దారి జంగయ్య. గంగాధర్ దయాకర్ నానంచర్ల రమేష్ పాలేర్ల మహేష్ కు వలిగొండ టౌన్ కమిటీ వాళ్లకు మరియు వివిధ గ్రామాల నుంచి వచ్చిన మన కుమ్మరి కులస్తులందరికీ ఈ ఎన్నిక విజయవంతం చేసినందుకు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతూ సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని కమిటీ సభ్యులతో కలిసి అభివృద్ధి కొనసాగిస్తానని మాట్లాడినారు.

# ప్రమాద స్థాయికి చేరిన "పాడుబడ్డ (మిల్లు) బావి"

-అటువైపు కన్నెత్తి చూడని మున్సిపల్ అధికారులు.

మణుగూరు ఆగష్టు 13, తెలంగాణ పత్రిక.

గత డెబ్బై సంవత్సరాల క్రిందటి పురాతన మిల్లు బావి ప్రస్తుతం వర్షాకాలం కావడంతో భావి మొత్తం చెత్తా చెదారం నీటితో నిండి పోయింది. ప్రతిరోజు వందల సంఖ్యలలో అన్నారం తదితర గ్రామాలకు జనాలు అటువైపు నుంచి ప్రయాణం కొనసాగిస్తుంటారు. మణుగూరు గాంధీ బొమ్మ సెంటర్ ప్రాంతానికి చెందిన పాడుబడ్డ (మిల్లు) బావి ని నాటి కాలంలో భూస్వామి, మణుగూరు రాజు ఆధ్వర్యంలో భావి నిర్మాణం చేపట్టారని తెలుస్తోంది. అప్పటినుండి నేటి వరకు బావి గురించి ఆలనా పాలన చూసేవారు లేరు. మణుగూరు కు చెందిన స్వయంభు నీలకంఠేశ్వర స్వామి శివాలయం కు ప్రతిరోజు, ప్రముఖ్యంగా సోమవారం వందల సంఖ్యలో భక్తులు దైవదర్శనానికి వివిధ వాహనాలలో అటువైపు ఉంచే వెళ్తూ ఉంటారు. అక్కడికి రాగానే భావిని చూసి భయకంపితులవుతున్నారు. చుట్టుపక్కన కొంతమంది



రైతులకు పొలాలు ఉన్న ఆ నీటిని ఉపయోగించుకోకపోవడంతో బావిలోని నీరంతా దుర్గంధం వెదచల్లడం తో పక్కనే ఉన్న చెరువు నుంచి పొలాలకు రైతులు నీటిని ఉపయోగిస్తున్నారు. అయితే ఉపయోగం లేని పాడుబడ్డ మిల్లు బావిని అధికారులు రాజకీయ నాయకులు చూస్తూ వెళుతున్నారు తప్ప, బావిని పూడ్చడం గాని, బావి చుట్టూ ప్రమాదాలు జరగకుండా ఫెన్సింగ్ గాని వేయకపోవడం గమనార్హం. అక్కడివారు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన ఆ బావిని పట్టించుకోవడంలేదని స్థానికులు చెప్పుకుంటున్నారు. రాత్రి పగలు అటువైపు నుంచి నడక దారిన వెళ్లాలన్న, ఇతర వాహనాలను వెళ్లాలన్న జనాలు భయపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాగే ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందో నని ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వంలో రోడ్ల నిర్మాణం డ్రైనేజీ వ్యవస్థ కోసం కోట్ల రూపాయల బడ్జెట్ ను విడుదల చేసిన కూడా, తూతూ మంత్రంగా సిసి రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ కాలువల పనులు చేపడుతున్నారు. కానీ, పొంచి ఉన్న ప్రమాదం గురించి ఆలోచించక పోవడం బాధాకరమని అక్కడివారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా మున్సిపాలిటీ కి చెందిన పాడుబడ్డ మిల్లు బావిని శుభ్రం చేసి ఉపయోగకరంగా నైనా చేయాలి లేదా, బావి నైనా పూడ్చాలి, లేదా బావి చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయాలని స్థానికులు మున్సిపల్ కమిషనర్ కు విజ్ఞప్తి చేస్తున్నారు.

# అర్హత లేని వ్యక్తులు బృంగి ఆనంద్ కుమార్ ని విమర్శిస్తారా

-కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి..

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)

కల్వకుర్తి బిజెపి పార్టీ నాయకులు కొంతమంది పనిగట్టుకుని కల్వకుర్తి శాసనసభ్యులు కసిరెడ్డి నారాయణరెడ్డి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేయడాన్ని ఖండించిన కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ పైన విమర్శలు చేశారు. దీనిని ఖండిస్తూ బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి నాయకులు ఎన్నడు ప్రజా సమస్యలపై పోరాడిన దాఖలాలు లేవు కానీ, ప్రజల కోసం నిరంతరం శ్రమించే బృంగి ఆనంద్ కుమార్ ని విమర్శించే స్థాయి మీకు ఉందా అని ప్రశ్నించారు. బిజెపి పార్టీ నాయకులు చావు



బతుకుల మధ్యలో ఉండి ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న సమయంలో ఆదుకున్న వారిపైన మీరు మాట్లాడడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. కల్వకుర్తి పట్టణ ప్రజలు గుర్తుపట్టని వ్యక్తి బిజెపి పార్టీలో చైర్మన్ అభ్యర్థిని చెప్పుకోవడం సిగ్గు చేటు అన్నారు. ప్రజల సమస్యలు ఏనాడైనా పట్టించుకున్నావా, వార్డు మెంబర్ కూడా కానీ నువ్వు ఆనంద్ కుమార్ ని విమర్శిస్తారా, వచ్చే ఎన్నికలలో మీరు ఎక్కడ పోటీ చేస్తారో చెప్పాలని కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో 7 మంది కౌన్సిలర్లు గెలవడం జరిగిందని, మీకు ఒక సీటు వచ్చిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల ను కేటాయించిన విషయం లో పార్టీలకతీతంగా బిజెపి నాయకులకు కూడా చోటు కల్పించామని అలాంటి వ్యక్తి పైన మీరు మాట్లాడే హక్కు లేదని మరోసారి ఇలాంటివి పునరావృతం అయితే తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్ల కార్యదర్శి మిరియాల శ్రీనివాస్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట అధికార ప్రతినిధి పుస్తకాల రాహుల్, స్థానిక నాయకులు తదితరులు ఉన్నారు.

# మత్తు పదార్థాల నిర్మూలన మనందరి బాధ్యత..

-విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా...
చదువుకు దగ్గరగా ఉండాలి..
-హుజురాబాద్ ఏసిపి మాధవి..

వీణవంక ప్రతినిధి, ఆగస్టు 13( తెలంగాణ పత్రిక)

వీణవంక మండల కేంద్రంలో పోలీసుల ఆధ్వర్యంలో బుధవారం బస్టాండ్ వద్ద మనవహారంగా ఏర్పడి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా గ్రామ ప్రజలతో, ఇతర పార్టీల నాయకులతో, యువకుతో,విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హుజురాబాద్ ఏసిపి మాధవి హాజరయ్యారు. గ్రామ ప్రజలను, జడ్.పి.హెచ్.ఎస్ విద్యార్థులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. సమాజంలో విద్యార్థుల పాత్ర కీలకమని, మత్తు పదార్థాలకు, మాదకద్రవ్యాలకు



విద్యార్థులు దూరంగా ఉండాలని, చదువుపై ఎక్కువ శ్రద్ధ కలిగి ఉండాలని, అప్పుడే మీరు అనుకున్న లక్ష్యాన్ని చేరుకుంటారని, ప్రతినిత్యం విద్యార్థులు తల్లిదండ్రుల ఆశయ సాధనకై నిత్యం శ్రమించాలన్నారు. సమాజంలో మత్తు పదార్థాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ఎవరికైనా మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఆచూకీ తెలిపిన మీ వివరాలను గోప్యంగా ఉంచుతామని, గ్రామాల్లో ప్రతి పౌరుడు గంజాయి లాంటి మత్తు పదార్థాలను అరికట్టవలసిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, మత్తు పదార్థాల వల్ల యువకులు, విద్యార్థులు బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని, ఉత్తమమైన గుణాలతో ఉన్నత విద్యను అభ్యసించి, ఉన్నత శిఖరాలకు ఎదిగి, దేశానికి, పుట్టిన గ్రామానికి, జన్మించిన తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఏసిపి తో పాటుగా జమ్మికుంట రూలర్ సీఐ లక్ష్మీనారాయణ, వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి, పోలీస్ సిబ్బంది, ఉపాధ్యాయులు, ఇతర పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## యువత మత్తు పదార్థాలకు బానిస కావద్దు

- నశా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వరరావు



పినపాక, ఆగష్టు 13(తెలంగాణ పత్రిక)

మత్తు పదార్థాలకు , మాదకద్రవ్యాలకు యువత బానిసలైపోతున్నారని, ముఖ్యంగా విద్యార్థుల్లో ఎక్కువ శాతం మందిలో ఈ వ్యసనం తీవ్రంగా ఉంటోందని ఏడూళ్ళ బయ్యారం సీఐ వెంకటేశ్వరరావు తెలిపారు. బుధవారం పినపాక మండల కేంద్రంలో గల జూనియర్ కళాశాలలో విద్యార్థులతో స్థానిక ఎస్సై సురేష్ తో కలిసి అవగాహన సమావేశాన్ని ఏర్పాటు చేశారు. చెడు వ్యసనాల వల్ల అనేక కుటుంబాలు రోడ్డున పడుతున్నాయన్నారు. దేశంలో మాదక ద్రవ్య వినియోగదారుల సంఖ్య 6 కోట్లకు పైగా ఉందని వీరిలో ఎక్కువ మంది 10 నుంచి 17 ఏళ్ల వయసు వారే అన్నారు. మాదక ద్రవ్యాల వినియోగాన్ని అరికట్టడానికి , ప్రజల భాగస్వామ్యంతో మాత్రమే ఈ రుగ్మతను నివారించగలమన్నారు ఈ ఆలోచనతో నశా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం కేంద్ర సామాజిక , న్యాయ మంత్రిత్వశాఖ నేతృత్వంలో మొదలైందని సీఐ తెలిపారు. భారత దేశాన్ని మాదక ద్రవ్య రహిత సమాజంగా తీర్చి దిద్దాలనే నశాముక్త భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మోతే జాతీయ ఎస్టీ కమిషనర్ సభ్యుడికి సత్కారం

మోతె , ఆగస్టు 13 తెలంగాణ పత్రిక

మండల కేంద్రం మీదగా ఖమ్మం పర్యటనలో భాగంగా వెళుతున్న జాతీయ ఎస్టి కమిషన్ సభ్యులు బుధవారం మండల కేంద్రం లో కాసేపు అగారు వారిని మర్యాద పూర్వకంగా కలిసిన బి జె పి మండల అధ్యక్షులు భూక్యా



శంకర్ నాయక్ ఆధ్వరంలో శాలువాతో సత్కరించి మాట్లాడి వెళ్లారు ఈ కార్యక్రమం లో ఎస్టీ జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలి

-సిపిఎం పార్టీ నాయకులు డిమాండు...

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి)



కల్వకుర్తి పట్టణంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆంజనేయులు సిపిఎం సీనియర్ నాయకులు బాల్ రెడ్డి, ఏపీ. మల్లయ్య, పరుశురాములు అన్నారు. కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ ఏడవ వార్డు ,ఎనిమిదో వార్డులో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలు తెలుసుకోవడానికి పర్యటించిన సందర్భంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చే కార్యక్రమంలో సక్రమంగా సర్వే జరగలేదని అన్నారు.దొడ్డి లక్ష్మమ్మ కు 50,60 సంవత్సరాల క్రితం ఇందిరమ్మ ఇంటి స్థలం వారి పూర్వీకులకు అత్తమామలకు వస్తే ఆ స్థలంలో రేకుల ఇల్లు శిథిలావస్థకు చేరుకున్నదని ఆమె భర్త చనిపోయారని అదేవిధంగా ఆమె కూతురు భర్త కూడా చనిపోయారని ఆమె కూతురు పిల్లలను లక్ష్మమ్మ కొడుకు మున్సిపాలిటీలో ఔట్సోర్సింగ్ పారిశుద్ధ్య కార్మికునిగా పనిచేస్తూ కుటుంబాన్ని నడుపుతున్నాడని ఇల్లు కట్టుకోవడానికి ఇంద్రమ్మ ఇళ్లు సాంక్షన్ కాలేదని అదేవిధంగా గద్ద భారతమ్మకు రెండు రూముల రేకుల ఇల్లు ఖాళీ స్థలం ఉన్నదని ఆమెకు ఇద్దరు కుమారులు ఒక కూతురు భర్త, పెళ్లీడుకొచ్చిన పిల్లలతో పెద్ద కుటుంబం ఇల్లు కట్టుకుందామంటే ఆమె ప్రభుత్వ ఉద్యోగి అని ఆన్లైన్లో చూపిస్తున్నదని అధికారులు చెప్పటం జరిగిందని ఇంకా పట్టణంలో చాలామంది ఇళ్లు లేని పేదలు ఇంటి స్థలం ఉండి కట్టుకోవడానికి సిద్ధంగా ఉన్న వారందరికీ ఇంటి నిర్మాణం ఇందిరమ్మ ఇళు శాంక్షన్ చేయాలని అందుకని సమగ్ర విచారణ జరిపి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని అన్నారు.
ఈ కార్యక్రమంలో జగన్, చంద్రయ్య కాలనీవాసులు ఉన్నారు.

హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో జాతీయ పతాక ఆవిష్కరణ

## తన నివాసంలో జెండా ఎగరేసిన బిజెపి నేత నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

షాద్ నగర్. తెలంగాణ పత్రిక

హర్‌ఘర్‌తిరంగా కార్యక్రమంలో భాగంగా బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి తన నివాసంలో జాతీయ పతాకాన్ని ఎగరేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రారంభమైన హర్‌ఘర్‌తిరంగా ఉద్యమం దేశ ఐక్యత, జాతీయ గౌరవం, దేశభక్తి భావాలను మరింత బలోపేతం చేస్తోంది. ఈ



కార్యక్రమం మనకు స్వాతంత్ర్య సమరయోధుల త్యాగం, అంకితభావం, కష్టసాధనలను గుర్తుచేస్తుంది" అన్నారు.ప్రతి భారతీయుడు తన ఇంటి వద్ద జాతీయ పతాకాన్ని ఎగరేసి దేశభక్తి ఉత్సవంలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేఎం రాష్ట్ర కార్యదర్శి ప్యాట అశోక్, చెట్ల వెంకటేష్, పట్టణ అధ్యక్షుడు హరిభూషణ్, ప్రశాంత్ ముదిరాజ్, మల్చలం మురళి, బోయ కుర్మయ్య, గజ్జల ప్రవీణ్, రమేష్, సాయి, రాము, శివశంకర్, లింగం, గుడాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జీఎస్సార్

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి,ఆగస్ట్, 13 (తెలంగాణ పత్రిక):



రేగొండ మండలం రంగయ్యపల్లి గ్రామంలో హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవంలో పాల్గొన్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు లి. భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఎమ్మెల్యే కి ఆలయ కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, “హనుమంతుడి భక్తి, ధైర్యం, సేవాస్ఫూర్తి మన అందరికీ ఆదర్శం. గ్రామ ప్రజల ఐకమత్యంతో ఈ ఆలయం నిర్మాణం జరగడం సంతోషకరం. ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు యువతలో సద్భావన, సాంప్రదాయాల పట్ల గౌరవాన్ని పెంపొందిస్తాయి” అని పేర్కొన్నారు. అంతేకాక, ఈ ఆలయానికి కాంపౌండ్ వాల్ నిర్మాణము చేపిస్తానని, ఈ ఆలయం పూజారికి దూప దీపము క్రింద నెలకు పది వేల రూ.లను ఇప్పిస్తానని హామీ ఇచ్చారు.గ్రామాల అభివృద్ధి కోసం ప్రభుత్వం తీసుకుంటున్న పలు కార్యక్రమాలను వివరించి, భవిష్యత్‌లో మరిన్ని అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయానికి విరాళం



కొడిమ్యాల ఆగస్టు 13. తెలంగాణ పత్రిక.

కొడిమ్యాల మండల కేంద్రంలో పుననిర్మాణంలో ఉన్న శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయము కొరకు అంకం లక్ష్మీ (కీ” శే” లక్ష్మీ నర్సయ్య) ద్వితీయ కుమారుడు, కోడలు అంకం జనార్దన్ - పద్మ దంపతులు (మాజీ ఎంపిటిసి సభ్యులు), వారి కుమారుడు అఖిల్ సాయి, కూతురు అఖిలసాహితి లు కలిసి దేవాలయానికి రూ. 50,116/- (యాభై వేల నూట పదహారు రూపాయలు) విరాళం అందజేసి “రాజపోషకులుగా” పేరు పొందారు. విరాళం అందజేసిన కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు సత్కరించి, ఆలయ ప్రధాన అర్చకులు నాగరాజు రమేష్ తీర్థ ప్రసాదములతో స్వామివారి మంగళాశాసనములు అందజేశారు.దేవాలయ నిర్మాణానికి మరియు అభివృద్ధికి తమ సహకారం అందించిన ఈ దాతల కుటుంబానికి ఆలయ నిర్మాణ కమిటీ, భక్తులు, గ్రామస్తుల తరపున హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నాము.

## వాహనాలు తనిఖీ చేసిన ఎస్ఐ

-మైనర్లకు వాహనాలు ఇస్తే కఠిన చర్యలు
-మద్యం సేవించి వాహనాలను నడిపిస్తే కఠిన చర్యలు తప్పవు
-ఎస్ఐ సృజన




నార్సింగి ఆగస్టు 13 తెలంగాణ పత్రిక

మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో 44వ జాతీయ రహదారి పై ఎస్ఐ సృజన సిబ్బందితో పాటు వాహనాలను తనిఖీ చేశారు.ఈ సందర్భంగా రాంగ్ రూట్లో వస్తున్న వాహనదారులకు జరిమానాలు విధించారు.అనంతరం ఎస్ఐ మాట్లాడుతూ వాహనాలను రాంగ్ రూట్ లో నడపరాదని మద్యం తాగి వాహనాలను నడపవద్దని ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.మద్యం మత్తులో వాహనాలు నడిపితే ప్రమాదాలు జరిగే అవకాశాలు ఎక్కువ అని ప్రాణం విలువైనదని ఒక్క సారి పోతే తిరిగి రాదన్న విషయం గుర్తుంచుకోవాలని ప్రమాదం లో ఒక వేళ ప్రాణాలు పోతే తమ పై ఆధార పడిన వారి గతి ఎమై పోతుందో ఆలోచించుకోవాలని హిత బోధ చేశారు.ప్రతీ ఒక్కరూ విధిగా వాహన దస్తావేజులు,డ్రైవింగ్ లైసెన్స్ లను కలిగి ఉండాలని,డ్రైవింగ్ నియమాలను పాటించాలని లేనిచో వారి పై చట్టరీత్య చర్య లు తీసుకుంటామని అన్నారు.

# చాయ్‌వాలా గెలుపు జీర్ణించుకోలేక కాంగ్రెస్ విషప్రచారం - నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి

-రాహుల్ గాంధీ నాయకత్వంపై ఇండియా కూటమిలోనే నమ్మకం లేదంటూ విమర్శ

తెలంగాణ పత్రిక/షాద్ నగర్



చాయ్‌వాలాగా బడుగు వర్గాలకు చేరువై, మూడోసారి ప్రధానిగా పదవిలో కొనసాగుతున్న నరేంద్ర మోదీ విజయాలను చూసి ఓర్వలేక, కాంగ్రెస్ పార్టీ “ఓట్ల చౌర్యం” పేరిట కొత్త నాటకం ఆడుతోందని బీజేపీ రాష్ట్ర నాయకుడు నెల్లి శ్రీ వర్ధన్ రెడ్డి ఆరోపించారు.పట్టణంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 2014కు ముందు గుజరాత్ ముఖ్యమంత్రిగా ఉన్న మోదీ గుజరాత్ మోడల్‌ను దేశవ్యాప్తంగా అమలు చేసి ఆదర్శంగా నిలిచారని గుర్తు చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కూడా రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి బీజేపీ 400 సీట్లు వస్తే రాజ్యాంగాన్ని మార్చేస్తారని అబద్ధాలు ప్రచారం చేశారని, దానివల్లే కొన్ని సీట్లు కోల్పోయామని అన్నారు.లోక్‌సభ ఎన్నికల తర్వాత హర్యానా, ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్ర, ఢిల్లీ వంటి రాష్ట్రాల్లో కాంగ్రెస్ ఓటమిపాలై, రాహుల్ గాంధీ నాయకత్వంపై ఇండియా కూటమిలోనే అనుమానాలు ఉద్భవించాయని పేర్కొన్నారు. బీహార్ ఓటమి భయంతోనే ఫేక్ క్యాంపెయిన్ చేస్తున్నారని విమర్శించారు.రాజ్యాంగంపై నిజంగా నమ్మకం ఉంటే ఎన్నికల కమిషన్ అడిగిన ప్రశ్నలకు రాహుల్ గాంధీ సమాధానం ఇవ్వాలని, అఫిడవిట్ ఎందుకు ఇవ్వడంలేదో చెప్పాలని సవాల్ చేశారు. నెహ్రూ, ఇందిరా, రాజీవ్ గాంధీ పాలనలో దేశం వెనకబడినప్పటికీ, మోదీ పాలనలోనే దేశం అభివృద్ధి పథంలో నడిచిందని అన్నారు.రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తమ పదవులకు రాజీనామా చేసి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేయాలని, తెలంగాణ, కర్ణాటకలో కూడా అదే చేయాలని సవాల్ చేశారు. ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కూడా రాజీనామా చేసి మళ్లీ ఎన్నికలకు రావాలని సవాలు విసిరారు. కాంగ్రెస్ పచ్చి అబద్ధాలు - అందె బాబయ్య ఇక బీజేపీ రాష్ట్ర నాయకుడు అందె బాబయ్య మాట్లాడుతూ, బీహార్ ఎన్నికల నేపథ్యంలోనే ఓట్ల చౌర్యం అంటూ కాంగ్రెస్ అబద్ధాలు చెబుతోందని విమర్శించారు. భారత్ జోడో యాత్ర ద్వారా రాహుల్ గాంధీ సాధించింది ఏమీ లేదన్నారు.ప్రధానిగా మోదీ సాధించిన విజయాల వల్లే భారత్ 11వ స్థానంలోనుండి 4వ స్థానానికి ఎదిగిందని, త్వరలో 3వ స్థానానికి చేరుకుంటుందని అన్నారు. నరేంద్ర మోదీ ఉన్నంతవరకు కాంగ్రెస్ అధికారంలోకి రాదని స్పష్టం చేశారు.ఒక ఉచిత బస్సు తప్ప తెలంగాణలో కాంగ్రెస్ ఇచ్చిన హామీల్లో ఒక్కటి కూడా నెరవేరలేదని ఎద్దేవా చేశారు. దొంగ ఓట్లు ఉంటే తొలగించాలనే బీజేపీకి ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ నాటకాలతో ప్రజలను తప్పుదారి పట్టించడం కరెక్ట్ కాదని హెచ్చరించారు.కార్యక్రమంలో బీజేపీ నాయకులు కమ్మరి భూపాలచారి, అశోక్ కుమార్, హరి భూషణ్, చెట్ల వెంకటేష్, ప్రశాంత్, వంశీ, మల్చలం మురళి, కుర్మయ్య, జి.నరసింహా, గజ్జల ప్రవీణ్, గుడాల రమేష్, శివశంకర్, సాయి, రాము తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం లో పాల్గొన్న

-రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ
-ముఖ్య అతిథిగా డి.సి.సి అధ్యక్షులు పొదెం వీరయ్య

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ప్రత్యేక అతిథిగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ కార్యనిర్వాహకులు,ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ. పంచాయతీరాజ్ సంగట్.కో ఆర్డినేటర్ శ్రీ గంటా వినయ్ పాల్గొన్నారు,తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం ఏర్పాట్ చేయడం జరిగింది, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం పట్టణ పరిధి పద్మశాలి ఫంక్షన్ హాల్ నందు డి.సి.సి అధ్యక్షులు రాష్ట్ర అటవీ అభివృద్ధి శాఖ చైర్మెన్ పొదెం వీరయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ప్రత్యేక అతిథిగా రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ సంఘటన్ జాతీయ నిర్వాహకులు ప్రస్తుత తెలంగాణ రాష్ట్ర రాజీవ్ గాంధీ పంచాయతీ సంగట్.కోఆర్డినేటర్ శ్రీ గంటా వినయ్ పాల్గొన్నారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఏడవల్లి కృష్ణ మాట్లాడుతూ

ప్రధాన అంశాలు:

రాహుల్ గాంధీ, కి సపోర్ట్ గా నినాదం రాజీవ్ గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ - జిల్లా ముఖ్య కార్యకర్తల సమావేశం రానున్న,స్థానిక సంస్థల ఎన్నికలలో,(వార్డ్ సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ),పోటీ చేయదలచిన అభ్యర్థుల కోసం టీపీసీసీ టాలెంట్ హంట్ ప్రోగ్రాం. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయదలచిన ఆశావహులకు మార్గదర్శకాలు తెలిపారు మన ప్రియతమా నాయకులు రాహుల్ గాంధీ పోరాడుతున్న అన్నింటికి కాంగ్రెస్ పార్టీ నుండి ప్రతి ఒక్కరు కూడా పోరాడాలని ,ఓటు చోరీ విషయం లో బీజేపీ పార్టీ చేస్తున్న ఆగడాలను దొంగ ఓట్లతో పెత్తనం చేస్తున్న విషయం యావత్ భారత కి తెలుసు మన నాయకుడు రాహుల్ గాంధీ చేస్తున్న పోరాటానికి అన్ని పార్టీలు అండగా నిలుస్తుంది బీజేపీ కి ఇంకా కాలం దగ్గర పడింది మోదీ నీ ప్రజలందరూ కూడా తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు నీ తెలిపారు ఈ కార్యక్రమంలో టీపీసీసీ,జనరల్ సెక్రెటరీస్,టీపీసీసీ,నంబర్స్,యూత్ జిల్లా అధ్యక్షులు,మహిళా జిల్లా అధ్యక్షురాలు, ఎస్సీ/ఎస్టి,సెల్ జిల్లా అధ్యక్షులు,టౌన్ ప్రెసిడెంట్స్,,మాజీ జెడ్పీటీసీ లు,మాజీ ఎంపీటీసీ లు,మాజీ సర్పంచులు, వార్డు నంబర్స్,కార్యకర్తలు,నాయకులు భారీగా పాల్గొన్నారు.

# కార్పొరేటు శక్తుల నుండి సంపదని కాపాడుకోవాలి

-వామపక్ష ప్రజాసంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్లో నల్ల బ్యాడ్జీల తో నిరసన.

పినపాక ఆగష్టు 13, తెలంగాణ పత్రిక..



కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశంలో ఉన్న సంపద మొత్తం కార్పొరేట్ శక్తులకి విదేశీ వాళ్ళకి, స్వదేశీలో ఉన్న బడా పెట్టుబడి వ్యాపారస్తులకి పూర్తిగా ప్రజల సొమ్మని ప్రభుత్వ ఆస్తుల ని అంబానీ ,అదాని ఇతర పెట్టుబడి వర్గాలకి దేశ సంపద మొత్తాన్ని లూటీ చేస్తున్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బత్తుల వెంకటేశ్వర్లు, బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బూర్గంపాడు సెంటర్లో మోడీ ప్రభుత్వానికి, అవలంబిస్తున్న విధానాలకి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. భారత దేశ సంపదని కాపాడుకోవాలసిన బాధ్యత మనపై ఎంతైనా ఉందని అలాగే కార్పొరేట్ శక్తుల్ని మన దేశం నుంచి తరిమి కొట్టాలని సూచించారు. విదేశీ పెట్టుబడి వ్యవస్థ నశించాలని,మన దేశంపై అమెరికా పెత్తనం ఉండొద్దని, ప్రజలందరూ నిత్యవసర సరుకులు వాడుకుంటున్న అన్నిటి పైన అమెరికా అధ్యక్షుడు ట్రంపు సుంకాలు విధించడం వల్ల దేశం ఆర్థికంగా దివాలా తీసే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.అమెరికా అధ్యక్షుడు మన దేశంపై పెత్తనం, చలామణి చేస్తున్నాడని మళ్లీ బ్రిటిష్ పాలన తీసుకొచ్చే విధంగా మోడీ సర్కార్ అవలంబిస్తున్న ఈ విధానాలను తిప్పికొట్టే విధంగా ప్రజలందరూ కమ్యూనిస్టు పార్టీలు వామపక్షా లు ప్రజాసంఘాలు చేసే పోరాటాలకి మద్దతు పలకాలని పిలుపునిచ్చారు. నిరసన కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు, మహిళా సంఘం, మాస్ లైన్ ప్రజాప్రంద, నాయకులు పాల్గొని మాట్లాడారు, కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఐద్వా మహిళా సంఘం మండల కార్యదర్శి పాపినేని సరోజన, వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షురాలు అబిదా, కెవిపిఎస్ మండల నాయకులు రాయల వెంకటేశ్వర్లు, పద్మ, బత్తుల గోపాలరావు, కుర్సు సతీష్ , కుర్సు రాంబాబు , కుర్సు బసవయ్య, కుర్సు నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ

-లక్ష ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా మాదకద్రవ్యాలపై అవగాహన సదస్సు.....
-పిల్లలను చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా పెంచండి....
-చదువుల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి ఎస్సై కూచిపూడి జగదీష్..

(తెలంగాణ పత్రిక ఆగస్టు 13 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు నషా ముత్తు భారత్ అభియాన్ లో భాగంగా మాదకద్రవ్యాలపై నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించబడినది. విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల సిబ్బంది పాల్గొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినారు ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం పోలీస్ ఎస్సై కూచిపూడి జగదీష్ ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలేజీ యజమాన్యం విద్యార్థిని,విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ మాదకదవ్యాలకు దూరంగా ఉండే విధంగా ప్రత్యేక చొరవ చూపాలని డ్రగ్స్ కు యువతరం బాగా బానిసవుతుందని ఇంతకుముందు ఎక్కడో ప్రధాన నగరాల్లో కనిపించేదని క్రమక్రమంగా అది పల్లె గ్రామాలకు పాకిందని గ్రామాలలో పిల్లలను వాటికి దూరంగా ఉంచాలని తెలియపరిచినారు. నషా ముక్తి భారత్ అభియాన్ లో భాగంగా ఇన్చార్జి ప్రిన్సిపల్ చావా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సివిక్స్ అధ్యాపకులు శ్రీ ఉపేంద్ర ప్రతిజ్ఞ నిర్వహించారు కళాశాల స్టూడెంట్స్ కౌన్సిలర్ శ్రీమతి లలిత ఎన్ఎస్ఎస్ నారాయణరావు తదితర అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు మాదకద్రవ్యాలను నిరోధకత ఆవశ్యకతను తెలియజేసినారు. ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల పిండిప్రోలు నందు నష ముక్త భారత్ అభియాన్ లో భాగంగా మాదక ద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ నిర్వహించబడినది. విద్యార్థినీ విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్న ఈ కార్యక్రమంలో తిరుమలాయపాలెం పోలీస్ ఇన్స్పెక్టర్ శ్రీ జగదీష్ పాల్గొన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపల్ శ్రీ చావా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో, సివిక్స్ అధ్యాపకులు శ్రీ ఉపేంద్ర ప్రతిజ్ఞ నిర్వహించారు. కళాశాల స్టూడెంట్ కౌన్సిలర్ శ్రీమతి లలిత, నారాయణరావు తదితర అధ్యాపక ,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులకు మాదకద్రవ్యాలను నిరోధకత ఆవశ్యకతను తెలియజేశారు.

# చరిత్ర మరిచి మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ

-కాంగ్రెస్ పార్టీ పెద్ద ఓట్ చోరీ పార్టీ.
-మీ కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రధాని నెహ్రూ దానిలో మొదటి ముద్దాయి.
-దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ జరుగుతుంది అని ఎక్కడో ఢిల్లీలోని రాహుల్ గాంధీ అంటే.
-ఇక్కడ నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి దాన్ని సమర్థించి మాట్లాడడాన్ని భారతీయ జనతా పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం....
జూలూరి మనీష్ గౌడ్
-ఓటు చోరీ జరిగింది నిజమైతే.
-నర్సంపేట లో కూడా ఓట్ల చోరీ.
-జరిగిందా అనే అనుమానాన్ని వ్యక్తపరుస్తున్నాం.
-అదే నిజమైతే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకపోవు కదా.

నర్సంపేట ఆగస్టు 13 తెలంగాణ పత్రిక

రాహుల్ గాంధీ ని ప్రజలు మర్చిపోయారు.మీ కాంగ్రెస్ పార్టీ వారసులు రాహుల్ గాంధీ ప్రజా సమస్యల మీద పోరాటం చేయడం తెలియదు సుమారు 11 ఏళ్ల ప్రతిపక్ష పాలనలో ఉండి కూడా కనీసం ప్రజా సమస్యల మీద పోరాటం చేయలేదు అందుకే భారతదేశ ప్రజలు విశ్వగురు నరేంద్ర మోదీ నాయకత్వాన్ని బలపరిచారు,
ఇంకా 30 సంవత్సరాలు ఐనా రాహుల్ గాంధీ ప్రధాని కారు అని కాంగ్రెస్ పార్టీ నాయకులు గుర్తు పెట్టుకోవాలి...పత్రిక ముఖంగా ఎమ్మెల్యే మాధవ రెడ్డి ని రాహుల్ గాంధీ ని ఒక మూడు ప్రశ్నలు అడుగుతున్నాను.., కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఏదైతే మీరు అంటున్నారో ఆ దొంగ ఓట్లతోనే మీరు అధికారంలోకి వచ్చారా అని ఈ సందర్భంగా నేను ప్రశ్నిస్తున్నాను...., రాహుల్ గాంధీ ఒక చిన్న లాజిక్ మర్చిపోయి కర్ణాటక రాష్టంలోని మహదేవపుర అసెంబ్లీలో 1,00,250 ఓట్ల చోరీ జరిగిందని అంటున్నారు, అది వాస్తవమే అయితే

2008 లో మహాదేవపుర అసెంబ్లీ ఎన్నికల్లో చూస్తే
బీజేపీ కి 76,376 ఓట్లు రావడం జరిగింది కాంగ్రెస్ కి 63,018 ఓట్లు రావడం జరిగింది, బిజెపికి కాంగ్రెస్ కి మధ్య తేడా 13,358 ఓట్లు మాత్రమే

2013 ఎలక్షన్లో చూసినట్టయితే
బీజేపీ కి 1,10,224 ఓట్లు రావడం జరిగింది కాంగ్రెస్ కి 1,04,244 ఓట్లు రావడం జరిగింది, బిజెపికి కాంగ్రెస్ కి మధ్య తేడా 6149 ఓట్లు మాత్రమే

అదే 2018 ఎలక్షన్ లో చూస్తే
బీజేపీ కి 1,41,682 ఓట్లు రావడం జరిగింది కాంగ్రెస్ కి 1,23,898 ఓట్లు రావడం జరిగింది, బిజెపికి కాంగ్రెస్ కి మధ్య తేడా 17,784 ఓట్లు మాత్రమే

అదే 2023 ఎలక్షన్లో చూస్తే
బీజేపీ కి 1,81,731 ఓట్లు రావడం జరిగింది కాంగ్రెస్ కి 1,37,230 ఓట్లు రావడం జరిగింది. బిజెపికి కాంగ్రెస్ కి మధ్య తేడా 44,501 ఓట్లు మాత్రమే,ఎక్కడ కూడా మీరు చెప్పిన లక్ష ఓట్ల తేడా కనపడటం లేదు



అదే బెంగళూరు సెంట్రల్ పార్లమెంట్ ఎలక్షన్ చూసినట్టయితే 2009 లో - 35,218 ఓట్ల మార్జిన్ తో గెలవడం జరిగింది .2014 లో - 1,37,500ఓట్ల మార్జిన్ తో గెలవడం జరిగింది .2019 లో- 70,968 ఓట్ల మార్జిన్ తో గెలవడం జరిగింది .2024 లో 32,707 ఓట్ల మార్జిన్ తో గెలవడం జరిగింది .ఎక్కడ కూడా మీ రాహుల్ గాంధీ చెప్పినట్టు 1,00,250 ఓట్ల తేడా ఎక్కడ అవపడటం లేదు....చరిత్ర చూసినట్లయితే 15 ఓట్లలో 12 ఓట్లు వచ్చిన సర్దార్ వల్లభాయ్ పటేల్ ని పక్కకు పెట్టి ఒక్క ఓటు కూడా రాని నెహ్రూ ని అడ్డదారిలో ప్రధానిగా చేసింది మీ కాంగ్రెస్ పార్టీ....అలాంటి మీ పార్టీ వారసులు మోడీ మీద వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం...ప్రపంచంలోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా ఎదిగిన భారతీయ జనతా పార్టీని చూసి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేకనే ఇలాంటి చర్యలకు పాల్పడుతున్నారని, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల మీద శ్రద్ధ పెట్టి ప్రజలకు ఉపయోగపడే విధంగా పాలన చేయాలని అన్నారు,ప్రపంచ నాయకుడు మోదీ మీద ఆధారం లేకుండా కుట్రపూరితమైన వ్యాఖ్యలు చేస్తే మీ కాంగ్రెస్ పార్టీకే అవమానమని అన్నారు

# విగ్రహాల శుద్ధి చేపట్టిన బిజెపి నేతలు

కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 13:

తిరంగా అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా నార్త్ జోన్ ఏన్నం శ్రీనివాస్ ఆధ్వర్యంలోకరీంనగర్ పట్టణంలోని సుభాష్ నగర్ లో సుభాష్ చంద్ర బోస్ విగ్రహం, అంబేద్కర్ నగర్ లో అంబేద్కర్ విగ్రహల శుద్ధి కార్యక్రమాన్ని చేపట్టి, ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి మీడియా కన్వీనర్ కటకం లోకేష్ మాట్లాడుతూ ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని , పార్టీ సూచన మేరకు ఆగస్టు 15 వరకు చేపట్టాల్సిన తిరంగా యాత్ర ప్రోగ్రాంలను సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. ప్రజలతో కలిసి తిరంగా యాత్ర కార్యక్రమాలు నిర్వహించాలని, దేశభక్తి పూరిత కార్యక్రమాలు చేపట్టేలా ప్రోగ్రాములు నిర్వహిస్తూ , దేశ సమైక్యత సమగ్రత కోసం ప్రతిజ్ఞ చేయాలని సూచించారు. ముఖ్యంగా ఆపరేషన్ సింధూర్ దేశానికి గర్వకారణంగా నిలిచిందన్నారు. యావత్ ప్రపంచమే భారత్ ధైర్య సాహసాలు , శక్తి సామర్థ్యాలను చూసి నివ్వరపోయిందన్నారు. సింధూర్ తో దేశ ఖ్యాతి విశ్వంలో మార్మోగిపోతుందన్నారు. అందుకే పంద్రాగస్టు వేడుకలను మరింత ఘనంగా నిర్వహించేలా పార్టీ నాయకత్వం కార్యక్రమాలను రూపొందించిందన్నారు. అందులో భాగంగా ఆగస్టు 15 వరకు నిర్వహించే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం పెద్ద సంఖ్యలో ఉండేలా చూడాలన్నారు. మన త్రివిధ దళాలను ప్రశంసిస్తూ, వీరుల త్యాగాలను గుర్తిస్తూ ప్లకార్డులు ప్రదర్శించాలని సూచించారు. 15వ తేదీ వరకు పార్టీ కార్యకర్తలు అందరి ఇంటిపై, కార్యాలయాల భవనాలపై త్రివర్ణ పతాకం ఎగరవేయాలని, సాధ్యమైనంతవరకు పిల్లల చేత జెండాలు ఎగర



వేయించాలన్నారు. ఈ కార్యక్రమం లో ఏన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి మరియు కట్కామ్ లోకేష్, వెన్నం శ్రీనివాస్, పైడి ప్రసాద్, కైలాస నవీన్, బోయిని శ్రీనివాస్, కుర్ర రాజేష్, కట్ట రాజు, ఎలుక రాజేష్, రవి మరియు తదితరులు పాల్గొన్నారు...

# 20 సంవత్సరాలుగా పరిష్కారం కాని భూములకు పట్టాలు పంపిణీ

-సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను ఘనంగా సన్మానించిన రైతులు

తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ ఆగస్టు 13:

మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని దామరచర్ల మండలం కళ్లేపల్లి గ్రామ శివారులో గల సర్వే నెం. 148 ప్రభుత్వ భూమి నందు గత 20 సంవత్సరాలుగా సేద్యం చేసుకుంటూ పాసుబుక్ కలిగి ఉండి, కొన్ని సంవత్సరాల క్రితం ఎల్ఆర్యుపి సమయంలో అట్టి సర్వే నెంబర్ లోని భూమి మొత్తం 900 ఎకరాలు ఫారెస్ట్ భూమి అని తప్పుగా నమోదు జరిగి వారి పాసుబుక్ లను పార్ట్ బి యందు ఉంచడం జరిగింది.తదుపరి అట్టి పట్టాదారులందరు




సబ్-కలెక్టర్, మిర్యాలగూడ ను కలిసి వారి సమస్యను తెలియజేయగా సబ్-కలెక్టర్ స్పందించి దామరచర్ల మండలం కళ్లేపల్లి గ్రామం శివారులోని సర్వే నెం. 148 నందు సర్వే చేయించి ఫారెస్ట్ భూమి హద్దులు గుర్తించి మిగిలిన ప్రభుత్వ భూమికి హద్దులు ఏర్పాటు చేసి, మిగితా భూమిలో ఖబ్జా పట్టా హక్కు కలిగి ఉన్న వారందిరికి తిరిగి పాస్బుక్ లను ఇప్పించడం జరిగింది.ఇందుకు గాను భూమి హక్కు పొందిన వారందరూ బుధవారం నాడు సబ్-కలెక్టర్ కార్యాలయము నందు సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ను కలిసి శాలువాతో సన్మానించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఇందులో భాగంగా వారందరు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా సమస్య వల్లన తిరిగుతున్నామని, సబ్-కలెక్టర్ చొరవ వల్లనే వారి సమస్య పరిష్కారం జరిగి, తిరిగి వారు భూమి హక్కు పొందిన్నారని తెలిపారు.

# ఎన్ సి.సి ఆధ్వర్యంలో మత్తు పదార్థాల వినియోగ నివారణ అవగాహన ర్యాలీ

- ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి, ఆగస్ట్, 13( తెలంగాణ పత్రిక):

ప్రభుత్వ ఆదేశానుసారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మొగుళ్లపల్లిలో ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు టి. వెంకన్న మరియు ఎన్. సి. సి అధికారి జి రాజయ్య ఆధ్వర్యంలో" నషా ముక్త్ భారత్ అభియాన్" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాలలోని ఎన్ సి.సి క్యాడేట్స్ అవగాహన ర్యాలీ నిర్వహించారు. తరువాత ఏర్పాటు చేసిన కార్యక్రమంలో విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉంటామని ఇతరులను దూరంగా ఉంచుతామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న స్థానిక ఎస్ఐ అశోక్ ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు వెంకన్న మరియు ఎన్సిసి అధికారి గుండెల్లి రాజయ్య మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మాట్లాడుతూ నేటి సమాజంలో మత్తుపదార్థాల వినియోగం , యువతను తప్పుదారి పట్టిస్తున్న ఒక తీవ్రమైన సమస్యగా మారింది. మద్యపానం, గంజాయి, హెరాయిన్, టొబాకో వంటి పదార్థాలు మానవ శరీరా శరీరాన్నె కాకుండా మానసికంగాను ఆర్థికంగానూ నాశనం చేస్తున్నాయి. దీనిని ఎదుర్కోడం కోసం భారత ప్రభుత్వం "నషా ముక్త్ భారత్ అభియాన్" అనే జాతీయ స్థాయి ఉద్యమాన్ని 15 ఆగస్టు 2020లో ప్రారంభించింది. దేశంలో 272 అత్యధిక ప్రభావిత జిల్లాలలో అమలవుతుంది. దీని ప్రధాన లక్ష్యం యువతను మత్తు పదార్థాల వినియోగము నుండి దూరంగా ఉంచడం బీ ప్రజల్లో అవగాహన పెంపొందించడంబీ పునరావాస కేంద్రల ద్వారా సహాయం అందించడం. విద్యాసంస్థలుబీస్వచ్ఛంద సంస్థలుబీ స్థానిక సంస్థలబీ సహాయంతో పలు అవగాహన కార్యక్రమాలు ర్యాలీలుబీ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉద్యమం ద్వారా మత్తు వ్యసనాన్ని సమాజం నుంచి పూర్తిగా నిర్మూలించాలన్నదే ప్రధాన లక్ష్యంబీ "మనం




అందరం కూడా ఈ ఉద్యమంలో భాగస్వామ్యం అవుదామనిబీ ఇంట్లో పాఠశాలలో సమాజంలో అవగాహన పెంచుతామని ఒక ఆరోగ్యవంతమైన మత్తుపదార్థాల వినియోగం లేని భారతదేశ నిర్మాణంలో భాగస్వాములు అవుదామని ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు ˇాచించారు . "మత్తుకు చెప్పు బై బై ు ఆరోగ్యకరమైన జీవనానికి చెప్పు హాయ్ హాయ్" ఈ కార్యక్రమంలో శ్రీమతి భాగ్యశ్రీ, శ్రీమతికళ్యాణి అనిల్ కుమార్, కుమారస్వామి, ప్రవీణ్, రాజు, శ్రీమతి లలిత, శ్రీమతి పద్మ, విజయ భాస్కర్, ఎన్సిసి విద్యార్థులు మరియు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న విశ్వామిత్ర చౌహాన్

-తెలంగాణ మహిళా ఉద్యమ నాయకురాలికి నేను సైతం అండగా..

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. పర్యావరణ పరిరక్షణ కొరకు మొక్కలు నాటుతూ వృక్షామిత్రుడిగానే కాకుండా సమాజ సేవలో నేను సైతం అంటూ చుంచుపల్లి మండలం హౌసింగ్ బోర్డ్ కాలనీకి చెందిన జయరాం తనయుడు చిన్నారి విశ్వామిత్ర చౌహాన్ ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాడు. కొత్తగూడెం కు చెందిన "మనం దిన పత్రిక కొత్తగూడెం ఇంచార్జ్ " జంపన్న సతీమణి అయినా తెలంగాణ విద్యార్థి,మహిళ ఉద్యమ నాయకురాలు జాడి మంజుల గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న విషయం సోషల్ మీడియా ద్వారా తెలుసుకున్న ప్రకృతి ప్రేమికుడు విశ్వామిత్ర చౌహాన్ తన కిట్టి బ్యాగులో దాచుకున్న ప్యాకెట్ మనీ 5000 రూపాయలు హాస్పిటల్ ఖర్చుల నిమిత్తం తనవంతు ఆర్థిక సహాయంగా ఆ కుటుంబానికి ఇచ్చి మానవత్వం చాటుకున్నాడు ఇంత చిన్న వయసులో పర్యావరణ పరిరక్షణ కొరకు తన సొంత డబ్బులతో మొక్కలు కొనుగోలు చేసి మూడు సంవత్సరాలుగా క్రమం తప్పకుండా ప్రతిరోజు సమాజానికి ఉపయోగపడే వృక్ష జాతికి చెందిన మొక్కలు నాటుతూ ఎంతోమంది ప్రముఖుల నుండి ప్రశంసలు అందుకున్న విశ్వామిత్ర చౌహాన్ సాటి వారికి సహాయం చేయాలనే గొప్ప దృక్పథం కలిగి ఉండడం పట్ల జిల్లా వాసులు శభాష్ అని కితాబు ఇస్తున్నారు హ్యాట్సాఫ్ విశ్వామిత్ర అని కొనియాడుతున్నారు.

## భారీ వర్షాల కారణంగా మండల ప్రజలకు సూచనలు




నల్లబెల్లి ఆగస్టు 13 తెలంగాణ పత్రిక

వరంగల్ జిల్లా వ్యాప్తంగా గత రెండు రోజుల నుండి భారీ వర్షాలు కురుస్తున్నాయి, కావున ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ఇంటి నుంచి బయటకు రావొద్దని విద్యుత్ స్తంభాలు, వైర్లకు దూరంగా ఉండాలి, ప్రమాదకర ప్రదేశాలకు వెళ్ళకూడదు, ఎవ్వరూ కూడా చెరువుల దగ్గరకు చాపల వేటకు వెళ్లరాదని శిథిలావస్థలో ఉన్న గృహాలలో ఉండకూడదని సూచించారు.ఇట్టి విషయంలో అనుకోకుండా ఏదైనా ప్రమాదం సంభవిస్తే మీ యొక్క గ్రామానికి చేసిందిన గ్రామ పంచాయతీ సెక్రటరీ కి లేదా రెవెన్యూ సిబ్బందికి తెలియపరచగలరు.
తహశీల్దార్, నల్లబెల్లి మండలం.

## " ఉపాధ్యాయులు డిజిటల్ లిటరసిపై అవగాహన పెంచుకోవాలి

-గణితంపై విద్యార్థులు భయాన్ని వీడి పట్టు సాధించాలి.
-జిల్లా విద్యా అధికారి రాజు

ఎల్లారెడ్డి, ఆగస్టు13(తెలంగాణ పత్రిక):



బలమైన డిజిటల్ అక్షరాస్యత నైపుణ్యాలను పెంపొందించుకోవడం విద్యార్థుల విజయానికి అత్యంత ముఖ్యమైనది కామారెడ్డి విద్య అధికారి రాజు అన్నారు.బుధవారం సదాశివనగర్ మండలం ఆదర్శ పాఠశాలలో జిల్లాలోని 122 మంది ఉపాధ్యాయులకు డిజిటల్ లిటిరసిపై అవగాహన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ...ప్రతి గణిత ఉపాధ్యాయులు ఏఐ అదరిత ఆధారంగా గణితంపై విద్యార్థులు భయాన్ని వీడి గణితం పై పట్టు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి యోసేఫ్,ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ రాజారెడ్డి,ఉపాధ్యాయులు ఉన్నారు.

## ఎస్ ఆర్ కె టి స్కూల్లో. డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం లో పాల్గొన్న

-త్రీ టౌన్ సి ఐ

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక )




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని. ఎస్ ఆర్ కే టి స్కూల్లో. 3 టౌన్ సిఐ డ్రగ్స్ అవేర్నెస్ ప్రోగ్రాం ని నిర్వహించడం జరిగింది.. పిల్లలకి దాని గురించి ఆహ్వానం జరిపి చెప్పి మరి అందరితో డ్రగ్స్ ఆహ్వానం మీద పడిన చేయించారు ఒక కార్యక్రమంలో. వైస్ ప్రిన్సిపాల్ సల్మాన్. అత్తిరామ్. వెంకట రామదాసు. తదితరులు పాల్గొన్నారు.

## పీ కే వో సీ టు అధికారులకు పిఆర్పి వెంటనే చెల్లించాలి

మణుగూరు ఆగష్టు 13, తెలంగాణ పత్రిక..

పీకే ఓ సి 2 మణుగూరులో సీఎంఓ ఏఐ ఆధ్వర్యంలో పీకే ఓసి 2 లో అధికారులు పి ఆర్ పి విషయంపై బుధవారం మైంన్ దగ్గర నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియ జేస్తూ విధులకు హాజరైనట్లు ఓ సీటు ఫిట్ సెక్రటరీ శనిగరపు కుమారస్వామి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణి బొగ్గ ఉత్పత్తికై అహర్నిశలు కష్టపడుతున్న అధికారులకు పిఆర్పి చెల్లించడం పై నిర్లక్ష్యం గా వహించడం సరికాదని సూచించారు. ఇప్పటికైనా బాధ్యతగా వ్యవహరించే అధికారుల కష్టాన్ని గుర్తించి పిఆర్ పి వెంటనే చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో పీకే ఓ సి టు మేనేజర్ సురేష్ కుమార్ అడిషనల్ మేనేజర్ రామ్ శంకర్.బాంగ్యా. నరేష్ సేఫ్టీ ఆఫీసర్ లింగబాబు అండర్ మేనేజర్స్ బాబ్జి సుధాకర్ బాబు ఎం యుగంధర్ ఇంజనీర్ చక్రవర్తి పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఏఐటియుసి కూడా మద్దతు తెలియజేస్తూ ఏ ఐ టి యు సి బ్రాంచ్ సెక్రటరీ వై రామ్ గోపాల్ ఓసి టు పిట్ సెక్రెటరీ శనిగరపు కుమారస్వామి పాల్గొన్నారు.

## పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

నల్లబెల్లి ఆగష్టు 13 తెలంగాణ పత్రిక




పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నల్లబెల్లి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది" అని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, నల్లబెల్లి, ఖానాపూర్ ఎస్.ఐలు గోవర్ధన్, రఘుపతి పాల్గోన్నారు.

## మాధక ద్రవ్యాల నిర్మూలన పైన అవగాహహ

-ఉద్యోగుల తో ప్రతిజ్ఞ చేపించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ.

నర్సంపేట ఆగష్టు 13 తెలంగాణ పత్రిక



తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ నర్సంపేట డిపో యందు డిపో ఉద్యోగులకు మాధక ద్రవ్యాల నిర్మూలన గురించి తెలియజేసి అందరితో వినియోగించకుండా ప్రతిజ్ఞ చేయించిన డిపో మేనేజర్ ప్రసూన లక్ష్మీ . అనంతరం రాఖీ పండుగ సందర్భంగా ఉద్యోగులు ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా డ్యూటీ చేసి డిపో ఆధాయానికి కృషి చేసినందుకు మిఠాయి పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో సూపరెండెంట్ రంజిత్ , సెక్యూరిటీ హెడ్ వీరా రెడ్డి , ఆఫీస్ స్టాఫ్, గ్యారేజ్ స్టాఫ్, సూపర్ వైజర్ లు డిపో ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పరిశీలించిన ఏసీపీ రాజు

ఇబ్రహీంపట్నం ఆగష్టు 13 (తెలంగాణ పత్రిక):-



72 గంటల భారీ వర్షాల సూచనల దృశ్య బుధవారం ఇబ్రహీంపట్నం ఏసీపీ కేపీవి రాజు ఇన్స్పెక్టర్ మహేందర్ రెడ్డి,తెలంగాణ స్పెషల్ పోలీస్ వాళ్లతో కలిసి ఇబ్రహీంపట్నం పెద్ద చెరువును పరిశీలించారు.అనంతరం అక్కడి మత్స్య కారులకు పలు సూచనలు చేస్తూ,బారి వర్షాల దృశ రాబోవు 72 గంటలు ఎవరు కూడా చాపలు పట్టడానికి చెరువులోకి వెళ్ళకూడదని సూచించడం జరిగింది.అలాగే ప్రజలందరూ వర్షాలతో అప్రమతంగా ఉండాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా పోలీసు వారు 24/7 అందుబాటులో ఉంటారని,ఎటువంటి విపత్తు వొచ్చిన సహాయ సహకారాలు అందించడానికి పోలీస్ శాఖ అన్ని విధాలుగా సిద్ధంగా ఉంది అని తెలిచేయడం జరిగింది.ఈ యొక్క కార్యక్రమంలో ఎస్ఐ లు నాగరాజు,రామ కృష్ణ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దాదాపు 300 మంది కి ఉద్యోగాల పేరుతో మోసం

-ఎస్.కె మైక్రో ఫైనాన్స్ పేరుతో ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ పెద్ద ఎత్తున మోసం చేసిన వ్యక్తి అరెస్టు, రిమాండ్ కు తరలింపు

-జిల్లా వ్యాప్తంగా 16 కేసులు నమోదు.

-నిందితుని వద్దనుండి 9 లక్షల నగదు,10.7 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం.

-ఐదు మొబైల్ ఫోన్లు, ఒక ఖరీదైన వాచ్, రెండు కార్లు స్వాధీనం

-ఐదుగురు అరెస్టు.

-సామాజిక సేవ పేరుతో ప్రముఖులతో పరిచయాలు చేసుకొని వందల మందిని బురిడీ కొట్టించిన నిందితుడు.

-చాకచక్యంగా పట్టుకున్న ఆదిలాబాద్ జిల్లా పోలీసులు.

-పాత్రికా సమావేశంలో వివరాలను వెల్లడించిన జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్.

(తెలంగాణ దినపత్రిక )అదిలాబాద్ జిల్లా ఆగష్టు 13





నిందితుని వివరాలు: జవాడే కృష్ణ ఏ జాదవ్ కృష్ణ (38) %o/శీ% శేషారావు, సోనాయి కాంప్లెక్స్, బారామతి, పూనా, మహారాష్ట్ర. పుట్టిన స్థలం : శంకర్గూడ గ్రామం, ఇంద్రవెల్లి మండలం. మైక్రో ఫైనాన్స్ లో మరియు ప్రభుత్వ ఆసుపత్రుల నందు అంగన్వాడీల నందు ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఏజెంట్లను ఏర్పాటు చేసుకొని వందల మందిని మోసం చేసిన ప్రధాన నిందితుడు జవాడే కృష్ణ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ తెలియజేశారు. బుధవారం స్థానిక పోలీసు ఏఆర్ హెడ్ క్వార్టర్స్ సమావేశ మందిరం నందు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపీఎస్ వివరాలను వెల్లడించారు, ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలను మోసం చేసిన వ్యక్తులను ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని, ప్రతి ఒక్కరూ చట్టప్రకారం శిక్ష అర్హులని, అమాయక సాధారణ ప్రజలను బురిడీ కొట్టించి ఉద్యోగాలు ఇస్తానంటూ డబ్బులు వసూలు చేసి, జల్సాలకు తిరుగుతూ ఖర్చు చేసి, సామాజిక సేవ పేరుతో ప్రముఖుల పరిచయాలతో ప్రచారం చేసుకుని, ఉద్యోగాలు ఇప్పిస్తానంటూ ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 300 మందిని మోసం చేసిన జవాడే కృష్ణను అరెస్టు చేయడం జరిగిందని, ప్రజలను మోసం చేసిన ఎవరిని విడిచి పెట్టేది లేదని హెచ్చరించారు.

నిందితునిపై ఆదిలాబాద్ జిల్లాలో దాదాపు 16 కేసులు నమోదయి,

ఉట్నూర్ లో - 3, ఇంద్రవెల్లిలో - 3, నార్నూర్లో - 2, మావల లో - 3, ఆదిలాబాద్ వన్ టౌన్ లో - 2, జైనథ్ లో - 3, చొప్పున దాదాపు 16 కేసులు నమోదు అయిన విషయాన్ని తెలియజేశారు.

వివరాలలో

2024 సంవత్సరం డిసెంబర్ నందు ఆదిలాబాద్ జిల్లా కేంద్రం నందు, ఉట్నూరు నందు ఎన్నారై అంటూ ఎస్కే మైక్రో ఫైనాన్స్ పేరుతో కార్యాలయాలను ప్రముఖులతో ప్రారంభించి తన నేర పద్ధతిని ప్రారంభించాడు. మైక్రో ఫైనాన్స్ నందు ఉద్యోగాలు ఇప్పిస్తాను అని జిల్లావ్యాప్తంగా రెండు కార్యాలయాలలో దాదాపు 300 మంది వద్ద 20 వేల రూపాయల మెంబర్షిప్ తీసుకుని ఉద్యోగాలు కల్పించడం జరుగుతుందని చెప్పి మోసం చేయడం జరిగిందని, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రుల నందు స్టాఫ్ నర్స్, ఏఎన్ఎం మరియు అంగన్వాడీ ఉద్యోగాలు ఇప్పిస్తానని కొంతమంది వద్ద డబ్బులను తీసుకోవడం చేసి మోసం చేయడం జరిగిందని తెలిపారు. మొదటగా ఈ రెండు కార్యాలయాల్లో ఐదుగురు ఏజెంట్లను ఏర్పాటు చేసుకోవడం వారి ద్వారా నగదు రూపంలో ఒక్కొక్కరి వద్ద 20 వేల రూపాయలను తీసుకొని దాదాపు జిల్లా వ్యాప్తంగా 54 లక్షలు అదే విధంగా ప్రభుత్వ సంస్థలలో ఉద్యోగాల పేరుతో 15 లక్షలు వసూలు చేసి మొత్తం 69 లక్షల ఇప్పటివరకు జరిగిన వసూలు చేసినట్టు విచారణలో తేలిందని తెలిపారు. ఈ డబ్బు అంతా భవిష్యత్తులో దొరకకుండా నగదు రూపంలో స్వీకరించడం జరిగిందని తెలిపారు. డిసెంబర్ నుండి ఆరు నెలల పాటు ఈ కార్యక్రమాలు చేసి ఉద్యోగాలు ఇవ్వకపోవడంతో బాధితులు తరచూ అడుగుతూ ఉండడంతో జులై నెల మొదటి వారంలో తన సొంత గ్రామం శంకరగుడా నందు తొమ్మిది లక్షల నగదు మూడు లక్షల విలువ చేసే బంగారు ఆభరణాలు దాచి, 15 లక్షల నగదు తో పారిపోవడం జరిగింది.

అప్పటినుండి జిల్లా పోలీస్ యంత్రాంగం అతనిని అన్వేషిస్తూ ఈరోజు పట్టుకోవడం జరిగిందని తెలిపారు.

ఇతని వద్ద నుండి దాదాపు తొమ్మిది లక్షల నగదు స్వాధీనం చేసుకోవడం జరిగిందని,

5.5 తులాల ఉంగరాలు, 1.2 తులాల బంగారు కాయిన్స్. 4 తులాల బంగారు చైన్ (3 చైన్లు) . మొత్తం 10.7 తులాల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

ప్రజల దగ్గర దోచుకున్న డబ్బులతో బంగారు ఆభరణాలు, కారు కొన్నట్లు తెలిపారు.

ప్రజల వద్ద నుండి విడతలవారీగా మోసం చేసి తీసుకున్న డబ్బులలో

ఆరు లక్షలు ఆదిలాబాద్ లో ఒక ప్రైవేటు హోటల్ యజమానికి. ఆరు లక్షల నాగపూర్ నందు గల భవన యజమానికి. 3.5 లక్షలు ఆదిలాబాద్ ఉట్నూర్ కార్యాలయాలకు. ??2.1 లక్షలు తమ్ముని అవసరాల నిమిత్తం. మిగిలినవి జల్సాలకు తప్పించుకోవడానికి ఖర్చు చేయడం జరిగిందని తెలిపారు. తమ్ముడు జవాడే గోపాల్ (అరెస్టు) మిగిలిన ఐదుగురు ఏజెంట్ల వివరాలు ఆత్రం నారాయణ(అరెస్టు), డాకురే శత్రుఘన్(అరెస్టు), మధ్యవర్ ఆదినాథ్(అరెస్టు), ఆత్రం రాహుల్(పరారీ), మిశ్రమ ప్రహల్లాద్(పరారీ). ముఖ్యంగా ఎన్నారై పేరుతో, సామాజిక సేవ చేస్తానంటూ భారీ ఎత్తున ప్రజలను మోసం చేసి తప్పించుకు తిరుగుతున్న నిందితున్ని జిల్లా పోలీసులు పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని తెలిపారు. బాధితులు ఇంకా ఎవరైనా ఉన్నట్లయితే జిల్లా పోలీస్ యంత్రాంగాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పి కాజల్ సింగ్ ఐపీఎస్, ఉట్నూర్ సీఐ ఎం ప్రసాద్, ఐటీ కోర్ ఎస్సై గోపికృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అత్యవసర పరిస్థితిలో 108, 102 అంబులెన్స్ లను ఉపయోగించుకోవాలి

-జిల్లా లో 24/7గంటలు అంబులెన్సులు అందుబాటులో ఉంటాయి!

-ఆదిలాబాద్ జిల్లా కోఆర్డినేటర్ పోతు రాజశేఖర్!

తెలంగాణ పత్రిక-బోథ్ ఆర్సీ షేక్ షాకీర్ -ఆగష్టు 13 :-

వాతావరణ శాఖ సూచన మేరకు జిల్లాలో రానున్న రెండు మూడు రోజుల్లో భారీ నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది కావున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఇలాంటి అత్యవసర పరిస్థితిలోనైనా జిల్లా వ్యాప్తంగా అదిలాబాద్ జిల్లా గిరిజన ప్రాంతం కావున వాగులు వంకలు పొర్లుతూ ఉంటాయని ప్రజలు ఎలాంటి ఆరోగ్య సమస్యలైన,గర్భిణీ స్త్రీలకు సంబంధించి,రోడ్డు ప్రమాదాలు, విష సర్పాలు పాముకాటు మరియు శ్వాసకోశ వ్యాధులకు ఇలాంటి మెడికల్ ఎమర్జెన్సీ లకు అయినా ఉపయోగించుకోవాలి.

24/7 అంబులెన్స్ సిబ్బంది అందుబాటులో ఉంటారు

కాల్ చేసిన వెంటనే తక్షణమే స్పందించి చికిత్స అందిస్తూ ఆసుపత్రికి తీసుకెళ్తారు.నవజాత శిశువులకు నియో నెటల్ అంబులెన్స్ అందుబాటులో కలదు. ఆసుపత్రి లో డెలివరీ అయినప్పుడు శిశువు కు ఏ సమస్య ఉన్న అంబులెన్స్ ఉపయోగించుకోవాలి. అంబులెన్స్ లు జిపిఎస్ సాయంతో పనిచేస్తాయి ప్రజలు కాల్ సెంటర్ కాల్ చేసిన సమాచారం అందించిన వెంటనే ఏ మండల ఆంబులెన్స్ సంఘటన దగ్గర అవుతుందో ఆ మండల ఆంబులెన్స్ కు జిపిఎస్ సహాయంతో సమాచారం వెళ్లి సిబ్బంది తక్షణమే స్పందించి ఘటన స్థలానికి వెళ్లి ఆసుపత్రి లో చేరుస్తారు.జిల్లా లో 108 అంబులెన్సు లు 24ఉన్నాయి, 102అంబులెన్సు లు 13 ఉన్నాయని తెలిపారు.ముక్యంగా తొమ్మిది నెలల గర్భిణీ స్త్రీలకు రోడ్డు మార్గాలు సరిగా లేకపోతే ముందుస్తుగా 102 అంబులెన్స్ సిబ్బందికి సమాచారం అందించినట్లయితే సిబ్బంది తీసుకెళ్లి ఆసుపత్రి లో చేరుస్తారు అని తెలిపారు.



# సోషల్ మీడియాను అవసరం మేరకే వినియోగించాలి

- రాజగోపాల్ పేట ఎస్సై వివేక్...

నంగునూరు, ఆగష్టు 13(తెలంగాణ పత్రిక):

సోషల్ మీడియాను అవసరమైన మేరకు మాత్రమే ఉపయోగించాలని, చదువుకునే సమయంలో ఎలాంటి చెడు ఆలోచనలు చేయవద్దని రాజగోపాలపేట ఎస్సై వివేక్ విద్యార్థులకు సూచించారు. సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట లోని సిద్దిపేట ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థులకు బుధవారం మహిళల రక్షణ చట్టాలు, సైబర్ నేరాలు, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవ్ టీజింగ్, నూతన చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై వివేక్ మాట్లాడుతూ విద్యార్థులు సైబర్ నేరాల పట్ల జాగ్రత్తగా ఉండాలని చెప్పారు. సైబర్ నేరాలు మన తప్పిదాల వల్లే జరుగుతున్నాయన్నారు. గుర్తుతెలియని వ్యక్తులు పంపించే లింకులు ఓపెన్ చేయవద్దని తెలిపారు. గూగుల్ పే, ఫోన్ పే ద్వారా డబ్బులు పంపించేటప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. బ్యాంకు అధికారులు ఎవరూ వివరాలు ఎప్పుడు కూడా అడగరని చెప్పారు. బ్యాంకు ఖాతా తీసుకున్నప్పుడే ఆధార్ కార్డు, పాన్ కార్డు, ఐడి ప్రూఫ్ తీసుకొని అకౌంట్ ఇస్తారని తెలిపారు. తరువాత వారు ఆ వివరాలు అడగరని, ప్రతి ఒక్కరూ ఈ విషయాన్ని గమనించాలని పేర్కొన్నారు. ఇలా అడిగి ఎవరైనా ఫోన్ చేస్తే తప్పకుండా సైబర్ నేరమని వెంటనే ఆ ఫోన్ కట్ చేసి వచ్చిన నెంబర్ ను బ్లాక్ చేయాలని తెలిపారు. సైబర్ నేరాల బారిన పడకుండా జాగ్రత్త చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఎవరైనా సైబర్ నేరాల బారిన పడితే వెంటనే జాతీయ సైబర్ సెల్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని సూచించారు. షీటీమ్ ప్రాముఖ్యత, నిర్వహించే విధులు, ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాల పరిణామాలు, ఈవ్ టీజింగ్, గుడ్ టచ్, బాడ్ టచ్ తదితర అంశాలతో పాటు, సోషల్ మీడియా పరిణామాలు, సైబర్ సెక్యూరిటీ, మైనర్ డ్రైవింగ్, డయల్ 100 ప్రాముఖ్యత, సమాజంలో జరుగుతున్న నేరాల నుండి రక్షణ పొందే విధానంపై అవగాహన కల్పించారు. సెల్ఫ్ కాన్ఫిడెన్స్, సెల్ఫ్ డిఫెన్స్, మహిళలు పిల్లల రక్షణ చట్టాలను వివరించారు. మహిళలను ఎవరైనా వేధించినా, రోడ్డుపై



వెళ్లేటప్పుడు అవహేళనగా మాట్లాడినా, ఉద్దేశపూర్వకంగా వెంబడించినా వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీ టీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని చెప్పారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. నాషా ముక్త భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో మాదకద్రవ్యాల నిరోధక ప్రతిజ్ఞ చేయించారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణం ప్రతి ఒక్కరు భాగస్వామి కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ గోవర్ధన్, అధ్యాపకులు, సిద్దిపేట షీటీమ్ బృందం ఏఎస్ఐ కిషన్, కానిస్టేబుళ్ళు రజని, లక్ష్మీనారాయణ. ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ లబ్ధిదారులు అధికారులతో సమీక్ష నిర్వహించిన జుక్కల్ ఎమ్మెల్యే

**కామారెడ్డి, ఆగస్టు 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)**



ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు అధికారులతో కామారెడ్డి జిల్లా జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీ కాంతారావు బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. ఎమ్మెల్యే లబ్దిదారుల పిర్యాదులు స్వీకరించి, సమస్యలు తెలుసుకొని, ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి అవకతవకలు, అవినీతి, ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. ప్రజా ప్రభుత్వం అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని, పేదోడి సొంతింటి కల నెరవేర్చాలని చిత్తశుద్ధితో పని చేస్తుందని అన్నారు.. రాష్ట్ర వ్యాప్తంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు శర వేగంగా జరుగుతున్నాయని, మన నియోజకవర్గంలో కూడా దాదాపు అన్ని గ్రామాల్లో నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు. జుక్కల్ నియోజకవర్గంలో పూరి గుడిసె, పెంకుటిల్లు కనిపించకూడదు అనేదే తన లక్ష్యం అని ఎమ్మెల్యే గారు పునరుద్ఘాటించారు. ప్రతీ పేదవాడికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. ర్హులైన వారు ఇంకా ఎవరైనా ఉన్నా దరఖాస్తులు చేసుకోవాలని చెప్పారు. లబ్దిదారులు ప్రభుత్వ అధికారుల సూచనలు పాటించి నిర్మాణాలు చేపట్టాలని తెలిపారు. నిర్మాణ దశలను బట్టి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లబ్దిదారుల అకౌంట్లో డబ్బులు జమ అయ్యేట్లు చూస్తామని అన్నారు. దళారులు ఇష్టారీతిగా ఇసుక రేట్లు పెంచి ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే చూస్తూ ఊరుకునే ప్రసక్తి లేదని, వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తామని హెచ్చరించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేస్తుందని, కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేదల అభ్యున్నతి కోసమే పని చేస్తుందన్నారు. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త మీద ఉందని అన్నారు. జుక్కల్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా ప్రణాళికలతో పని చేస్తున్నామని చెప్పారు. సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ, అభివృద్ధిలో పాలు పంచుకుంటున్న అధికారులను ఈ సందర్భంగా ఎమ్మెల్యే అభినందించారు..

# టిఆర్ఎస్ బీసీలకు ఏం చేసిందో చెప్పండి మాజీ మంత్రి గంగుల

**-పులి ఆంజనేయులు గౌడ్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ చైర్మన్**

**కరీంనగర్ తెలంగాణ పత్రిక ఆగష్టు 13:**

గత పది సంవత్సరాల పాలనలో టిఆర్ఎస్ ప్రభుత్వం బీసీల కోసం ఏం చేసిందో చెప్పాల ని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పులి ఆంజనేయులు గౌడ్ డిమాండ్ చేశారు... తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత బీసీలకు టిఆర్ఎస్ ప్రభుత్వం ఏం న్యాయం చేయకపోగా మొన్నటికి మొన్న అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చినటువంటి కామారెడ్డి డిక్లరేషన్ బీసీ రిజర్వేషన్ల కోసం రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యవేక్షణలో బీసీ రిజర్వేషన్ల 42 శాతం అమలు కోసం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెట్టి రాష్ట్ర గవర్నర్ కు ఆర్డినెట్స్ పంపిస్తే కేంద్రం యొక్క అనుమతి కోసం కేంద్రం మెడలు వంచడం కోసం మొన్న ఢిల్లీలో జరిగిన జంతర్ మంతర్ ధర్నాలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి ముఖ్య మంత్రి తో సహా మంత్రులు ఎమ్మెల్యేలు ఎమ్మెల్సీలు అందరూ హాజరై బీసీ రిజర్వేషన్ల కోసం కదం తొక్కుతే కనీసం బీసీ రిజర్వేషన్ల కోసం మద్దతు ప్రకటించని బిఆర్ఎస్ ప్రభుత్వం బీసీలకు న్యాయం చేస్తానని కరీంనగర్ గడ్డపై ఒక సభను ఏర్పాటు చేయడం కోసం ప్రయత్నాలు చేసింది.. విచిత్రం ఏమిటంటే టిఆర్ఎస్ పార్టీలో ఉన్నటువంటి పెద్దలు కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావు వినోద్ రావు మాత్రమే రహస్యంగా బి సి రిజర్వేషన్ల కోసం చర్చ చేయడం కనీసం దానికోసం అంతకు ముందు వాళ్ళ ప్రభుత్వంలో పని చేసిన ఒక్క బీసీ నాయకునికి కూడా ఆహ్వానం లేకపోవడం టిఆర్ఎస్ పార్టీకి బీసీల మీద ఉన్న ప్రేమకు నిదర్శనం... అదీ పోను రాష్ట్రంలో గ్రామస్థాయి నుండి బీసీ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసి పడుతుంటే మాజీ బీసీ మంత్రిగా గంగుల కమలాకర్ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షున్ని గాని కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ని కానీ బీసీ రిజర్వేషన్ల మీద ఎందుకు ప్రశ్నించడం లేదు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఈ రెండు ప్రభుత్వాలు బీసీ రిజర్వేషన్లపై ఎందుకు స్పందించలేదు. అంతా




తెలంగాణ ప్రజలంతా గమనిస్తూ ఉన్నారు కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే బహుజన పక్షపాతి అని తెలుస్తుంది కేవలం టిఆర్ఎస్ బిజెపి వారి ఉనికి కోసం మాత్రమే రాజకీయం చేస్తున్నాయి. ఈ సమావేశంలో పిసిసి మైనారిటీ సెల్ కన్వీనర్ బొబ్బిలి విక్టర్, జిల్లా కాంగ్రెస్ బీసీ సెల్ అధికార ప్రతినిధి వరహాల చారి, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంగల విద్యాసాగర్, కంకణాల అనిల్ కుమార్, పొన్నం మధు, నూనె గోపాల్ రెడ్డి, నాయకులు కుంభాల రాజ్ కుమార్, అందె శంకర్ తదితరులు పాల్గొన్నారు

# తేనీటి విందులో పాల్గొన్న శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**వేములవాడ, ఆగస్టు,13, తెలంగాణ పత్రిక.**

శ్రీ రాజ రాజరాజేశ్వర క్షేత్ర ఆర్యవైశ్య వాసవి అన్నపూర్ణ నిత్యాన్నదాన సత్రం ట్రస్ట్ వేములవాడ ఈ రోజు ఆర్య వైశ్య సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ పవన్ కుమార్ ఆహ్వానం మేరకు సత్రాన్ని సందర్శించి తేనీటి విందు స్వీకరించిన శాసన సభ్యులు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గౌరవనీయులు ఆది శ్రీనివాస్ ఈ సందర్భంగా వారు మన నూతన సత్రం భవన నిర్మాణ పనులను తెలుసుకొని తమవంతు సాయం అందిస్తామని తెలియజేశారు మరియు త్వరలో మనం పెట్టే గడప కార్యక్రమానికి వస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొంటి రాజు, మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఇప్ప పూల అజయ్ , వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ ,సింగిల్ విండో డైరెక్టర్ తోటరాజు ,కాంగ్రెస్ నాయకులు ముప్పిడి శ్రీధర్ ,గోపూ తిరుపతి కొండ శేఖర్, చింతపంటి రామస్వామి తదితరులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారిని సత్రం వ్యవస్థాపక అధ్యక్షులు తాటికొండ వాణి పవన్ కుమార్ దంపతులు శాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



# మున్సిపల్ పారిశుద్ధానికి కార్మికు లే కీలకము జిల్లా అదనపు కలెక్టర్

**సంగారెడ్డి ఆగస్టు 13 న్యూస్ ప్రతినిధి. టీ .మాణిక్యం. (తెలంగాణ పత్రిక)**

సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో మున్సిపాలిటీలో సంపూర్ణ పారిశుద్ధ్యనికి కార్మికులు పాత్ర కీలకమని అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని ఆయన కార్మికులకు సూచించారు. ప్రతి వార్డులో ప్రతిరోడులో పారిశుద్ధ కార్మికులు లేనిదే పరిశుభ్రత ఉండదని సంగారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి పరిశుద్ధ కార్మికులకు ఆయన



విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్క కార్మికుని పాత్ర కీలకమని కార్మికులు లేనిదే సంగారెడ్డి పట్టణం పరిశుభ్రంగా ఉండదని కార్మికుల యొక్క సమస్యలు ఏమున్నదని త్వరలో పరిష్కరిస్తాం అని ఆయన తెలిపారు. ఇలాంటి అప్పుడు పరిశుద్ధ కార్మికులు ప్రతినిత్యం చేస్తున్నటువంటి పని పరిశుభ్రత మెరుగుపరుచుకొని అందరూ ఒకదాటిపై పని చేయాలని సూచించారు. భారీ వర్షాల కారణంగా సంగారెడ్డి పట్టణంలో పని ఇంకా మెరుగుపరచుకొని పరిశుభ్రత పాటించిన యెడల అందరికీ బాగుంటుందని ఆయన తెలిపారు. లేనియెడల అందరికీ విష జ్వరాలు గానీ దగ్గు మలేరియా అంటీ వ్యాధులు వస్తాయి కాబట్టి పరిశుభ్రత పాటిస్తే బాగుంటుందని ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, డి ఈ రఘు కూడా పాల్గొన్నారు.

# 111 ప్రభుత్వ భూమిని సర్వే చేయాలి

**-గుడిసేవాసులకు పట్టాలు ఇవ్వాలని డిబిఆర్పి ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దార్ కు వినతి.**

**నర్సంపేట ఆగస్టు 13 తెలంగాణ పత్రిక**

నర్సంపేట ఎమ్మార్వో కార్యాలయంలో దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి వారు డిప్యూటీ తాసిల్దార్ కు మెమోరండం ఇవ్వడం జరిగింది గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాటలు నిలబెట్టుకొని రెండో విడత ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణములో ఇండ్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు గుడిసెలు వేసుకున్నవారికి స్థలము ఇచ్చుకుంటూ ఇల్లు నిర్మించి ఇస్తామన్న మాట కు కట్టుబడి మరి సర్పంచ్ ఎన్నికలకు ముందు నెరవేరిస్తే మాటకు కట్టుబడినట్టు అనిపిస్తుంది ఈ విషయంలో రెవెన్యూ అధికారులు గుడిసెలు వేసుకున్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ దళితులకు ఇండ్లు నిర్మించివ్వాలని గుడిసెలు వేసుకున్న వారిపై గతంలో పోలీసులు పెట్టిన కేసులు వెంటనే ఎత్తివేయాలని డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు డిమాండ్ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో అల్లం రాజక్క నాగిరెడ్డి బిక్షపతి ముద్దుకొమ్మల కోడెపాక మొగిలి సామంతుల మౌనిక రెడ్డి బోయిన రూపమా గండికోట రాములు తదితరులు పాల్గొన్నారు




# పనుల పరిశీలన



**గుండాల, తెలంగాణ పత్రిక:**

మండలంలోని ఆయాగ్రామాలలో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు ఇందిరమ్మ ఇండ్ల లో భాగంగా నిర్మాణ దశలో ఉన్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరితగతిన నిర్మాణ పనులను పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలోపంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి.దేవేందర్ రావు, మండల పంచాయతీ అధికారి ఎం.డి. సలీం, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

# గొల్లపెల్లి మండలంలో క్రీడా మైదానానికి భూమికేటాయింపు

**నిర్మాణ పనులకు ప్రారంభించిన మంత్రి లక్ష్మణ్ కుమార్**

**గొల్లపల్లి ఆగస్టు 13 తెలంగాణ పత్రిక**



గొల్లపెల్లి మండల యువకులు గతకొంతకాలంగా క్రీడా మైదానానికి స్థలం లేక తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం మంత్రి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే స్పందిస్తూ, రెవెన్యూ శాఖ మంత్రి మరియు జిల్లా కలెక్టర్‌లతో చర్చించి, క్రీడా మైదాన నిర్మాణం కోసం ఏడు ఎకరాల భూమిని కేటాయించారు. ప్రొసీడింగ్ పత్రాలను యువకులకు ఇటీవలే అందజేశారు. బుధవారం క్రీడా మైదానానికి సంబంధించిన నిర్మాణ పనులను రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ మరియు వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, "గ్రామీణ ప్రాంత యువతలో క్రీడా ప్రతిభ ఉంది. వారికి సరైన వేదికలు కల్పించాలనే లక్ష్యంతోనే ఈ మైదానం ఏర్పాటు జరుగుతోంది. భవిష్యత్తులో మరిన్ని అవకాశాలు కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేస్తోంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమసంతోష్ , వైస్ చైర్మన్ పురపాటి రాజిరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు నిశాంత్ రెడ్డి, తాసిల్దార్ మమ్మద్ అబ్దుల్ మజీద్, ఆర్ ఐ అనూష,మండల అధికారులు నాయకులు గురుజల బుచ్చిరెడ్డి, రాపల్లి గంగన్న,చెవుల మద్ది వినోద్, అంకం గణేష్ , క్రీడాకారులు యువకులు ప్రజా ప్రతినిధులు నాయకులు తదితరులు పాల్గొన్నరు.

# భారీ వర్షాలతో షంషాబాద్ విమానాశ్రయంలో ఐదు సర్వీసులు దారి మళ్లింపు

**షంషాబాద్, ఆగస్టు 14 (తెలంగాణ పత్రిక:**



నిరంతరంగా కురుస్తున్న భారీ వర్షాలు, ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా షంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకోవాల్సిన ఐదు విమాన సర్వీసులను అధికారులు ఇతర ప్రాంతాలకు మళ్లించారు. వర్షం కారణంగా రన్‌వే స్పష్టంగా కనిపించని పరిస్థితి నెలకొనడంతో, విమానయాన అధికారులు ఈ నిర్ణయం తీసుకున్నారు. ఇందులో తిరుపతి నుంచి షంషాబాద్‌కు రావాల్సిన రెండు విమానాలను బెంగళూరుకు, ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన మరొక మూడు సర్వీసులను విజయవాడకు మళ్లించినట్లు విమానాశ్రయ సిబ్బంది తెలిపారు.సకాలంలో గమ్యస్థానానికి చేరుకోవలసిన ప్రయాణికుల బంధువులు మొదట ఆందోళనకు గురైనప్పటికీ, అధికారుల సమాచారం అందడంతో ఊపిరి పీల్చుకున్నారు.

# క్షేత్రస్థాయి పరిశీలన

**గుండాల, తెలంగాణ పత్రిక :**



ఇటీవల ఎడతెరిపి లేకుండా అధిక వర్షాలు కురుస్తుండటంతో మండలంలోని తుర్కలశాపురం గ్రామంలో చుక్క చిలకమ్మా ఇల్లు కూలడంతో మండల ప్రత్యేక అధికారి శ్రీనివాసరావు,ఎంపిడిఓ డి.దేవేందర్ రావు క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఐ ఎన్ టి యు సి సెక్రటరీ జనరల్ కనీస వేతనాల సలహా మండలి చైర్మన్. జనక్ ప్రసాద్ 73వ పుట్టినరోజు ఘనంగా నిర్వహించిన.

-కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్



కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, కనీస వేతనాల సలహా మండలి చైర్మన్ శ్రీ జనక్ ప్రసాద్ 73 వ పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎం.డి రజాక్ ఆధ్వర్యంలో ఐఎన్టియుసి, నాయకులు కొత్తగూడెం ఏరియాలోని సత్తుపల్లి, జే వి ఆర్ ఓ సి.పి, కిష్టారం ఓ సి పి, మైన్స్, ఓపెన్ కాస్ట్,మరియు డిపార్ట్మెంట్స్ లలో కేక్ కటింగ్ చేయడం, చెట్లు నాటడం, గుడిలో అర్చన (పూజ) కార్యక్రమా లు నిర్వహించడం జరిగింది అలాగే కొత్తగూడెం హెడ్ ఆఫీస్ ఎదురు గల జ్యోతి వృద్ధాశ్రమ, అనాధాశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా వక్తలు మాట్లాడు తూ సెక్రెటరీ జనరల్ శ్రీ జనక్ ప్రసాద్ సింగరే ణిలో ఉద్యోగుల పక్షాన నిలబడి యాజమా న్యంతో మాట్లాడి ఎన్నో హక్కులను సాధించ డం జరిగింది, రానున్న రోజులలో పదవులు అధిరోహించాలని, వారు అష్టైశ్వర్యాలతో ఆయు రారోగ్యాలతో జీవించాలని కోరుతూ, వారికి పుట్టినరోజు సందర్భంగా ఐఎన్టియుసి ట్రేడ్ యూనియన్ ద్వారా హార్దిక శు భాకాంక్ష లు తెలియజేయడమైనది, ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ సి.త్యాగరాజు కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ పితంబర్రావు, చిన్ని, ఐఎన్టియుసి నాయకులు ఎస్కే గౌస్,గుడివాడ సీతారామరాజు, జీదుల రాజేశ్వరరావు,గోపు కుమార్ స్వామి, చిలక రాజయ్య,ఎం.డి సత్తార్ పాష,సకినాల సమ్మయ్య, పోశం.శ్రీని వాస్,ఎం.కొమురయ్య, జానీపాష,జల్లి కిరణ్, సురేందర్,రాజశేఖర్, ఘన్ శ్యామ్, భరత్, భాను కమల్, కొప్పుల కుమార్,మోహన్, రహీం,ప్రసాద్, వేణుగోపా ల్, సవిర్,రవీందర్ కొప్పుల కుమార్, ఉద్యోగులు, కార్యకర్తలు, అభిమానులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, సానుభూతిపరు లు,తదితరులు పాల్గొన్నారు.

## మరిగడ్డ పాఠశాలలో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతిజ్ఞ



చందుర్తి మండలం, తెలంగాణ పత్రిక, ఆగష్టు 14

చందుర్తి మండలం మరిగడ్డ గ్రామం లో ప్రభుత్వ హైస్కూల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనపై చందుర్తి మండల ఎస్ ఐ రమేష్ విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. కేంద్ర ప్రభుత్వం చేపట్టిన నషా ముక్త్ భారత అభియాన్ ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంకల్పం మేరకు ఎస్సై రమేష్ ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై రమేష్ మాట్లాడుతూ,విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే శారీరక, మానసిక, సామాజిక దుష్ప్రభావాలను వివరించారు. డ్రగ్స్ ఒక్కసారి అలవాటు అయితే వ్యక్తి ఆరోగ్యం, భవిష్యత్తు, కుటుంబం, సమాజం నాశనం అవుతుందని హెచ్చరించారు.విద్యార్థులు డ్రగ్స్ రహిత జీవన శైలి పాటించడం, చుట్టుపక్కల వారు మాదక ద్రవ్యాలకు బారిన పడకుండా చూడడం, వాటి విక్రయం, కొనుగోలు, అక్రమ రవాణా వంటి కార్యకలాపాలపై అధికారులకు సమాచారం అందించడం, డ్రగ్స్ లేని సమాజ నిర్మాణంలో భాగస్వాములవ్వాలని విద్యార్థుల తో ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.

## పండగల ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా

-ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-లబ్దిదారులకు చీర సారె అందజేసిన విప్

వేములవాడ, ఆగస్టు,13, తెలంగాణ పత్రిక.



వేములవాడ పట్టణంలో ని సుభాష్ నగర్ లో పలువురి లబ్దిదారుల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం భాగంగా బుధవారం నిర్వహించిన ఇందిరమ్మ ఇళ్ల కడప పూజా కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆనాడు ఇచ్చిన మాట ప్రకారం లబ్దిదారులకు తోబుట్టు వలె చీర సారె ను ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అందజేశారు.గత కొన్ని సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న స్వంత ఇంటి కల నెరవేరిందని ఇందుకు సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి,రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కి లబ్దిదారులు ధన్యవాదాలు తెలిపారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టాలి

-రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక )





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా.కేంద్రంలోని బీజేపీ,ప్రభుత్వం, ప్రధాని నరేంద్ర మోడీ చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలను ఎండకట్టాలని,రాష్ట్ర మార్కెఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్,మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక, కర్షక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ,కాంగ్రెస్ పార్టీ, తోపాటు సిపిఐ , సిపిఎం , సిపిఐ ఎంఎల్, ప్రజాసంఘాల ఆధ్వర్యంలోలి ధర్నా చేపట్టి, ప్రధాని మోడీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్ల దిష్టిబొమ్మను తగలబెట్టారు,పాల్వంచ అంబేద్కర్ సెంటర్ లో దిష్టిబొమ్మల దహనం అనంతరం,కొత్వాల,మాట్లాడుతూ దేశంలోని రైతాంగం, కార్మిక రంగాన్ని ఎన్నో రకాలుగా ఇబ్బందులకు కేంద్రం గురిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తీర్మానం చేసిన 42% రిజర్వేషన్ బిల్లును ఆమోదం కాకుండా కేంద్రం అడ్డుపడుతుందన్నారు, గత ఎన్నికల్లో అధికారం చేపట్టడం కోసం బీజేపీ అనేక అడ్డదారులు తొక్కి, ఈవీఎం ల టాంపరింగ్లి ను ప్రోత్సహించిందని, ఈ వ్యవహారాన్ని బట్టబయలు చేసిన కాంగ్రెస్, మిత్రపక్షాల ఎంపీ,లను అక్రమంగా అరెస్టులకు గురిచేస్తున్నదన్నారు. దేశంలోని ప్రజాస్వామ్య వాదులందరూ మోడీ ప్రభుత్వం గద్దెదిగే వరకూ ప్రజలను చైతన్యవంతులను చేయాలని కొత్వాల, కోరారు. ఈ కార్యక్రమంలో,మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, ఎల్ డి ఎం. కోఆర్డినేటర్ బద్ది కిషోర్, సిపిఐ,నాయకులు అడుసుమిల్లి సాయిబాబు, వీసంశెట్టి పూర్ణచందర్ రావు, ఉప్పుశెట్టి రాహుల్, సిపిఎం,నాయకులు దొడ్డా రవి, సత్య, కొండబోయిన వెంకన్న, సిపిఐ,( ఎం ఎల్ ) న్యూ డెమోక్రసీ నాయకులు గౌని నాగేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు, సిపిఐ( ఎమ్మెల్ ) మాస్ లైన్ నాయకులు కట్లూరి కిషోర్, రాయబారపు వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు ఎస్ వి ఆర్ కె. ఆచార్యులు, కాల్వ భాస్కరరావు, కాపర్తి వెంకటాచారి, గంగిరెడ్డి భువనసుందర్ రెడ్డి, వాసుమల్ల సుందర్ రావు, ధర్మసోత్ ఉపేందర్ నాయక్, డిష్ నాగేశ్వరరావు, షేక్ చాంద్ పాషా, దారా చిరంజీవి, ఉండేటి శాంతివర్ధన్, శ్రీలతా రెడ్డి, గంధం నర్సింహారావు, బొశెట్టి సాంబయ్య, ఓలపల్లి రాంబాబు, కటుకూరి శేఖర్, పాకలపాటి రోశయ్య చౌదరి, జీవి.రత్నం, అశోక్, యమ్మన మల్లిఖార్జున్, పారిపట్టి వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి ఏజెన్సీ ప్రాంత ఎస్సీలకు ఇచ్చిన హామీ గుర్తు చేయండి

-ఎస్సీ,ఎస్టీ రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ విన్నపం

-షెడ్యూల్ కులాల హక్కుల పోరాట సమితి. వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీనివాస్ మాదిగ

కొత్తగూడెం ఆర్ సి ఆగస్టు 13 (తెలంగాణ పత్రిక )



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా. షెడ్యూల్డ్ కులాల కులాల హక్కుల పోరాట సమితి,జేఏసీ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు వినతి పత్రం అందజేసినారు.హైదరాబాద్ సెక్రటేట్లో షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొమ్మెర శ్రీనివాస్ బృందం కలిసి రాష్ట్ర మంత్రి లక్ష్మణ్ కుమార్ కు వివరంగా విన్నవించడం జరిగింది.2023 అసెంబ్లీ ఎన్నికల ముందు రాష్ట్ర పీసీసీ ప్రెసిడెంట్ హోదాలో ఈనాటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆనాడు కలిసి తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఏజెన్సీ ప్రాంత ఎస్సీ కులాల జడ్పిటిసి,ఎంపీటీసీ స్థానిక రిజర్వేషన్ బిఆర్ఎస్ ప్రభుత్వంలో అన్యాయం జరిగింది న్యాయం చేయమని కోరినప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంఅధికారం లోకొస్తే సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చినారు.అట్టి హామీని గుర్తుచేస్తూ ముఖ్యమంత్రి దృష్టికితీసుకోవాలని కోరినారు. స్పందించిన ఎస్సీ,ఎస్టీ మంత్రి లక్ష్మణ్ కుమార్ ముఖ్యమంత్రికి లెటర్ రాస్తానను అని హామీ ఇచ్చినారు.ఈ సందర్భంగా షెడ్యూల్డ్ కులాల హక్కుల పోరాట సమితి జాతీయ కన్వీనర్ జేబీ రాజు,రాష్ట్ర సహాయ కార్యదర్శి దాగుల రమేష్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోడ రమేష్, నందూరి నరసింహారావు, బలవంతపు సంపత్ కుమార్, సాల్మన్,తదితరులు పాల్గొన్నారు.

# పారదర్శకంగా ప్రజలకు న్యాయం అందించాలి

-వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్

నల్లబెల్లి ఆగస్టు 13 తెలంగాణ పత్రిక





పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులకు పోలీస్ అధికారులు పారదర్శకంగా న్యాయం అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ నల్లబెల్లి పోలీస్ అధికారులకు సూచించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం నల్లబెల్లి పోలీస్ స్టేషన్ను తనిఖీ చేశారు. తనిఖీలకై పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్కు స్టేషన్ పోలీస్ అధికారులు పూలమొక్కలను అందజేసి స్వాగతం పలకగా సాయుధ పోలీసులు సీపీకి గౌరవ వందనం చేశారు. అనంతరం పోలీస్ కమిషనర్ పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్ తో పాటు కిట్ ఆర్టికల్స్ తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సిసిటిఎన్ఎస్ విభాగాల పనీతీరును సంబంధిత పోలీస్ సిబ్బందిని సిపి అడిగి తెలుసుకున్నారు. తనిఖీలో భాగంగా పోలీస్ స్టేషన్ సంబంధించిన పలు రికార్డులను తనిఖీ చేయడంతో పాటు, పెండిరగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో వున్న కేసులకు సంబంధించి పోలీస్ కమిషనర్ క్షుణ్ణంగా తనిఖీ చేసి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. అలాగే స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లు, అనుమానితులు,కేడీ,డిసిలు, మిస్సింగ్, ఆస్తి నేరాలకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించిన పోలీస్ కమిషనర్ సిబ్బందిని శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని కలిగించడంతో పాటు, పోలీస్ వ్యవస్థ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని పెంపొందించాలంటే ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు, మర్యాదపూర్వకంగా వారి ఫిర్యాదులు ఆలకించాల్సిన బాధ్యత అందరిపై ఉంది” అని సీపీ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో సీపీ, డీసీపీ చేతుల మీదుగా మొక్కలను ఈ తనిఖీల్లో ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్,నర్సంపేట ఏసీపీ రవీందర్ రెడ్డి, దుగ్గొండి సిఐ సాయి రమణ, నల్లబెల్లి, ఖానాపూర్ ఎస్.ఐలు గోవర్ధన్, రఘుపతి పాల్గొన్నారు.

## పట్టణంలో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించిన కలెక్టర్ అడిషనల్ కలెక్టర్

కామారెడ్డి ,ఆగస్టు 13,( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి పట్టణంలో జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ జిల్లా అడిషనల్ కలెక్టర్ (స్థానిక సంస్థలు) బి చందర్ మున్సిపల్ కమిషనర్, జాయింట్ డైరెక్టర్ అగ్రికల్చర్, తహసీల్దార్ ఇతర అధికారులతో కలిసి విద్యానగర్ కాలనీలోని సాయిబాబా గుడి వద్ద పారిశుద్ధ్య పనులను పరిశీలించి అధిక వర్షాల హెచ్చరికల నేపథ్యంలో కామారెడ్డి పట్టణంలో డ్రైనేజీలు బ్లాక్ అయి మురుగునీరు రోడ్ల మీదికి, ఇండ్లలోకి రాకుండా ముందస్తుగా అన్ని డ్రైనేజీలను శుభ్రం చేయాలని, రోడ్లకు ఇరువైపులా ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలని, తడి మరియు పొడి చెత్త ఎక్కడపడితే అక్కడ పడేయకుండా ప్రతిరోజు వాహనాల ద్వారా చెత్తను సేకరించి డిస్పోజల్ చేయాలని, పట్టణంలో ఎక్కడ వర్షం నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు చేపట్టాలని, దోమలు వృద్ధి చెందకుండా ఆయిల్ బాల్స్ వేయాలని, ఫాగింగ్ చేయాలని, భారీ వర్షం సంభవించినప్పుడు పట్టణ ప్రజలు అత్యవసరమైతే తప్ప ఇండ్ల నుండి బయటకు రాకుండా ముందస్తుగా ప్రచారం కల్పించాలని మున్సిపల్ కమిషనర్ రాజేందర్ రెడ్డిని ఆదేశించారు. అనంతరం మున్సిపల్ కార్యాలయంలో కార్మికులకు పనిముట్లను అందజేసి ప్రకృతి వైపరీత్యాల సందర్భంగా పనిచేసే కార్మికులకు రైన్ కోట్స్ మరియు అత్యవసరమైన ఇతర సామాగ్రి అందజేయుటకు వెంటనే ప్రపోజల్స్ పంపించవలసిందిగా ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్లు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళలు, పిల్లలు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మారక ద్రవ్య దుర్వినియోగం”

( తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహిళలు, పిల్లలు వికలాంగుల మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మారక ద్రవ్య దుర్వినియోగం” యొక్క దుష్ప్రభావాలగురించి, సామూహిక అవగాహన కల్పించే లక్ష్యంతో, సామాజిక న్యాయం మరియు సాధికారత శాఖ దేశవ్యాప్తంగా నషాముక్త్ భారత్ అభియాన్ ను అమలు చేస్తుంది. ప్రధానంగా ఈ ప్రచారం యొక్క ఐదవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, విద్యార్థులు, యువత , మహిళలు, ఉద్యోగులు మరియు ప్రజల నుండి విస్తృత భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడానికి నషాముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని ప్రారంభించి ఆగష్టు 13వ తేదీనితో 5 సంవత్సరాలు పూర్తిచేసుకున్న సందర్భంగా ఈ రోజు ప్రభుత్వ ఆర్ట్స్ మరియు సైన్స్ డిగ్రీ కాలేజీ కామారెడ్డి లో సాముహిక ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య ఆతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ విద్యార్థులతో కలిసి ప్రతిజ్ఞ చేశారు అనంతరం మాట్లాడుతూ విద్యార్థులు మాదక ద్రవ్యాలకు అలవాటు పడకుండా తమ భవిష్యత్ లో సక్రమమైన దారిలో నిర్మించుకోవాలని సూచించారు. అదే విధంగా చాలా మంది యువకులు మాధక ద్రవ్యాలకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. అని మన తెలంగాణ ప్రభుత్వం మాధక ద్రవ్యాలను వినియోగం కట్టడి చేయడం కొసం అనేక కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు. అదే విధంగా జిల్లాలో మాధక ద్రవ్యాలను వినియోగం తగ్గించడానికి జిల్లా సంక్షేమ శాఖ మరియు ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తుందని అన్నారు.
ఈ కార్యక్రమంలో డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ విజయ్ , జిల్లా సంక్షేమ ఆధికారి ప్రమీల, ఎక్సైజ్ సూపరిండెంట్ హనుమంత రావు, డిగ్రీ కళాశాల విద్యార్థిని , విద్యార్థులు పాల్గొన్నారు. జిల్లా పౌర సంబంధాల అధికారి కామారెడ్డి జిల్లా వారిచే జారీ చేయనైనది